RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDiA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 168, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 21- సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-




బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

ఈనెల 27 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం

ఏపీలో పలు జిల్లాలో పిడుగులతో కూడిన వర్షం అవకాశం

గత రెండు, మూడు రోజుల నుంచి సాయంత్రం కాగానే హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు

## రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ

అమరావతి/హైదరాబాద్: ఈశాన్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. దీంతో ఈనెల 27 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఏపీలో పలు జిల్లాలో పిడుగులతో కూడిన వర్షం అవకాశం ఉందని తెలిపింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఎనిమిది జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది ఐఎండి.కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం. మిగతా.. 2లో

ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా

## పేదరికాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం

తెలంగాణా మహిళలకు మంత్రి సీతక్క శుభవార్త.. ఆ పెద్ద వ్యాపారాలు మీకే!



హైటెక్ సిటీలో మహిళల సరస్ మేళా ప్రారంభించిన మంత్రి సీతక్క

బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రుణాలు

## ప్రజల జేబులు కొట్టడానికే 'రోడ్ సేఫ్టీ సెస్': కేటీఆర్

కొత్త వాహనాలపై రోడ్ సేఫ్టీ సెస్ విధింపుపై కేటీఆర్ ఆగ్రహం

ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఇవ్వకుండా ప్రజలపై భారం మోపడం ఏంటని ఫైర్




వాహనాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు అదనపు వసూలు

గ్యారెంటీలను గాలికొదిలేసి పన్నులు వేస్తున్నారని తీవ్ర విమర్శ




ఏపీలో మారిన పనివేళలు..

## అసెంబ్లీలో కీలక బిల్లులకు ఆమోదం

- ఏపీలో ఉద్యోగుల పని గంటలు రోజుకు 10కి పెంపు
- వారానికి 48 గంటల పని పరిమితిలో మాత్రం ఎలాంటి మార్పు లేదు
- మహిళలు రాత్రి షిఫ్టుల్లో పనిచేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ఓవర్‌టైమ్ పరిమితిని 75 గంటల నుంచి 144 గంటలకు పెంపు
- మహిళా ఉద్యోగులకు రవాణా, భద్రత యాజమాన్యాలదే బాధ్యత
- కార్మిక చట్ట సవరణ బిల్లులకు ఏపీ శాసనసభ ఆమోదం

# తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



హైదరాబాద్: ఎంసీఆర్ హెచ్ ఆర్డీలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు సిబ్బంది నియామకం చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు సీజే సూచించారు. ఇందుకు సంబంధించి పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు హైకోర్టు సీజే. ప్రాధాన్యత వారీగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు కొత్త జిల్లాలలో కోర్టులకు మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.

## కాంగ్రెస్ లోకి వెళ్లే ఆలోచన లేదు




రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరన్న జాగృతి అధ్యక్షురాలు

చింతమడకలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటూ




## ఉల్లి రైతులకు సీఎం చంద్రబాబు శుభవార్త

- హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం
- కర్నూలు ఉల్లి రైతులకు శుభవార్త.. అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం
- 24,218 మంది రైతులకు లబ్ధి చేకూర్చనున్న ప్రభుత్వ నిర్ణయం
- కిలో రూ.12 చొప్పున ఉల్లి కొనుగోలుకు సర్కార్ చర్యలు
- జగన్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్న టీడీపీ విమర్శ
- రాయలసీమకు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీటిని విడుదల చేశామన్న తిక్కారెడ్డి
- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టీకరణ

# నా వంటి నాయకులు కూడా పల్నాడు రాలేని పరిస్థితి ఉండేది

చెత్త తొలగించడంతో పాటు.. చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం

- ★పల్నాడు జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం
- ★మాచర్లలో ప్రజావేదిక సభలో చంద్రబాబు ప్రసంగం
- ★రాష్ట్రంలో చెత్త రాజకీయాలను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని ఉద్ఘాటన



మాచర్ల:అమరావతి: ఇటీవలి వరకు పల్నాడు జిల్లా మాచర్లలో ఎంతటి భయానక వాతావరణం ఉండేదంటే, తన లాంటి నాయకుడు కూడా ఇక్కడికి రాలేని దుస్థితి ఉండేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఎవరైనా స్వేచ్ఛగా ఈ ప్రాంతానికి వచ్చే పరిస్థితి కల్పించామని ఆయన తెలిపారు. 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా మాచర్లలో నిర్వహించిన 'ప్రజావేదిక' బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో చెత్తను తొలగించడంతో పాటు, చెత్త రాజకీయాలను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. "పల్నాడులో అరాచకాలు, దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నా. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. ప్రజల ఆస్తులకు మేమే రక్షణగా నిలబడతాం" అని ఆయన గట్టిగా హెచ్చరించారు. గతంలో రాయలసీమలో ముఠా సంస్కృతిని అణచివేశామని, ఇక్కడ కూడా అలాంటి పరిస్థితులకు తావివ్వబోమని తేల్చిచెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. రోడ్లపై 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వేయడమే కాకుండా, చెత్తపై పన్ను వేసి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని మిగతా.. 2లో






## కాంగ్రెస్ విధానాలతోనే షిప్పింగ్ రంగం కుప్పకూలింది

ఢిల్లీ: భారతదేశానికి అసలైన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ బలోపేతానికి, ప్రపంచ గౌరవానికి స్వావలంబన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ, గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచంలో మనకు పెద్ద శత్రువులెవరూ లేరు. ఇతర దేశాలపై ఆధారపడటమే మన ఏకైక నిజమైన శత్రువు. మిగతా.. 2లో

## నేను మళ్లీ చెబుతున్నా.. మనకు ఒక బలహీన ప్రధాని ఉన్నారు

హెచ్-1బీ వీసా ఫీజు పెంపు...

- అమెరికాలో భారీగా పెరిగిన హెచ్-1బీ వీసా ఫీజులు
- ప్రధాని మోదీ బలహీన ప్రధాని అంటూ రాహుల్ తీవ్ర విమర్శ
- లక్ష డాలర్లకు చేరిన వార్షిక ఫీజుతో భారతీయులపై పెను భారం
- మోదీ-ట్రంప్ స్నేహం వట్టిదేనని ఆరోపించిన కాంగ్రెస్ నేతలు
- అమెరికన్ల ఉద్యోగాల కోసమే ఈ నిర్ణయమన్న ట్రంప్ ప్రభుత్వం



ఢిల్లీ: అమెరికా తీసుకున్న హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయం ఇప్పుడు భారత్‌లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ పరిణామంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నేను మళ్లీ చెబుతున్నా... భారత్‌కు ఒక బలహీన ప్రధాని ఉన్నారంటూ ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్-1బీ వీసా ఫీజును 1,00,000 డాలర్లకు పెంచడం వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయులేనని పేర్కొంటున్న ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన పోస్టుకు జత చేశారు. 2017 జులై 5న కూడా తాను ఇదే విధంగా "భారత్‌కు బలహీన మిగతా.. 2లో




## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 12 కోట్ల గంజాయి స్వాధీనం

సంచిలో కోట్లాది రూపాయల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయి తరలింపు

దుబాయ్ నుంచి వచ్చిన ప్రయాణికురాలి వద్ద నుండి స్వాధీనం

## పార్టీ మారడం బట్టలు మార్చినంత ఈజీ కాదు

పదేపదే నాకు శీల పరీక్ష

## పెట్టడం సరికాదు




పార్టీ మారుతున్నాననే వార్తలను ఖండించిన ఈటల

వ్యక్తిత్వ హననం చేయొద్దంటూ మీడియాకు హితవు

## 2026లో అసెంబ్లీలో అడుగుపెడతాం..కమల్ హాసన్ ధీమా

తమిళనాడు : రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని మక్కళ్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ ధీమా వ్యక్తం చేశారు. 2026లో జరిగే ఎన్నికల తర్వాత తమ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభలో అడుగుపెట్టడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల తమిళనాడు, పుదుచ్చేరి పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ... "రానున్న ఎన్నికల్లో లక్ష్యంగా పార్టీని బలోపేతం చేస్తున్నాం. ఏ నియోజకవర్గంలో మనకు బలం ఉందో గుర్తించి, అక్కడ మరింత పట్టు సాధించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. దీనికోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాం. 2026లో తమిళనాడు అసెంబ్లీకి మన పార్టీ తరఫున ప్రతినిధులను పంపిస్తామన్న నమ్మకం నాకుంది" అని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 2018లో రాజకీయాల్లోకి ప్రవేశించిన కమల్ హాసన్, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆయన పార్టీ ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. స్వయంగా కోయంబత్తూర్ సౌత్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన కమల్ హాసన్ సైతం బీజేపీ అభ్యర్థి వనతి శ్రీనివాసన్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే, ఆ ఎన్నికల ఫలితాల తర్వాత తన రాజకీయ వ్యూహాన్ని మార్చుకున్న కమల్ హాసన్, రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే కూటమిలో చేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకేకు మద్దతు పలకడంతో సీఎం స్టాలిన్ ఆయనను రాజ్యసభకు పంపించారు. ప్రస్తుతం డీఎంకే కూటమిలో భాగస్వామిగా ఉన్నందున, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఎంఎన్ఎంకు కొన్ని సీట్లు దక్కే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే కమల్ హాసన్ ఇప్పటినుంచే పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేస్తూ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు.

## ప్రజల జేబులు కొట్టడానికే 'రోడ్ సేఫ్టీ సెస్': కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేవారిపై 'రోడ్ సేఫ్టీ సెస్' పేరుతో ప్రభుత్వం అదనపు భారం మోపడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు. రహదారి ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సింది పోయి, ఆ భారాన్ని ప్రజలపైకి నెట్టడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి రహదారుల భద్రతా ప్రమాణాలను పెంచాల్సిన బాధ్యతను విస్మరించి, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయాలనుకోవడం దారుణమని కేటీఆర్ అన్నారు. కొత్తగా కొనే ప్రతి వాహనంపై రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు 'సెస్' వసూలు చేయాలన్న నిర్ణయం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైడ్రా' వంటి తప్పుడు విధానాలతో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటును పూడ్చుకోవడానికే ఇలాంటి పన్నులు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి రాకముందు ఎన్నో గ్యారెంటీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల నుంచి రూ. 270 కోట్లు ముక్కుపిండి వసూలు చేసేందుకు కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని, అప్పు చేసి వాహనాలు కొనే సామాన్యుల జేబులు కొట్టే ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు కాంగ్రెస్ సర్కారును క్షమించరని ఆయన హెచ్చరించారు.

## ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా ద్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించడానికి ఇందిర మహిళా శక్తి పథకాన్ని తీసుకువచ్చింది. ఈ క్రమంలో తాజాగా మంత్రి సీతక్క మహిళలకు మరో శుభవార్త చెప్పారు. హైదరాబాద్లోని హైటెక్ సిటీలో ఇందిర మహిళా శక్తి బజార్లో సరస్ మేళా ను ప్రారంభించిన ఆమె మహిళల ఆర్థిక పురోగతికి తీసుకుంటున్న చర్యల పైన శుభవార్త చెప్పారు.



హైటెక్ సిటీలో మహిళల సరస్ మేళా ప్రారంభించిన మంత్రి సీతక్క

మహిళా సంక్షేమానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఆమె తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం సరస్ మేళా వంటి విలువైన ప్రదర్శనలు చేస్తున్నామని తెలిపారు. మహిళా సరస్ మేళా కోసం హైటెక్ సిటీలో స్థలాన్ని కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రుణాలు

ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం ఇవ్వడం తమ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రుణాలను ఇచ్చినట్టు పేర్కొన్న సీతక్క తీసుకున్న రుణాలను మహిళలు 98 శాతం తిరిగి చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. ఇది బ్యాంకులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని ఆమె అన్నారు.

పెద్ద వ్యాపారాలలో మహిళా సంఘాలు

చిన్న వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద పెద్ద వ్యాపారాలలో కూడా అడుగు పెడుతోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సమాఖ్య నారాయణ్ పేటలో పెట్రోల్ బంకును విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టు లతో సహ మరిన్ని వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని సీతక్క తెలిపారు. హైదరాబాద్ నగరంలో మరిన్ని ప్రదేశాలను సరస్ మేళ వంటి ప్రదర్శనలకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక భరోసా ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు.

## నేను మళ్లీ చెబుతున్నా.. మనకు ఒక బలహీన ప్రధాని ఉన్నారు

మొదటి పేజి తరువాయి

“భారత్‌కు బలహీన ప్రధాని ఉన్నారు” అని చేసిన పాత పోస్టును ఆయన గుర్తుచేశారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 71 శాతం హెచ్-1బీ వీసాలు కలిగి ఉన్న భారతీయులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడనుంది. గతంలో 1,700 నుంచి 4,500 డాలర్ల మధ్య ఉన్న ఈ ఫీజును అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వీసా ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని అరికట్టి, దేశీయ అమెరికన్లకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ప్రభుత్వం తన ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వ విధానాలను తప్పుబట్టింది. కాంగ్రెస్ ఎంపీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, “ఒకవైపు ట్రంప్‌తో గొప్ప స్నేహం అంటారు, మరోవైపు భారతీయులపై ఇలాంటి భారం మోపుతున్నారు. ఆయన తనను తాను రాజులా భావిస్తున్నారు” అని విమర్శించారు. మరో కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ మాట్లాడుతూ, “మోదీకి స్నేహితుడినని చెప్పుకుంటూనే అమెరికా శత్రువులా ప్రవర్తిస్తోంది. చాబహార్ పోర్టుపై ఆంక్షల నుంచి భారత వస్తువులపై 50 శాతం టారిఫ్ వరకు అన్నీ మనకు వ్యతిరేకంగానే ఉన్నాయి” అని ఆరోపించారు. హెచ్-1బీ వీసా అనేది అమెరికా కంపెనీలు టెక్నాలజీ, ఇంజనీరింగ్ వంటి రంగాలలో నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను తాత్కాలికంగా నియమించుకోవడానికి అనుమతించే ఒక వర్క్ పర్మిట్. ఏటా 85,000 వీసాలను జారీ చేస్తుండగా, తాజా నిర్ణయం భారతీయ టెకీలపై, వారిని నియమించుకునే అమెరికన్ టెక్ కంపెనీలపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాల

మొదటి పేజి తరువాయి

శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

తెలంగాణలో.. అలాగే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. గత రెండు, మూడు రోజుల నుంచి సాయంత్రం కాగానే హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. ఈ రోజు, రేపు తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ ఉత్తరప్రదేశ్ నుండి మధ్యప్రదేశ్, విదర్భల మీదుగా దక్షిణ మరత్వాడ ప్రాంతంలోని ఉపరితల ఆవర్తనం వరకు కొనసాగుతోంది. ఉత్తర అండమాన్ సముద్రం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం నుండి దక్షిణ బంగాళాఖాతం, దక్షిణ కోస్తా ఆంధ్ర తీరం, రాయలసీమ, ఉత్తర అంతర్గత కర్ణాటకల మీదుగా దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు సగటు సముద్ర మట్టం నుండి 3.1 కి. మీ ఎత్తులో ఈ ద్రోణి ఏర్పడింది.

## ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువు ఎవరూ లేరు

గుజరాత్: గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఒక సభలో ప్రసంగించిన ప్రధాని మోడీ, ప్రపంచ వేదికపై భారతదేశం ఎటువంటి ప్రధాన ప్రత్యర్థిని ఎదుర్కోలేదని, బదులుగా దేశం విదేశాలపై ఆధారపడటమే దాని అతిపెద్ద సవాలుగా గుర్తిస్తుందని ప్రకటించారు. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం యొక్క పారిశ్రామిక, వాణిజ్య సామర్థ్యాన్ని పెంపొందించడంలో విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ నిందించారు. గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఒక సభలో ప్రసంగించిన మోడీ, ప్రపంచ వేదికపై భారతదేశం ఎటువంటి ప్రధాన ప్రత్యర్థిని ఎదుర్కోలేదని, బదులుగా దేశం విదేశాలపై ఆధారపడటమే దాని అతిపెద్ద సవాలుగా గుర్తిస్తుందని ప్రకటించారు. “ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువు ఎవరూ లేరు,” “మనకు ఎవరైనా శత్రువు ఉంటే, అది ఇతర దేశాలపై ఆధారపడటమే. ఇది మన అతిపెద్ద శత్రువు, సి మనం అంతా కలిసి భారతదేశానికి చెందిన ఈ శత్రువును ఓడించాలి.” స్వావలంబన అనేది కేవలం ఆర్థిక ఆకాంక్ష కాదని, జాతీయ గర్వం, గౌరవం మరియు భద్రతతో ముడిపడి ఉన్న విషయం అని ఆయన నొక్కి చెప్పారు. “విదేశీ ఆధారపడటం ఎంత ఎక్కువగా ఉంటే, దేశం యొక్క వైఫల్యం అంత ఎక్కువగా ఉంటుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం మరియు శ్రేయస్సు కోసం, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. మనం ఇతరులపై ఆధారపడి ఉంటే, మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. 1.4 బిలియన్ల దేశస్థుల భవిష్యత్తును మనం ఇతరులకు వదిలివేయలేము. దేశ అభివృద్ధి కోసం మనం తీర్మానాన్ని ఇతరులపై ఆధారపడటానికి వదిలివేయలేము. భవిష్యత్ తరాల భవిష్యత్తును మనం పణంగా పెట్టలేము. వంద దుఃఖాలకు ఒకే ఒక ఔషధం ఉంది, అది స్వావలంబన భారతదేశం” అని ఆయన అన్నారు. “భారతదేశంలో శక్తికి కొరత లేదు” అని ఆయన అన్నారు. “కానీ స్వాతంత్ర్యం తర్వాత, కాంగ్రెస్ భారతదేశం యొక్క సామర్థ్యాన్ని విస్మరించింది. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నుండి ఏడు దశాబ్దాల తర్వాత కూడా, భారతదేశం దానికి అర్హమైన విజయాన్ని సాధించలేదు. చాలా కాలం పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని ప్రపంచ మార్కెట్ నుండి వేరు చేసింది. ఆపై, ప్రపంచీకరణ యుగం వచ్చినప్పుడు, దిగుమతి చేసుకునే ఏకైక మార్గం తీసుకోబడింది. కోట్ల విలువైన కుంభకోణాలు జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు దేశ యువతకు తీవ్ర హాని కలిగించాయి. ఈ విధానాలు భారతదేశం యొక్క నిజమైన బలాన్ని బహిర్గతం చేయకుండా నిరోధించాయి.” ప్రధానమంత్రి మోదీ భావ్‌నగర్‌లో సముద్ర, ఇంధన, ఆరోగ్యం, రవాణా మరియు పట్టణ రంగాలకు చెందిన బహుళ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. మొత్తంగా, ప్రధాని మోదీ రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 12 కోట్ల గంజాయి స్వాధీనం

శంషాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు రూ. 12 కోట్ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒక సంచిలో తరలిస్తున్న భారీ విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని డీఆర్ఐ అధికారులు సీజ్ చేశారు. దుబాయ్ నుంచి వచ్చిన ఒక ప్రయాణికురాలి వద్ద దీనిని గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంజాయి తరలించిన ప్రయాణికురాలిని ఎన్డీపీఎస్ చట్టం 1985 కింద అరెస్టు చేసి విచారణ చేస్తున్నారు. హైడ్రోఫోనిక్ గంజాయి ఒక నిషేధిత మత్తు పదార్థం. దీని అక్రమ రవాణా, నిల్వ, విక్రయంపై భారతదేశంలో కఠినమైన శిక్షలు అమల్లో ఉన్నాయి. ఈ నేరం యొక్క తీవ్రతను బట్టి కోర్టు విచారణ కొనసాగుతోంది.

## నా వంటి నాయకులు కూడా పల్నాడు రాలేని పరిస్థితి ఉండేది

చెత్తపై పన్ను వేసి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పన్నును రద్దు చేశామని గుర్తుచేశారు. కేవలం రోడ్లపై చెత్తను తీయడమే కాదని, మనసుల్లోని చెత్తను కూడా తొలగించాలని ఆయన పిలుపునిచ్చారు. మాచర్లలో ఇటీవల వరకు ప్రజాస్వామ్యం లేదని, ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని ఆయన వ్యాఖ్యానించారు.

చెత్త తొలగించడంతో పాటు.. చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం: చంద్రబాబు

రౌడీయిజం.. నేరాలు ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడు జిల్లా మాచర్లలో ప్రజావేదిక బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. “ఇటీవల వరకు మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. చాలా అరాచకాలు జరిగాయి. నాలాంటి నాయకుడే మాచర్లకు రాలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఎవరైనా ఇక్కడికి స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి చూస్తున్నాం. రాయలసీమలో ముఠాలు లేకుండా చేశాం. పల్నాడులో జాగ్రత్తగా ఉండాలని.. ప్రజలపై దాడులు చేయొద్దని హెచ్చరిస్తున్నా. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదాం. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరు. ‘సూపర్ సిక్స్’ పథకాలు అమలు చేశాం. ఒకేసారి రూ.12 వేల కోట్లు నేరుగా ప్రజలకు అందజేశాం. ఆడబిడ్డల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశాం. వారికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. అందరు పిల్లలకు ‘తల్లికి వందనం’ ఇచ్చాం. రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా ఆదుకుంటున్నాం. పింఛన్ల రూపంలో ఏడాదికి రూ.34 వేలకోట్లు ఇస్తున్నాం. ఏడాదిలో 16 వేలమందికి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇచ్చాం. ముమ్మందు 10 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నా. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నాయి. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు నిజమైన దసరా, దీపావళి వచ్చాయి. నిత్యవసర వస్తువుల ధరలు అందుబాటులోకి వచ్చాయి. చెత్త తీస్తేనే సరిపోదు.. మనసుల్లో చెత్తను కూడా పూర్తిగా తొలగించాలి. గత వైకాపా ప్రభుత్వం 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త రోడ్లపై వేసింది. చెత్తపై పన్ను విధించింది. మేం అధికారంలోకి రాగానే పన్ను తొలగించాం. అక్టోబర్ 2 గాంధీ జయంతి కల్లా లెగసీ వేస్ట్ తొలగిస్తాం. స్వచ్ఛ వాహనాలు ప్రజల ఇంటికి వస్తాయి. పాత వస్తువులు ఇస్తే కావాల్సిన నిత్యవసర వస్తువులు ఇస్తాం. ప్లాస్టిక్ వాడకం ద్వారా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. రాష్ట్రాన్ని ‘ప్లాస్టిక్ ఫ్రీ’గా మారుస్తాం. చెత్త తొలగించడంతోపాటు చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం. అదేవిధంగా 2047నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు అమలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి. నా లక్ష్యం ఒక్కటే. అందరికీ ఆదాయం పెరగాలి. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పనులు వెంటనే పూర్తవుతాయి. 730 సేవలు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తాం. అందరికీ రూ.2.5 లక్షల బీమా, పేదలకు రూ.25 లక్షల ఆరోగ్య బీమా అందుబాటులోకి తెస్తాం. ఇంటి వద్దే వైద్యం అందేలా చూస్తాం. సాంకేతిక సాయం అందించేందుకు బిల్ గేట్స్ అంగీకరించారు. 2027 కల్లా పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా.. మాచర్లకు తాగునీరు సమస్య ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అందరికీ సాగు, తాగునీరు అందిస్తాం. ఈ ఏడాది 94 శాతం ప్రాజెక్టుల్లో జలకళ కనిపిస్తోంది. కేంద్రంతో మాట్లాడి మిర్చి బోర్డు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తా. వ్యవసాయంలో పురుగు మందుల వాడకం తగ్గించండి. మాచర్లకు వంద పడకల ఆసుపత్రి మంజూరు చేస్తున్నా. ఇతర నియోజకవర్గాల్లోనూ ఆస్పత్రుల ఏర్పాటుపై దృష్టి సారిస్తాం. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం” అని చంద్రబాబు తెలిపారు.

## ఉల్లి రైతులకు సీఎం చంద్రబాబు శుభవార్త

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు ఉల్లి రైతులకు శుభవార్త చెప్పారు. హెక్టారుకు రూ.50 వేల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రైతుల సమస్యపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దాదాపు రూ.100 కోట్ల మేర అదనపు భారం భరించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై సుమారు రూ.100 కోట్లు అదనపు భారం పడనుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఉల్లి ధరలు భారీగా పడిపోవడంతో ఈ మధ్య రైతులు తీవ్ర ఆందోళన చెందారు. కొందరైతే.. మార్కెట్ యార్డుల్లోనే ఉల్లిని వదిలేసి వెళ్లిపోయారు. ఏమాత్రం గిట్టుబాటు కానీ ధర ప్రకటిస్తే.. ఇక ఎందుకు అని వారు ఆవేదన చెందారు. రాష్ట్రవ్యాప్తంగా కేజీ ఉల్లి ధర రూ.2 నుంచి రూ.5కి పడిపోయింది. చిత్రమేంటంటే.. చాలా చోట్ల వ్యాపారులు ఉల్లి ధరలను తగ్గించట్లేదు. అటు రైతులు, ఇటు కొనుగోలుదారులకు లాభం కనిపించట్లేదు. మధ్యలో వ్యాపారులు మాత్రం భారీ లాభాలు పొందుతున్నారనే విమర్శలున్నాయి. ఏపీ సీఎం చంద్రబాబు ఉల్లి రైతులకు శుభవార్త చెప్పారు. హెక్టారుకు రూ.50 వేల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రైతుల సమస్యపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దాదాపు రూ.100 కోట్ల మేర అదనపు భారం భరించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై సుమారు రూ.100 కోట్లు అదనపు భారం పడనుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఉల్లి ధరలు భారీగా పడిపోవడంతో ఈ మధ్య రైతులు తీవ్ర ఆందోళన చెందారు. కొందరైతే.. మార్కెట్ యార్డుల్లోనే ఉల్లిని వదిలేసి వెళ్లిపోయారు. ఏమాత్రం గిట్టుబాటు కానీ ధర ప్రకటిస్తే.. ఇక ఎందుకు అని వారు ఆవేదన చెందారు. రాష్ట్రవ్యాప్తంగా కేజీ ఉల్లి ధర రూ.2 నుంచి రూ.5కి పడిపోయింది. చిత్రమేంటంటే.. చాలా చోట్ల వ్యాపారులు ఉల్లి ధరలను తగ్గించట్లేదు. అటు రైతులు, ఇటు కొనుగోలుదారులకు లాభం కనిపించట్లేదు.

## వందకోట్ల పరకామణి దోపిడీ దొంగ వెనుక వైసీపీ నేతలు

అమరావతి: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ...

## హెచ్-1బీ వీసా భారం.. అమెరికా నిర్ణయంతో భారత్‌కు పరోక్ష ప్రయోజనం?

ఢిల్లీ: అమెరికా వెళ్లాలనుకునే భారతీయ టెక్కీలకు ఇది కచ్చితంగా చేదువార్తే. హెచ్-1బీ వీసాలపై అమెరికా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వార్షిక వీసా ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు (సుమారు రూ.83 లక్షలు) పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త నిబంధన రేపటి నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లినప్పటికీ, అనూహ్యంగా ఇది భారత్‌కు మేలు చేస్తుందని టెక్ వర్గాల్లో బలమైన వాదన వినిపిస్తోంది. అమెరికా తీసుకున్న ఈ కఠిన నిర్ణయంతో ఏర్పడే పరిణామాలను అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం, ఐటీ పరిశ్రమల సమాఖ్య ‘నాస్కామ్’ రంగంలోకి దిగాయి. వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నాయి. అయితే, నిపుణుల అంచనా ప్రకారం, ఈ కొత్త ఫీజుల భారం భారతీయ ఉద్యోగుల కంటే ఎక్కువగా వారిని నియమించుకునే అమెరికన్ కంపెనీలపైనే పడనుంది. నైపుణ్యం కలిగిన భారతీయ టెక్కీలపై అధికంగా ఆధారపడే ఆయా సంస్థలకు ఇది పెద్ద సవాల్‌గా మారనుంది. ఈ నేపథ్యంలో అమెరికాలో ఏర్పడే టెక్కీల కొరతను అధిగమించేందుకు చాలా గ్లోబల్ కంపెనీలు భారత్ వైపు చూసే అవకాశం ఉంది. తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను (జీసీసీ) ఇండియాలో ఏర్పాటు చేయడం లేదా ఇప్పటికే ఉన్నవాటిని భారీగా విస్తరించడం ద్వారా ఈ సమస్యను అధిగమించాలని భావిస్తున్నాయి. ప్రపంచంలోని జీసీసీలలో దాదాపు సగం మన దేశంలోనే ఉన్నాయని ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొనడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. 2029-30 నాటికి దేశంలోని జీసీసీల సంఖ్య 1,700 నుంచి 2,100కు పెరుగుతుందని అంచనా. మరోవైపు, ఈ కొత్త ఫీజుల ప్రభావం భారత ఐటీ కంపెనీలపై పెద్దగా ఉండకపోవచ్చని AlonOS సహ వ్యవస్థాపకుడు సీపీ గుర్నానీ తెలిపారు. “గత కొన్నేళ్లుగా భారతీయ ఐటీ కంపెనీలు హెచ్-1బీ వీసాలపై ఆధారపడటాన్ని 50 శాతం మేర తగ్గించుకున్నాయి. అమెరికాలో స్థానికంగా నియామకాలు చేపట్టడం, ఆటోమేషన్‌పై పెట్టుబడులు పెట్టడం వంటి వ్యూహాల వల్ల ఈ మార్పు సాధ్యమైంది. కాబట్టి ఈ ఫీజుల ప్రభావం మా వ్యాపారాలపై పరిమితంగానే ఉంటుంది” అని ఆయన వివరించారు. మొత్తం మీద, అమెరికా నిర్ణయం భారత టెక్కీలకు ఒక దారిని మూసినా, దేశీయంగా కొత్త ఉద్యోగ అవకాశాలకు మరో దారి తెరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## జమ్మూకశ్మీర్‌లో భీకర ఎన్‌కౌంటర్.. సైనికుడికి గాయాలు.. ఉగ్రవాదుల దిగ్బంధం

అమరావతి: జమ్మూకశ్మీర్‌లో మరోసారి కాల్పుల మోత మోగింది. ఉధంపూర్ జిల్లాలో శుక్రవారం భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురి నుంచి నలుగురు ఉగ్రవాదులను సైన్యం చుట్టుముట్టినట్లు అధికారులు వెల్లడించారు. కాల్పుల సమయంలో ఓ ఆర్మీ జవానుకు గాయాలయ్యాయి. దోడా-ఉధంపూర్ సరిహద్దులోని దూదు బసంత్‌గఢ్ ఎత్తైన అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారన్న పక్కా సమాచారంతో ఆర్మీ, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ , పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. బలగాలను గమనించిన ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. భద్రతా బలగాలు వెంటనే స్పందించి ఉగ్రవాదులను దిగ్బంధించాయి. ఈ ఆపరేషన్‌లో చిక్కుకున్న ఉగ్రవాదులు నిషేధిత జైషే మహ్మద్ (జేఈఎం) సంస్థకు చెందినవారై ఉంటారని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. “దోడా-ఉధంపూర్ సరిహద్దులో ఉగ్రవాదుల కదలికలు గుర్తించాం. ఆపరేషన్ కొనసాగుతోంది” అని వైట్ నైట్ కార్ప్స్ ‘ఎక్స్’వేదికగా ప్రకటించింది. ఎన్‌కౌంటర్ జరుగుతున్న విషయాన్ని జమ్మూ ఐజీపీ కూడా ధ్రువీకరించారు. ప్రారంభంలో కిష్త్వార్ జిల్లాలో కూడా మరో ఎన్‌కౌంటర్ జరుగుతున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, ఆపరేషన్ కేవలం ఉధంపూర్ జిల్లాకే పరిమితమైందని సైన్యం స్పష్టత నిచ్చింది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. గాయపడిన సైనికుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ లోకి వెళ్లే ఆలోచన లేదు

హైదరాబాద్: రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ చోటివ్వరని, తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందేనని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు విషయమై ఇంకా ఆలోచించలేదని చెప్పారు. కాంగ్రెస్ లోకి వెళతారన్న ప్రచారాన్ని కవిత తిప్పికొట్టారు. తనకు ఆ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనను సంప్రదించలేదని తేల్చిచెప్పారు. హరీశ్ రావుతో విభేదాలపై స్పందిస్తూ.. కాళేశ్వరం అంశంలో తప్ప హరీశ్ రావుపై తనకెలాంటి కోపంలేదన్నారు. నీటిపారుదల శాఖలో ఫైళ్లు నేరుగా ముఖ్యమంత్రి వద్దకే వెళుతున్నాయని 2016లోనే తాను కేటీఆర్ కు సూచించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ, హరీశ్‌రావు, సంతోష్ సోషల్ మీడియాలు తనపై చేస్తున్న దాడిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కాగా, ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకలకు తాను హాజరవుతానని కవిత తెలిపారు.

ఆల్మట్టి విషయంలో సుప్రీంకు వెళతాం..

ఆల్మట్టి ఆనకట్ట పెంపు విషయంలో కర్ణాటక ప్రభుత్వ తీరుపై కవిత మండిపడ్డారు. సుప్రీంకోర్టు స్టే విధించినా అక్కడి సర్కారు లెక్కచేయడంలేదని విమర్శించారు. కర్ణాటకను అడ్డుకోకుంటే కృష్ణా నదిలో నీటి చుక్క కూడా మిగలదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టిపై వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. లేదంటే జాగృతి తరఫున తామే అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని ప్రభుత్వాన్ని కవిత హెచ్చరించారు.

## ఏపీలో మారిన పనివేళలు.. అసెంబ్లీలో కీలక బిల్లులకు ఆమోదం

అమరావతి: ఏపీలోని దుకాణాలు, ఫ్యాక్టరీలు, ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పనివేళలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. రోజువారీ పని గంటలను పెంచుతూ, మహిళలకు రాత్రి షిఫ్టులకు అనుమతినిస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ‘ఏపీ దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు-2025’, ‘ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు-2025’లను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సభలో ప్రవేశపెట్టగా, అవి ఆమోదం పొందాయి. కొత్త నిబంధనల ప్రకారం, దుకాణాలు మరియు ఇతర సంస్థల్లో రోజువారీ పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచారు. ఫ్యాక్టరీలలో ప్రస్తుతం ఉన్న 9 గంటల పని సమయాన్ని కూడా 10 గంటలకు సవరించారు. అయితే, వారానికి మొత్తం పని గంటల పరిమితిని 48 గంటలుగానే యథాతథంగా కొనసాగించారు. దీంతో పాటు ఉద్యోగుల ఓవర్‌టైమ్ పరిమితిని కూడా గణనీయంగా పెంచారు. గతంలో మూడు నెలలకు 75 గంటలుగా ఉన్న ఓవర్‌టైమ్ పరిమితిని ఇప్పుడు 144 గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కొత్త సవరణల్లో భాగంగా మహిళల రాత్రిపూట షిఫ్టులపై ఉన్న ఆంక్షలను ప్రభుత్వం సడలించింది. ఇకపై మహిళలు తమ అంగీకారంతో రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కూడా విధుల్లో పాల్గొనవచ్చు. అయితే, రాత్రి షిఫ్టులలో పనిచేసే మహిళా ఉద్యోగులకు పూర్తి భద్రతతో పాటు ఇంటి నుంచి కార్యాలయానికి సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత పూర్తిగా యాజమాన్యాలదేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫ్యాక్టరీలలో పనిచేసే ఉద్యోగులకు ప్రతి ఆరు గంటల పనికి అరగంట విరామం తప్పనిసరిగా ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి వారి మొత్తం పని సమయం రోజుకు 12 గంటలు మించరాదని బిల్లులో పేర్కొన్నారు. 20 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న చిన్న సంస్థలకు కొన్ని నిబంధనల నుంచి మినహాయింపులు కల్పించినప్పటికీ, కీలకమైన భద్రతా నియమాలను మాత్రం తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## పార్టీ మారడం బట్టలు మార్చినంత ఈజీ కాదు

హైదరాబాద్: తాను పార్టీ మారుతున్నట్లుగా గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఫుల్ స్టాప్ పెట్టారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు తనపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపిస్తూ, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ వేదికగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని వార్తాపత్రికలు, యూట్యూబ్ ఛానళ్లు తాను పార్టీ మారుతున్నట్లుగా కథనాలు ప్రసారం చేస్తున్నాయని, ఈ వార్తలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఈటల తన పోస్టులో పేర్కొన్నారు. “బురద చల్లి కడుక్కోమనటం, బట్ట కాల్చి మీద వేయడం మంచి పద్ధతి కాదు. నేను మాటలు మార్చే, పార్టీలు మారే వ్యక్తిని కాదు” అని ఆయన స్పష్టం చేశారు. పార్టీ మారడమనేది బట్టలు మార్చుకున్నంత సులభం కాదని, జీవితంలో అది ఒక గొప్ప నిర్ణయంగా ఉండాలని, దానికి బలమైన కారణం కూడా ఉండాలని ఈటల అభిప్రాయపడ్డారు. గతంలో తాను టీఆర్ఎస్ నుంచి బయటకు రావడానికి గల కారణాలను కూడా ఆయన గుర్తు చేశారు. “టీఆర్ఎస్ నుంచి కూడా నన్ను బయటికి పంపిస్తేనే వచ్చాను తప్ప, నా అంతట నేను రాలేదు. కష్టకాలంలో నన్ను బీజేపీ అక్కున చేర్చుకుంది” అని తెలిపారు. తనపై పదేపదే ఇలాంటి ప్రచారంతో శీలపరీక్ష పెట్టడం సరికాదని ఆయన హితవు పలికారు. తనపై వ్యక్తిత్వ హననానికి పాల్పడవద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. ఇక ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నానంటూ ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ విధానాలతోనే షిప్పింగ్ రంగం కుప్పకూలింది

మొదటి పేజి తరువాయి

మన ఏకైక నిజమైన శత్రువు. ఈ పరాధీనత అనే శత్రువును మనమందరం కలిసి ఓడించాలి” అని మోదీ పిలుపునిచ్చారు. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుందని, 140 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును ఇతరుల చేతుల్లో పెట్టలేమని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం తప్పనిసరిగా ఆత్మనిర్భర్‌గా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించకుండా, విదేశీ నౌకలకు అద్దె చెల్లించడానికే వారు ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. దీనివల్ల దేశంలో షిప్పింగ్ రంగం పూర్తిగా కుప్పకూలిందని, 90 శాతం వాణిజ్యం కోసం విదేశీ నౌకలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. “ప్రపంచవ్యాప్తంగా సరుకు రవాణా కోసం విదేశీ షిప్పింగ్ సంస్థలకు భారత్ ఏటా దాదాపు రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తోంది. ఈ మొత్తం మన రక్షణ బడ్జెట్‌తో దాదాపు సమానం” అని మోదీ వివరించారు. అమెరికా ఇటీవల హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం, భారత దిగుమతులపై సుంకాలు కొనసాగించడం వంటి పరిణామాల నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# కొత్తపేటలో స్వచ్ఛత హే సేవ 2025

## పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ నవీన్ కుమార్




కేశంపేట ప్రతినిధి(నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంచాయతీ కార్యదర్శి జగన్ గారి ఆధ్వర్యంలో చెపట్టినా స్వచ్ఛత హే సేవా కార్యక్రమంలో కొత్తపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్, మరికొంత మంది నాయకులు పాల్గోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పిచ్చి మొక్కలను,చీత్తు కాగితలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబల్లే అవకాశాలు ఉన్నాయి, కనుక ప్రజలందరూ కూడా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకొని, వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డు సభ్యులు కృష్ణ, కల్పన వెంకటేష్,నాయకులు కుంటి లక్ష్మయ్య, అల్లే సంతోష్, గొడుగు కృష్ణయ్య,గెల్వా రెడ్డి, ఆంజనేయులు,జనంపేట అశోక్, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యయూరాల బృందం, ఆశ కార్యకర్తలు ఆదిలక్ష్మి,సునీత, సుజాత, కారోబార్ జంగయ్య, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతిఒక్కరు శ్రద్ధ వహించాలి

## సేవా పక్వాడ్ రాజేంద్రనగర్ డివిజన్ కన్వీనర్ బండారి బాలకృష్ణ

## రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం




రాజేంద్ర నగర్,సెప్టెంబర్21 (నేటిశుభోదయ):ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని 15 రోజుల సేవా కార్యక్రమాలలో భాగంగా రాజేంద్రనగర్ డివిజన్ రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం సేవా పక్వాడ్ డివిజన్ కన్వీనర్ బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించి యూత్ క్లబ్ పరిసరాలు శుభ్రం చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు.నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు కార్యకర్తలందరూ సేవా కార్యక్రమాలలో నిమగ్నం కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్,డివిజన్ మాజీ అధ్యక్షులు జి బాబురావు,ఎస్ వాసు,హరికిషన్,జి వనితా రెడ్డి,రవీందర్,ఎస్ రాజశేఖర్ రెడ్డి,పవన్,మల్లేష్ చారి,సరిత రెడ్డి,పద్మావతి,స్వామి,రవి, పుస్తకాల వంశీ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి శ్రీ బండి శోభనచలం ప్రభుత్వ బాలురు జూనియర్ కాలేజీ విద్యార్థులకు నోట్ బుక్స్ యూనిఫామ్స్ అందించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి



స్టూడెంట్స్ తో కలిసి ప్రెసర్ డే వేడుక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్

నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 20.: సత్తుపల్లి పట్టణం ఎస్ బి సి ప్రభుత్వ జూనియర్ బాలుర కాలేజీలో. ప్రభుత్వ. ఎస్బిసి. కాలేజీలో ప్రిన్సిపల్ - స్టాఫ్ మరియు




విజయకుమార్. అనంతరం బతుకమ్మ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట దంపతులు. శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్టూడెంట్స్ కు ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా స్టూడెంట్స్ కు కాలేజీ యూనిఫార్మ్ మరియు నోట్ బుక్స్ అందించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్. - స్టాప్ మరియు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోషణ మాస కార్యక్రమం లో శ్రీమంతం కార్యక్రమంలో మరియు చిన్నారులకు అన్న ప్రసన్న వేడుక కార్యక్రమం. ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్

## సత్తుపల్లి మండలం కొత్తూరు రైతు వేదికలో.



**(నేటి శుభోదయ):** దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 20.: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్తుపల్లి ప్రాజెక్ట్ పోషణ మాస కార్యక్రమం లో భాగంగా కొత్తూరు గ్రామం రైతువేదికలో. %×జణూ%. వారి ఆధ్వర్యంలో 9 మంది గర్భవతి మహిళలకు శ్రీమంతం వేదిక కార్యక్రమం మరియు ఇద్దరు చిన్నారులకు అన్నప్రసాన్న నిర్వహించి న కార్యక్రమంలో పాల్గొని



ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ విజయకుమార్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న కార్యక్రమాల గురించి తెలియజేశారు ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ విజయ్ కుమార్. అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న పోషక ఆహారం పదార్థాలను తిలకించి పోష కారం ఉపయోగాలు ఆరోగ్య



సూచనలు తెలియజేశారు అంగనవాడి టీచర్స్ - ఆయాలు ప్రతిరోజు వారి వీధి నిర్వహణ గొప్పతనం పిల్లలతో వారి నడిచే విధానం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు సత్తుపల్లి సిడిపిఓ అంగనవాడి టీచర్స్ ఆయాలు సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్రాల్లో 25 పార్టీలపై ఎన్నికల సంఘం వేటు

**ఆంధ్రప్రదేశ్ లో 17, తెలంగాణలో 8 పార్టీలను తొలగించిన ఎన్నికల సంఘం**

**తెలంగాణలో జయప్రకాశ్ నారాయణ్ లోక్‌సత్తా పార్టీపైనా వేటు**

**రెండు నెలల్లో మొత్తం 808 పార్టీల గుర్తింపు రద్దు**

**క్రియాశీలకంగా లేకపోవడమే ప్రధాన కారణంగా కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి**

**దేశవ్యాప్తంగా 474 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు**

హైదరాబాద్, అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఒకప్పుడు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన మాజీ ఐఏఎస్ అధికారి, మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) స్థాపించిన లోక్‌సత్తా పార్టీపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) వేటు వేసింది. తెలంగాణలో ఆ పార్టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా క్రియాశీలకంగా లేని, నిబంధనలు పాటించని గుర్తింపు లేని రాజకీయ పార్టీలపై ఈసీ చేపట్టిన ప్రక్షాళనలో భాగంగా ఈ చర్య తీసుకుంది. కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా దేశవ్యాప్తంగా 474 పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. వీటిలో ఆంధ్రప్రదేశ్ కి చెందిన 17 పార్టీలు, తెలంగాణకు చెందిన 8 పార్టీలు ఉన్నాయి. గత ఆరేళ్లుగా ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడం, పార్టీ కార్యాలయ చిరునామా, ఆర్థిక లావాదేవీల వివరాలు సమర్పించక పోవడం వంటి కారణాలతో ఈసీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో రద్దయిన పార్టీల జాబితాలో లోక్‌సత్తాతో పాటు ఆలిండియా ఆజాద్ పార్టీ, బీసీ భారతదేశం పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ వంటివి ఉన్నాయి.

### జయప్రకాశ్ నారాయణ్ లోక్‌సత్తా పార్టీకి షాక్

రాజకీయాల్లో సంస్కరణలు తీసుకురావాలనే లక్ష్యంతో జేపీ 2006లో లోక్‌సత్తా పార్టీని స్థాపించారు. 2009లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే, 2014 తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్న జేపీ, ప్రస్తుతం కేవలం చర్చా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన పార్టీ గుర్తింపు కోల్పోవడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సంఘం ఈ ప్రక్షాళన ప్రక్రియను గత కొంతకాలంగా కొనసాగిస్తోంది. గత ఆగస్టు నెలలో కూడా 334 పార్టీలను ఇదే విధంగా జాబితా నుంచి తొలగించింది. దీంతో కేవలం రెండు నెలల వ్యవధిలోనే మొత్తం 808 పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినట్లయింది. త్వరలోనే మరో 359 పార్టీలను కూడా తొలగించనున్నట్లు ఈసీ సంకేతాలిచ్చింది. వాటిలో ఆంధ్రప్రదేశ్ కి చెందిన 8, తెలంగాణకు చెందిన 10 పార్టీలు ఉండనున్నాయి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకే ఈ చర్యలు చేపడుతున్నట్లు ఎన్నికల సంఘం అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి తొలగించిన పార్టీలు ఆలిండియా ఆజాద్ పార్టీ, ఆలిండియా బీసీ ఓబీసీ పార్టీ, బీసీ భారతదేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజాపార్టీ, లోక్‌సత్తా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈసీ రద్దు చేసిన పార్టీలు భారతీయ చైతన్య పార్టీ, జై సమైక్యాంధ్ర పార్టీ, రాయలసీమ పరిరక్షణ సమితి, ఆలిండియా లిబరల్ పార్టీ, భారత్ ప్రజా స్పందన పార్టీ, ఆలిండియా మంచి పార్టీ, భారతీయ సధర్మ సంస్థాపన పార్టీ, వెనుకబడిన వర్గాల మహిళా రైతు పార్టీ, వైఎస్ఆర్ బహుజన పార్టీ, గ్రేట్ ఇండియా పార్టీ, జై ఆంధ్రా పార్టీ, పేదరిక నిర్మూలన పార్టీ, పేదల పార్టీ, ప్రజాపాలన పార్టీ, సమైక్య తెలుగురాజ్యం పార్టీ, రాయలసీమ కాంగ్రెస్‌పార్టీ, పొలిటికల్ ఎసెన్షియల్ అండ్ యాక్యురేట్ కౌన్సిల్ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ పార్టీలు ఉన్నాయి.

# స్మార్ట్ కిడ్జ్ లో అంబరాన్నంటిన బతుకమ్మ పూల సంబురం

## చప్పట్లతో,కోలాట నృత్యాలతో ఆడి పాడిన విద్యార్థులు

## తెలంగాణ పూల పండుగ బతుకమ్మలతో చిన్నారుల సందడి

ఖమ్మం, నేటి శుభోదయ ::: పూలను దేవతగా భావించి పూజలు అందించే బతుకమ్మ పండుగ సంబరాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్



పాఠశాలలో శనివారం చిన్నారుల ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులంతా సాంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మ వేడుకలలో హుషారుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పలురకాల పూలతో అందంగా పేర్చి తమ తమ ఇళ్ల నుంచి ప్రత్యేక వస్త్రధారణలతో పాఠశాలకు చేరుకొని బతుకమ్మలను ఉంచి వలయాకారంగా చప్పట్ల తాళాలతో, బతుకమ్మ గేయాలతో ఉత్సాహంగా పూల సంబురాలు నిర్వహించారు.




తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకంగా పరిమితమైన ఈ సంబురాలను పాఠశాలలో అంబరాన్ని అంటేలా నిర్వహించారు. కోలాటం నృత్యాలతో పాఠశాలలో హోరెత్తించారు. ఔషధ గుణాలు కలిగిన పూలను అందంగా, నేర్పుగా బతుకమ్మలను పేర్చడంతో పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో వేడుకలలో మురిసిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ అనాది కాలంగా తెలంగాణ గౌరవ ప్రతిష్టలను బతుకమ్మ సంబురాలు ఇనుమడింప చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆడపడుచుల, చెరువుల పండగగా బతకమ్మ వేడుకలను ప్రకృతి రమణీయతతో ఈ ఉత్సవాలను ఇంటింటా నిర్వహించుకునే పూల సంబురం తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటి చెబుతున్నదని తెలిపారు. ఔషధ గుణాలున్న పూలతో ఎంగిలిపూల బతుకమ్మతో మొదలుకొని సద్దుల బతుకమ్మ దాకా తొమ్మిది రోజులపాటు పలు రకాల ఫలహారాలతో ఒకరికొకరు ఆత్మీయంగా,సమైక్యంగా ఉంటూ తమ ఆనందాలను పంచుకునే




ప్రత్యేక సంబరాలు బతుకమ్మ వేడుకలలో అందరినీ ఉత్సాహంగా ఉంచుతున్నాయన్నారు. తమ పాఠశాలలో తెలంగాణ ప్రత్యేక సంబురం బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ద్వారా మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ చింతల్ బ్రాంచ్ లో ఘనంగా దసరా మరియు బతుకమ్మ ఉత్సవాలు



రాథోడ్, హైదరాబాద్ , చింతల్, నేటి శుభోదయ, సెప్టెంబర్ 20 :: శ్రీ చైతన్య స్కూల్ చింతల్ బ్రాంచ్ లో శనివారం బతుకమ్మ



సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పూలతో బతుకమ్మను అందంగా తయారు



చేశారు. పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి విద్యార్థులు ,మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ ఆటలతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించామని




అన్నారు. మానసిక ఉల్లాసం తో పాటు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలని ఉద్దేశంతో బతుకమ్మ ఆటలు ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సమాజం పై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం బతుకమ్మను విద్యార్థులు నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఏ.జీ.ఎం శివరామకృష్ణ విద్యార్థులకు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఏ.జీ.ఎం శివరామకృష్ణ ,ఆర్ .ఐ పద్మజ ,కోఆర్డినేటర్స్ మురళీకృష్ణ మరియు వెంకట శివ పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత రెడ్డి, పాఠశాల డీన్ సైదులు, సి బ్యాచ్ ఇంచార్జ్ అంజలీదేవి, ప్రైమరీ ఇంచార్జ్ మానస ,మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకునేందుకే!...

## ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్!...



వి.ఆర్.పురం,సెప్టెంబర్20(నేటి శుభోదయ ప్రతినిధి): వరదలు, వర్షాలు,అనేక సమస్యలు ఉన్నాయి.వాటిని తెలుకునేందుకే మీ వద్దకు వచ్చానని,చింతూరు ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ చెప్పారు. శనివారం,వరరామచంద్రాపురం, మండలం లోని వడ్డిగూడెం, గ్రామపంచాయతీ పరిధిలోని,బి.సి, కాలనీ గ్రామాన్ని సందర్శించారు. కాలనీ ప్రజలు వివిధ సమస్యలు ప్రాజెక్టుఅధికారికి తెలియజేశారు.బి.సి, కాలనీకి సంబంధించిన పోలవరం ప్రాజెక్టు నష్టపరిహారానికి సంబంధించిన స్ట్రక్చర్



వేల్యూ నోటీసులు ఇచ్చి సమస్యను త్వరగా పరిష్కరించాలని, కోరారు.సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. స్పందించిన ప్రాజెక్టు అధికారి, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారంఅయ్యేలా చూస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ సోడి నరసమ్మ, వై.ఎస్.ఆర్సి.పి ఆ.ర్టి.ఐ, విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, ఉపసర్పంచ్ కోట్ల శ్రీనివాస్, వార్డుసభ్యులు ప్రసన్న, శంకర్, శ్రీను, ఏసుబాబు, పులివెందుల శివ, పలివెల నాగేశ్వరరావు, బి.సి,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం!...

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత!...

## ఎం.పి.పి.కారం లక్ష్మీ!... - ఎం.పి.డి.వో. ఇమ్మానియల్!...



వి ఆర్ పురం సెప్టెంబర్ 20(నేటి శుభోదయ ప్రతినిధి): మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడు దాంమని,పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ఎం.పి.పి,కారం లక్ష్మి, ఎం.పి.డి.వో, ఇమ్మానియల్, స్పష్టంచేశారు. శనివారం వరరామచంద్రాపురం మండలం, రేఖపల్లి గ్రామపంచాయతీలోని, ఎం.పి.డి.వో, కార్యాలయంలోఎం.పి.డి.వో,పర్యవేక్షణలో, ఎం.పి.పి, కారం లక్ష్మి, ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత, ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి,మనచుట్టూ ఉన్న పరిసరాలు కాలుష్యరాహితంగా మారాలంటే,



మొక్కలను పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. మొక్కలు మనిషి మనుగడకు ఏంతో మేలు చేస్తాయని చెప్పారు.మొక్కలు వృక్షాలుగా ఎదిగిచల్లని నీడను,ప్రాణవాయువును ఇస్తాయని అన్నారు.వృక్షాల్లో పండ్లు,ఫలాలు ఇచ్చే చెట్లు కూడా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇమ్మానేయులు, ఏ.వో, ఎం.పి.డి.వో!ఆఫస్ సిబ్బంది ఎనర్జీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఊరిచుట్టూపోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్...

## పనులు లేక పస్తులు... - దార్లు లేక ఇబ్బందులు...

## ప్యాకేజీ ఇస్తే అధికారుల ఎక్కడకు వెళ్లమంటే అక్కడికే వెళ్తాం..



వి.ఆర్.పురం,సెప్టెంబర్20(నేటి శుభోదయ ప్రతినిధి): విలీన మండలాలకు తప్పని తిప్పలు అధికొద్దిపాటి వర్షాలు కురిసినా! కొద్దిపాటి గోదావరి వచ్చినా! శబరి పరివాహక ప్రాంతంలో వర్షాలు పడ్డా వరరామచంద్రాపురం మండల వాసుల కష్టాలు వర్ణనాతీతం.సుమారు ఆగస్టు మాసం నుండి మండలంలో వరద బాధితులకు కష్టాలు తప్పడం లేదు. చింతూరు నుండి పూర్తి స్థాయిలో రాకపోకలునిలిచిపోయాయి. పోలవరం నిర్వాసితులకు ఎక్కడ న్యాయం జరుగుతుంది చెప్పండి. ఎంతో మంది అధికారులు వస్తున్నారు చూస్తున్నారు. ఆటైంలో నిర్వాసితుల అవసరం కోసం ఏదో మాటలు చెప్పి వెళ్తున్నారు తప్ప!నిర్వాసితులకు శాశ్వత పరిస్కారం మాత్రం చేయడంలో"అటు"అధికారులు




"ఇటు" ప్రభుత్వం,విఫలమైందనే చెప్పాలి. ఉల్లిపాయలు, పప్పులు,దుంపల,గురించి తప్ప శాశ్విత పరిస్కారానికి ముందుకొచ్చే అధికారులు, కనిపించడంలేదు. ఎందుకు ఇలా జరుగుతుందో అర్ధం కాకుండా ఉందని అధికారుల తప్పిదమా?ప్రభుత్వ వైఫల్యమా?నిర్వాసితులకు శాపంగా మారాయని, ఇప్పటికీ చింతరేగుపల్లి (టూ)నుండి కన్నాయిగూడెం, రోడ్డుపై ఇంకా గోదావరి బ్యాక్ వాటర్ నిలిసేవుంది.రాకపోకలకు తీవ్ర అంతరాయం రెండు నెలలుగా దారుణమైన పరిస్థితిలు ఉన్నాయని ఆయా గ్రామస్తులు తెలిపారు. నిత్యావసర సరుకుల లేక, వైద్యుసేవలకు వెళ్లాలన్నా దార్లు లేక,రోగులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. తుష్టివారిగూడెం,గ్రామానికి ఇప్పటి వరకు దారిలేక తుష్టివారిగూడెం, వాసుల ఇబ్బందులు వర్ణనాతీతం. ఎటువెళ్లే పరిస్థితిలేక, తమగోడు ఎవ్వరికి చెప్పుకోవాలో అర్ధం కాక



అర్ధాకలితో కాలం వెళ్లదీస్తున్నారు.వ్యవసాయ పనులు లేవు,పొలాల్లో విపరీతంగా పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఉంది అధికారులు ఏం చెప్పుతారో చూడాలి.పనులు లేక పస్తులు ఉంటున్నామని,ప్యాకేజీ ఇస్తే మీరు ఏక్కడఇస్తే అక్కడకి వెళ్తామని నిర్వాసితుల చెప్పడం విశేషం?

## 15 వ ఆర్థిక సంఘం నిధుల నుంచి నూతన హ్యాండ్ బోర్స్



నేటి శుభోదయం :కూనవరం:- సెప్టెంబర్20: మండలంలో కొండ్రాజుపేట పంచాయితీ పరిధిలో గల శబరి కొత్తగూడెం గ్రామంలో పంచాయతీ నిధుల ద్వారా సర్పంచ్ కట్టం లక్ష్మి ఆధ్వర్యంలో నూతన హ్యాండ్ బోర్స్ వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ పాయం రంగమ్మ పాల్గొని ఎంపీపీ స్థానిక సర్పంచ్ కట్టం లక్ష్మి



చేతుల మీదుగా టెంకాయ కొట్టి హ్యాండ్ బోర్స్ ప్రారంభించారు ఎంపీపీ పాయం రంగమ్మ మాట్లాడుతూ శబరి కొత్తగూడెం గ్రామ ప్రజలు కొంతకాలంగా తాగునీరుకి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ నిధుల నుండి హ్యాండ్ బోర్స్ వేయడం జరిగిందని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పెస కమిటీ కార్యదర్శి కుంజ శ్రీను, వార్డ్ మెంబర్స్ కుంజ వెంకయ్య, మచ్చ అక్కమ్మ గ్రామస్తులు (పటేల్ )కుంజ రామయ్య, కట్టి తమ్మయ్య, కుంజ వెంకటరావు, కట్టి హరినాథ్, కుంజ బుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కారును ప్రజలు క్షమించరు..
## మాజీ మంత్రి కేటీఆర్ హాట్ ట్వీట్




రాజేంద్ర నగర్,సెప్టెంబర్20 (నేటి శుభోదయ): రాష్ట్రంలో కొత్త వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం పిడుగు లాంటి వార్త చెప్పబోతోంది. లైఫ్ ట్యాక్స్,ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంతో పాటు కొత్తగా వాహనాలపై రోడ్డు భద్రతా సెస్ విధించాలని రవాణా శాఖ నిర్ణయించింది. అదేవిధంగా ఆ ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి వర్గం కూడా ఆమోదం తెలిపింది.ఇక నుంచి వాహన రకాన్ని బట్టి కనిష్టంగా రూ.2వేల నుంచి గరిష్టంగా రూ.10 వేలు సెస్ విధించనున్నారు.ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ '%శ%' వేదికగా సంచలన ట్వీట్ చేశారు.రాష్ట్రంలో పెరుగుతోన్న రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు.కానీ,ఆ ఆదేశాలు అమలు చేయాల్సింది పోయి వాహన కొనుగోలుదారులపై భారం మోపడం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని అన్నారు.రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్డు సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం హేయమని ధ్వజమెత్తారు.హైడ్రా వంటి దిక్కుమాలిన విధానాలతో ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టి,ఇప్పుడు ఆ లోటును పూడ్చలేక సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దుర్మార్గమని ఫైర్ అయ్యారు.రహదారి భద్రతా సెస్ పేరిట ఒక్కో కొత్త వాహనం కొనుగోలుపై ఏకంగా రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు అదనపు భారం వేయడం పేద,మధ్యతరగతికి చెందిన ప్రజానీకాన్ని దగా చేయడమేనని అన్నారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా..ఇవ్వాల్సిన గ్యారెంటీలను గాలికొదిలి,చివరికి ప్రజల నుంచే ముక్కు పిండి రూ.270 కోట్లు వసూలు చేసే కుట్ర చేస్తే కాంగ్రెస్ సర్కారును ప్రజలు క్షమించరని ఆగ్రహం వ్యక్తం చేశారు.పైసా పైసా కూడబెట్టుకుని,అప్పు చేసి మరీ వాహనం కొనుగోలు చేసే వారి జేబులు కొట్టే ఇలాంటి పన్నాగాలకు కాంగ్రెస్ సర్కారు ఇకనైనా స్వస్తి పలకాలి.

## కోరుకొండ మండలంలో దస్తావేజు లేఖర్లు
## రెండవ రోజు 'పెన్డౌన్ నిరసన' కార్యక్రమం విజయవంతం



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: మండల ప్రధాన కేంద్రం కోరుకొండలో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు, కక్షిదారులు శనివారం రెండవ రోజు పెన్డౌన్ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో



మాట్లాడుతూ,గవర్నమెంట్ వారు ప్రవేశపెట్టిన ఓటిపి విధానం వలన, ఆటోమేటిషన్ వలన, ఒక ప్రక్క దస్తావేజు లేఖర్లు, ఓ ప్రక్క కక్షిదారులు, పలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని వాపోయారు. అలాగే దీనిలో స్లాట్ బుకింగ్ విధానం బాగానే ఉందని దీనిలో ఓటిపి విధానం ద్వారా భూమి కొనుగోలుదారులు, అమ్మకుందార్లు అందరికీ సెల్ ఫోన్లు లేక, సెల్ఫోన్ ఉన్నా ఓటీపీ చెప్పడం రాక, ఓటిపి చెప్తే తమ ఖాతాలు




ఖాళీ అవుతాయేమోనన్న భయంతో ఓటిపిలు చెప్పడం లేదని, దాని కారణంగా సమయం వృధా అయిపోయి, రిజిస్ట్రేషన్ నిలిచిపోయి, కక్షిదారులు, దస్తావేజు లేఖర్లు పలు ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మైనర్ ప్రాపర్టీలు, వృద్ధులు, వచ్చి ఓటిపిలు చెప్పాలంటే నాన్న ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మార్పులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పెదపాటి భీమరాజు, బత్తుల నరసింహారావు, అనదాసు సూర్యనారాయణమూర్తి, మంచాల కృపానందం, అనదాసు శ్రీను,జాజుల రాజా, తక్కిళ్ళపాటి శ్రీనివాసరావు, పడాల నాగేశ్వరరావు, మేడిపూడి గంగాధర్, రైతులు మొలగాడ శ్రీనివాసరావు, అన్నదాసు సూర్యనారాయణ, పలువురు లేఖర్లు,రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల బాంధవుడు
## ఏలూరి శ్రీనివాసరావు కు ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు, టి ఈ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్, ఉద్యోగుల పెన్నిధి, ఉద్యమాల సారథి, ఉద్యోగుల బాంధవుడు, మనందరి గుండె ధైర్యం పెద్దలు ఏలూరి శ్రీనివాసరావు ని శనివారం మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ టీఎన్జీవో కల్లూరు యూనిట్ అధ్యక్షులు పి. సవర్జెన్ పాల్, టీఎన్జీవో వైరా యూనిట్ మాజీ అధ్యక్షురాలు కె .నాగ శివ సప్న, టీఎన్జీవో మాజీ జిల్లా గేమ్స్ సెక్రటరీ ఆర్. నారాయణ ప్రసాద్, కొనిజర్ల హాస్టల్ వెల్ఫేర్ అధికారిని షేక్ హసీనా తదితరులు కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పునరు ద్ధరించడంలో కీలక





భూమిక పాత్ర పోషించినందుకు ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తున్న ఉద్యోగ బాంధవుడు పెద్దలు ఏలూరి శ్రీనివాసరావు ని ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంక్షేమంపై అహర్నిశలు శ్రమిస్తున్న టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ని, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ ని సత్కరించి సన్మానించారు. వారిని ఉద్దేశించి ఏలూ రి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులకు అన్నివేళలా అండగా ఉంటానని ఉద్యోగుల శ్రేయస్ కోసం అను నిత్యం పోరాడుతూ అండదండగా ఉంటానని అన్నారు. ఉద్యోగ సంఘాలు ఇచ్చే ప్రతి కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని కోరారు. మన ఉద్యోగుల హక్కులకై పోరాడాలని బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్ ,జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు బి. ప్రభాకర చారి, మున్సిపల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా రూ 300 కోట్లు కేటాయించి నిరుపేద ముస్లిం మైనారిటీలను ఆదుకోవాలి

### ముస్లిం మైనారిటీల అభివృద్ధికోసం రాష్ట్రంలో రెండు కొత్త పథకాల ప్రారంభం శుభసూచికమే
### పారదర్శకంగా సర్వే చేసి రాజకీయాలకతీతంగా అర్హులైన ముస్లిం మైనారిటీలందరికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా చూడాలి
### ఆర్.పి.వి. ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం 2 కొత్త పథకాలు ప్రారంభించడం శుభసూచకమేనని, ఈ పథకం కోసం కేవలం రూ 30 కోట్ల బడ్జెట్ ను కేటాయించడం బాధాకరమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మ%శ% జిల్లా కేంద్రంలోని సంస్థ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సాదిక్ అలి మాట్లాడారు. ముస్లిం మైనార్టీల ఆర్థిక ఎదుగుదల కోసం రేవంత్ సర్కార్ కేవలం రూ 30 కోట్ల బడ్జెట్ కేటాయించడం సరికాదని, రాష్ట్రవ్యాప్తంగా రూ 300 కోట్లు కేటాయించి వారి అభ్యున్నతికి పాటుపడాలని ఆయన కోరారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పేరుతో ఒంటరి మహిళలు, వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, అనాథ మహిళలకు రూ.50,000 ఆర్థిక సాయంను ప్రతి డివిజన్, ప్రతి గడపను సందర్శింప చేయించి సర్వే ద్వారా వారికి అక్కడే 50వేల రూపాయిల చెక్ ను అందించి వారి కుటుంబాలలో రేవంతన్న వెలుగులు నింపాలని కోరారు. భర్తను కోల్పోయి బాధలో వున్న తెలంగాణ ముస్లిం మైనార్టీ ఆడపడుచు, కుటుంబ సభ్యుల సహకరం లేకపోవడం, ప్రభుత్వ కార్యాలకు, మీసేవా కేంద్రాలకు వెళ్లలేని వారు సైతం నూటికి 99 శాతం మంది ముస్లిం మైనారిటీ మహిళలున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని రేవంత్ సర్కార్ ప్రజాపాలనను వాస్తవ రూప పాలనను తీసుకువస్తే ముస్లిం మైనారిటీ ప్రజలలో సర్కారుపై విశ్వాసం రెట్టింపు జరిగే అవకాశం వుందన్నారు. 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన వర్గాలతో పాటు ముస్లిం మైనారిటీలలో అణగారిన వర్గాలు ఉన్నాయని వాటిని కూడా ఈ జాబితాలో చేర్చాలని, రూ. లక్ష గ్రాంట్తో మోపెడ్స్ అందించే ప్రకటన కూడా హర్షణీయని, అర్హులు నేటి నుంచి అక్టోబర్ 6 వరకు tgobmms.cgg. gov.in లో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపిన ప్రభుత్వానికి తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అదేవిధంగా రూ 300 కోట్లు కేటాయించి ముస్లిం సమాజానికి ఆసరా కావాలని సాదిక్ అలి విజ్ఞప్తి చేశారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో "అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు"

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో పూల పండుగ అయిన బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు






ఉట్టిపడేలా ఆడపిల్లలు బతుకమ్మ ఆటపాటలతో సాంస్కృతిక కళలతో మహంకాళి అమ్మవారి వేషాధారణలతో కనులవిందుగా ప్రకృతి పరవసించేలా సంబరాలు అంబరాన్నంటేలా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీన కాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటు న్నామని, తెలంగాణలో అన్ని కుటుంబాలలోని ఆడపడుచులు వారి అన్నదమ్ములు కలకాలం ఆనందంగా జీవించాలని కోరుతూ తంగేడూ, బంతి, చేమంతి ఇంకా వివిధ రకాల పూలను బతుకమ్మగా పేర్చి, గౌరమ్మను ప్రతిష్టించి 9 రోజుల పాటు జరుపుకునే పండుగ అని తెలియజేస్తూ, కామ, క్రోద, లోభ, మధ, మోహ, అహంకారం, మాత్సర్య, అసూయ, చిత్తం, మానస్ వంటి చెడు లక్షణాలు ప్రతి మనిషి దూరం చేసుకొని మంచివైపు నడవాలంటూ చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా విజయదశమిని జరుపుకుంటున్నామంటూ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ మన సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూనే నూతన ఆవిష్కరణలకు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించుటకు చక్కటి ప్రణాళికలను సిద్ధంచేసి ఆచరిస్తుందంటూ బతుకమ్మలతో వచ్చి అలరించిన విద్యార్థినులను, ఉపాధ్యాయినిలను, తల్లిదండ్రులను అభినందిస్తూ అందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలందరూ ప్రకృతిలోని తీరొక్కపూలను తెచ్చి మహాలయ అమావాస్య మొదలుకొని 9 రోజులు సద్దుల బతుకమ్మతో తెలంగాణ పూల పండుగ జరుపుకుంటూ రకరకాల పిండి వంటలను ప్రసాదాలుగా చేస్తూ తెలంగాణ సంస్కృతిని, గొప్పతనాన్ని తెలియజేస్తూ కుటుంబమంతా కలకాలం సుఖసంతోషాలతో ఉండాలని గౌరమ్మను పూజిస్తూ జరుపుకునే పూలపండుగ, ప్రకృతిపండుగ ఆడపడుచుల కేరింతల పండుగ బతుకమ్మ పండుగని తెలియజేస్తూ అందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు



తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్. మురళీ మోహన్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోరుకొండలో భారీ ఎత్తున 'స్వర్ణాంధ్ర.. స్వచ్ఛంధ్ర..' కార్యక్రమ ప్రదర్శన, మానవహారం..

### హరితాంధ్రప్రదేశ్లో భాగంగా మొక్కలు నాటిన అధికారులు, నాయకులు.




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రతినెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం మండల కేంద్రమైన కోరుకొండ గ్రామ పంచాయతీ నందు 'గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్'



(హరితాంధ్రప్రదేశ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎం.పి.డి.ఓ. అశోక్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఇంట్లోనూ పచ్చదనం పెంపొందించడం కొరకు కనీసం ఒక మొక్క నాటాలని విజ్ఞప్తి చేసారు. ఊరంతా ప్రజలను భాగస్వామ్యం చేసి పచ్చదనం పెంపొందింపడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దాంతో ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం, స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించటం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని సుందరమైన ఆహ్లాదకరమైన ప్రదేశంగా మార్చుకోవచ్చునని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి జీవవైవిద్యం నెలకొల్పి, ఆరోగ్య పరిరక్షణ పెంపొందించుకో వచ్చునని ప్రజల్లో అవగాహన కల్పించి అందర్నీ భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామం నందు ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్ధాలను పంచాయతీకి అప్పగిస్తే వారికి స్వచ్ఛ రథం ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ చేయుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. గ్రామం నందు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడమైనదని ప్రచారం చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ డబుల్ డస్ట్ బిన్ వాడాలని, తడి పొడి చెత్తలను వేరుచేసి పంచాయతీకి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛత కోసం ప్రతి పౌరుడు కలిసి రావాలని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారిచాలని అవగాహన కల్పించసారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. అశోక్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వర ప్రతాప్, గ్రామ సర్పంచ్ శ్రీమతి కర్రీ లక్ష్మీ సరోజ, గ్రామ కార్యదర్శి కె .రమేష్ బాబు, నాయకులు కర్రి వీర



గణేష్, తాటికొండ బుజ్జి, సచివాలయ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా వివోలు స్కూలు విద్యార్థులు, స్థానికులు ప్రజలు పాల్గొన్నారు.

## మేకల నాగేశ్వరావు ని పరామర్శించిన. సిపిఐ, మీడియా మిత్రులు



నేటి శుభోదయం: కూనవరం :- మండలంలోని కుటూరు పంచాయతీలోని ముళ్లూరు గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు భార్య అచ్చమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారు జామున శృతి శ్వాస విడిచారు . అది తెలుసుకున్న పాత్రికేయులు సిపిఎం నాయకులు శనివారం గృహానికి వెళ్లి నాగేశ్వరరావుని సిపిఐ నాయకులు కూనవరం మండలం పత్రిక సోదరులు సూర్య చంద్రరావు, సాక్షి బాబురావు, అశోక్, సూరం వెంకటేశ్వర్లు మేకల నాగేశ్వరరావు ని పరామర్శించారు మేమున్నామని అతనికి ధైర్యం నింపారు.

## గీతాంజలి స్కూల్లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు
### కోలాట నృత్యాలతో అలరించిన విద్యార్థులు



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ: స్థానిక మండల కేంద్రంలో గల గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బతుకమ్మ పండుగ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు విద్యార్థులంతా కలిసి బతుకమ్మలను తంగేడు పూలు మరియు పలు రకాల పూలతో పేర్చి విద్యార్థినిలు సాంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మ వేడుకల్లో, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటల పాడుతూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మేడిది వెంకటరత్నం మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు విద్యార్థులు చదువుతోపాటు సమాజంపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేడిది రామకృష్ణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## చెట్లను పూజించే సంస్కృతి మన తెలంగాణాలోనే

### జమ్మి చెట్టును పూజించి దసరా జరుపుకుంటాం

### జోగినపల్లి సంతోష్ ఆలోచన చాలా గొప్పది

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని / మహాదేవ్ పూర్ సెప్టెంబర్ -20, నేటిశుభోదయ : భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో చెట్లను పూజించే సంస్కృతి ఎక్కువగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో బాగంగా మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి, హనుమాన్ ఆలయాల ఆవరణలో జమ్మి చెట్లను నాటారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆలోచన చాలా గొప్పదని, బావితరాల భవిష్యత్తుకు చెట్లు ఎంతో ఉపయోగపడుతాయని ఆలోచనతో గ్రీన్ ఇండియా చాలెంజ్ తీసుకోవడంతో పాటు చెట్లకు ప్రజలకు అనుసంధానం చేసేలా కార్యక్రమాలు చేపడుతున్నాడని అన్నారు. ఇందులో బాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా మొదట జమ్మి చెట్టును పూజించి దసరా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, ఈ క్రమంలో ప్రతి ఆలయంలో జమ్మి చెట్టు ఉండాలని జోగినపల్లి సంతోష్‌కుమార్ ఆలోచనతో ఇక్కడ చెట్లు నాటామని తెలిపారు. అలాగే ప్రతి పూల చెట్టను ఆడవాళ్లు పూజిస్తారని బతుకమ్మ పండుగే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను ప్రేమించాలని, రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గతం లో ఆలయ ఆవరణలో నాటిన జమ్మిచెట్టు వద్ద సెల్ఫీ దిగారు.

## రూ.12 కోట్ల విలువైన హైడ్రో ఫోనిక్ పదార్థం సీజ్

### శంషాబాద్ ఎయిర్ పోర్టు డీఆర్ఐ



రాజేంద్రనగర్,సెప్టెంబర్20(నేటి శుభోదయ): శంషాబాద్ ఎయిర్ పోర్టులో డీఆర్ఎ అధికారులు రూ.12 కోట్ల విలువ చేసే 12 కిలోల హైడ్రో ఫోనిక్ కలుపు మొక్కల పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు.అధికారుల కథనం ప్రకారం.. హైదరాబాద్ జోనల్ యూనిట్లోని డీఆర్ఎ అధికారులు హైదరాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దుబాయ్ నుండి వస్తున్న భారతీయ ప్రయాణికుడిని పోలీసులు అనుమానించి విచారించగా,అతడి బ్యాగులో ఆకుపచ్చ రంగులో ముద్దగా ఉన్న పదార్థాన్ని కలిగి ఉన్న ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.పరీక్షలో అది గంజాయికి సంబంధించిన పదార్థంగా అధికారులు నిర్ధారించారు.లగేజీ నుంచి 6 కిలోల హైడ్రోపోనిక్ మొక్కల మిశ్రమాన్ని స్వాధీనం చేసుకున్నారు.మరో ప్రయాణీకురాలి బ్యాగును తనిఖీ చేసి 6 కిలోల హైడ్రోపోనిక్ మిశ్రమాన్ని స్వాధీనం చేసుకున్నారు.మొత్తంగా సుమారు రూ.12 కోట్ల (ఐఎంవీ) విలువైన 12 కిలోల హైడ్రోపోనిక్ స్వాధీనం చేసుకునా ప్రయాణికుడిని ఎన్ డీపీఎస్ చట్టం1985 నిబంధనల కింద అరెస్టు చేశారు.మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ప్రయాణికుడిని ఎన్ డీపీఎస్ చట్టం 1985 నిబంధనల కింద అరెస్టు చేశారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో

## ఘనంగా బతుకమ్మ సంబరాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస్ నగర్ లో గల ఎస్వీఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో బతుకమ్మ, దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. దీనిలో



భాగంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో పాఠశాలకు రావడం జరిగింది. వివిధ రకాల పూలతో




బతుకమ్మలను అలంకరించుకొని తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కిషోర్, కొండ శ్రీధర్ రావు, ఉమా కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగకు చాలా ప్రాముఖ్యం ఉందని,ఈ కాలంలో దొరికే వివిధ



రకాల పూలను వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లుతూ,అందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దీనికి ప్రతీకగా చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని, దానికి అనుగుణంగా రావణవధ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు చేసిన నృత్య ప్రదర్శనలను అందర్నీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి ఉపశమనం

### ఎంపీ చొరవతో సమకూరిన ఆధునిక వైద్య పరికరాలు




ఏలూరు, నేటి శుభోదయ ::: అర కొర సౌకర్యాలు, వైద్య పరికరాల కొరతతో ఇబ్బంది పడుతున్న ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కొంత స్వాంతన చేకూరనుంది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో



రూ. కోటి విలువైన వైద్య పరికరాలు సమకూరాయి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద గెయిల్ ఇండియా ద్వారా కోటి రూపాయల విలువైన వైద్య పరికరాలు అందాయి. ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన



అనస్థీషియా వర్క్ స్టేషన్ పరికరాలు, కార్డియోటోకోగ్రఫీ మెషిన్లు, కంప్యూటెడ్ రేడియోగ్రఫీ సిస్టమ్ (ఎక్స్‌రే క్యాసెట్ రీడర్), హెమటాలజీ అనలైజర్ (ఓపెన్ లూప్), హెమటాలజీ అనలైజర్ (ఓపెన్ లూప్), ఐసిఈ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు కోరుతూ ఈ ఏడాది మార్చిలో గెయిల్ ఇండియా కు ఆసుపత్రి



సూపరింటెండెంట్ పేరుతో లేఖ రాశారు. సీఎస్ఆర్ కింద నిధులు కేటాయించి ఈ వైద్య పరికరాలు



ఏర్పాటు చేయాల్సిందిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరడంతో గెయిల్ ఇండియా



సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించింది. తాజాగా శుక్రవారం రాత్రి వైద్య పరికరాలు ఆసుపత్రికి చేరాయి. వాటిని కొద్దిరోజుల్లోనే రోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆసుపత్రి వర్గాలు తెలియచేశాయి. దీనిపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఆసుపత్రి అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని, భవిష్యత్తులో మరిన్ని వసతుల కల్పనకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

## 'త్రాగునీటి సరఫరాలో ఎక్కడా ఫిర్యాదులు రాకూడదు..'

### ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టండి..

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

### టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారుల సమీక్ష సమావేశంలో పలు సూచనలు..



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి( ఏ.కె.): అన్నీ వర్గాల ప్రజల్లో సంతృప్తి ఉండేలా.. ప్రాధాన్యత క్రమంలో నగరంలో అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్



ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాధిపతులతో శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత నగరంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై ఆరా తీశారు. మొదటి దశలో చేపట్టిన 15 రహదారుల విస్తరణ పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులపై డివిజన్ల వారీగా సమీక్షించారు. వర్షాల కారణంగా ముంపునకు గురవుతున్న ప్రాంతాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు వీధులలో నీరు నిలిచిపోకుండా సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడా ఫిర్యాదులు రాకూడదని.. కనుక నీటిని ప్రతీరోజు పరీక్షించాలన్నారు. మురుగు కాలువల్లో ఎక్కడైనా తాగునీటి పైపులైన్లు ఉన్నట్లయితే తక్షణమే మార్చాలన్నారు. అలాగే జంక్షన్ ల అభివృద్ధి పనులను టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో ప్రజలకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. సమావేశంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, ఈఈలు మాధవి, మదర్సా అలీ, అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుండే బతుకమ్మ సంబరాలు

### ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలు

### పుడమి మురిసే పూల జాతర

### బతుకమ్మ పండగ

## పూల జాతరకు వేళాయే

వైరా.సెప్టెంబర్ 20 నేటి శుభోదయ : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులంతా సంబరంగా జరుపుకునే వేడుక రానే వచ్చింది.





ఎంగిలి పువ్వు బతుకమ్మ తో మొదలయ్యే ఈ పండుగ జాతర మొదలైంది.బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతి వారసత్వాన్ని ప్రపంచాన్ని చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ లోగిళ్ళ లోకి వచ్చింది.ఇదో పూల పండుగ ప్రకృతిని పూజించే పండుగ తొమ్మిది రోజులు పాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ .తొమ్మిది రోజులు పాటు సాగే పూల ఉత్సవం బతుకమ్మ భాద్రపద అమావాస్యనాడు ఎంగిలి పువ్వు బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిది రోజులు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి.ఈ తొమ్మిది రోజులు పాటు మహిళలు చేసి హడావుడి అంతా ఇంతా కాదు ప్రకృతి లభించే ప్రతి పువ్వు ఏదీ కోరి తెచ్చి రంగురంగులతో పూల బతుకమ్మలను పేర్చి నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలాడుతారు ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వంత పాడుతారు. ఎంగిలిపువ్వు బతుకమ్మతో ముగుస్తాయి పితృ అమావాస్య రోజు పెద్దలను పూజించుకుంటూ అదే సమయంలో బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారు.

### బతుకమ్మ పూలకు ప్రత్యేకత లెన్నో

బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే పూలకు కూడా ఒక విశేషం ఉంది ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలుగా పేర్చడం కోసం ఉపయోగిస్తారు. తంగేడు గునుగ బంతి చామంతి కట్ల సంపెంగ రుద్రాక్ష పోక బంతి మల్లె మందారం మరువం పారిజాతం కమలం తామర గన్నేరు గుమ్మడి గులాబీ





పట్టుకుచ్చుల పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి సంబరాలు జరుపుకుంటారు.బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు చక్కగా ముస్తాబై అత్యంత భక్తిశ్రద్ధలతో తయారుచేసిన బతుకమ్మలను తీసుకొని ఆలయాల్లో వీధుల్లో అందరూ గుంపుగా కూడి సంబరాలు జరుపుకుంటారు. చిన్న పెద్ద ముసలాముతక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ సంబరాల్లో పాలుపంచుకుంటారు తెలంగాణ సంస్కృతిని తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటారు.

### తొమ్మిది రోజులు బతుకమ్మ వేడుకలకు నైవేద్యాలు

ఎంగిలి పువ్వు బతుకమ్మ గా మొదటి రోజు ఉదయం అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి పూజిస్తారు అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు బియ్యం పిండి నూకలు కలిపి ప్రసాదం తయారు చేస్తారు. రెండవ రోజు ఆశ్వీజ శుద్ధ పాడ్యమినాడు అటుకులు పప్పు బెల్లంతో నైవేద్యం తయారుచేసి గౌరీదేవికి సమర్పిస్తారు అమ్మవారికి నివేదిస్తారు మూడవరోజు ముద్దపప్పు బతకముతో మహిళలు



సంబరాలు చేసుకుంటారు ముద్దపప్పు పాలు బెల్లంతో నైవేద్యం తయారు చేసి గౌరీదేవి కి సమర్పిస్తారు. నాలుగో రోజు నాన బియ్యంతో బతుకమ్మను జరుపుకుంటారు నానబెట్టిన బియ్యం పాలు కలిపి నైవేద్యం తయారుచేసి అమ్మవారికి నివేదించి వేడుక చేసుకుంటారు. ఐదో రోజు అట్ల బతుకమ్మ జరుపుకుంటారు ఈరోజు అమ్మవారికి అట్లను దోశలను పెట్టి పూజిస్తారు ఆరో రోజు బతుకమ్మను జరుపుకుంటారు ఆరోజు అలిగిన బతుకమ్మ తీరుతూ సంబరాలకు దూరంగా ఉంటారు. మళ్లీ ఏడవ రోజు వేపకాయల బతుకమ్మతో వేడుక చేసుకుంటారు వేప పండ్ల బియ్యపు పిండిని చుట్టి వాటిని బాగా వేయించి వాటిని నైవేద్యంగా సమర్పిస్తారు ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మతో సంబరాలు జరుపుకుంటారు వెన్న నువ్వులు బెల్లం కలిపి నైవేద్యంగా తయారుచేసి అమ్మవారికి నివేదిస్తారు. తొమ్మిదో రోజు చివరగా అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మతో జరుపుకుంటారు ఆశ్వీజ శుద్ధ దశమి అంటే దుర్గాష్టమి నాడు ఐదు రకాల నైవిద్యాలతో సద్దుల బతుకమ్మను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటారు. సద్దుల బతుకమ్మ రోజు అమ్మవారికి నైవేద్యంగా పెరుగన్నం చింతపండు పులిహోర నిమ్మకాయ అన్నం కొబ్బరి అన్నం నువ్వుల అన్నం తయారు చేసి అమ్మవారికి





సమర్పిస్తారు.ఈ తొమ్మిది రోజుల అమ్మవారికి నైవేద్యం పెట్టి వాటిలో రకరకాల తృణధాన్యాలు ఉపయోగిస్తారు.

బతుకమ్మను పేర్చే విధానం మహిళల ఆట నిమజ్జనం

రాగు పళ్లెంలో తంగిడాకు లు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ అందంగా బతుకమ్మను పేరుస్తారుముఖ్యంగా బతుకమ్మను పే ర్చడానికి తంగేడు గునుగు కలువపూలను ఎక్కువగా ఉపయోగిస్తారు. పువ్వులతో చక్కగా బతుకమ్మను త్రికోణ ఆకారంలో పేర్చి దానిపై పసుపు తో గౌరమ్మను తయారు చేసి పెడతారు. ఇలా తయారుచేసిన బతుకమ్మను వైభవంగా పూజిస్తారు సాయంత్రం సమయంలో అందరూ బతుకమ్మలను తీసుకొని ఒకచోట ఆడి పాడి ఆపై బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు అమ్మవారికి నైవేద్యంగా పెట్టిన ప్రసాదాలను మహిళలు ఒకరికొకరు పంచుకుంటారు. ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ పళ్లెంలో తెచ్చిన నీళ్లతో వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు ఈ ఊరు ఆ ఊరు అనే తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబురాన్ని తాకుతాయి.మహిళలు పట్టు చీరలు కట్టుకొని పుత్తడి బొమ్మ లా ముస్తాబయి సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు.

### ఆచారాలు సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ పాట

ఆచారాలు సాంప్రదాయాలు పద్ధతులు తెలిపేలా బతుకమ్మ పాటలు పాడుతారు బతుకమ్మ పాటల్లో పురాణ ఇతిహాస కథలు మొదలుకొని తెలంగాణ వీరు ల కథలు జానపద ఇతివృత్తాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా బతుకమ్మ పాటలు తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడే పాటలు మొదలుకొని ఒక్కేసి పోవేసి చందమామ ఒక్క జాములాయే చందమామ అంటూ ఆటపాటలతో మహిళలు నోటి నుండి జాలువారతాయి ఇంత చక్కని అందరూ సమిష్టిగా జరుపుకుని అందమైన అద్భుతమైన పండుగ ఒకటే అని చెప్పటం తెలంగాణకే గర్వ కారణం

## శ్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేసేవరకు సిపిఐ(ఎం) పోరాడుతుంది

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.




వైరా.సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ శ్మశాన వాటికకు రహదారి లేక పేద ప్రజలు నరకం అనుభవిస్తున్నారని, పేద కుటుంబంలో మరణం సంభవిస్తే బంధువులు చందాలు వేసుకొని దహన సంస్కారాలు చేయాల్సిన దుస్థితిలో హనుమాన్ బజార్ పేద ప్రజలు బ్రతుకుతున్నారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం సిపిఐ(ఎం) వైరా శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ బజార్ స్మశాన వాటికకు బౌండరీలు ఏర్పాటు చేసి శాశ్వతంగా రహదారి నిర్మించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రజలు వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ గురులింగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ హనుమాన్ బజార్ స్మశాన వాటికకు రహదారి లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎవరికైనా మరణిస్తే స్మశాన వాటికకు వెళ్ళటానికి రహదారి లేక ముండ్ల కంప చెట్లను తొలగించడానికి జేసీబీ వాడాల్సి వస్తుందని, పేద కుటుంబంలో మరణం సంభవిస్తే చందాలు వేసుకొని దహన సంస్కారాలు చేయాల్సిన దుస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.



రాత్రిపూట మరణం సంభవిస్తే దహనం చేయడానికి మోకాళ్ళ లోతు బురద, ముళ్ళ కంపతో కుటుంబ సభ్యులు నరకం చూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల కష్టాలు పాలకులకు పెట్టడం లేదని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని కబ్జాదారులు పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పాలకులు, అధికారులు కబ్జాదారుల కొమ్ముకాస్తున్నారని, రెవిన్యూ అధికారులు గతంలోనే సర్వే చేసి బౌండరీలు ఏర్పాటు చేసినా మున్సిపాలిటీ అదికారులు శాశ్వతంగా హద్దులు నిర్ణయించి రహదారి ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే మున్సిపాలిటీ అధికారులు స్పందించి స్మశాన వాటికకు హద్దులు నిర్ణయించి శాశ్వత రహదారి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హనుమాన్ బజార్ స్మశాన వాటిక సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పోరాడుతుందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కమీషనర్ గురులింగం స్పందిస్తూ శ్మశాన వాటికను సందర్శించి సమస్యను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, బాజోజు రమణ, వైరా శాఖ కార్యదర్శి ఓర్సు సీతారాములుమాడపాటి వెంకటేశ్వరరావు, అమరనేని కృష్ణ నుకల వేంకటేశ్వరరావువల్లేపు కొండలు,దేవళ్ళ క్రిష్ణవల్లేపు రాము దుగ్గిరాల సామేలు, దుగ్గిరాల జాకోబ్, దుగ్గిరాల బాలస్వామి బత్తుల ప్రమీలభూక్యా విజయ, మాడపాటి సుజాత, దేవళ్ళ మంగ, మాడపాటి రామారావు, దండిగిరి వెంకటేష్, వేముల గోపి, ఉప్పు రాజేశ్వరి, వేముల భూలక్ష్మీ, సైదమ్మ, భైరవ వెంకటేశ్వర్లు, కిన్నెర మోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

### ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత



వైరా. సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా ప్రజలందరికీ ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత శుభాకాంక్షలు తెలిపారు పుట్టింటికి చేరిన ఆడబిడ్డలు తీరొక్క పూలతో బతకమని పేర్చి ఆడుతూ పాడుతూ ఆనంద ఉత్సవాలు నడుమ జరిగి బతుకమ్మ వేడుకలు పల్లెల్లో పట్టణాల్లో ప్రత్యేకత ను చాటుతాయని అన్నారు.ప్రకృతిని ఆరాధిస్తూ తొమ్మిది రోజులు పాటు సాగే ఉత్సవాలు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సాంస్కృతిక సంబరం గొప్పగా వెల్లివిరుస్తుందని తెలిపారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి పెద్ద పీట వేసింది అన్నారు. దాదాపు 350 కోట్ల రూపాయల ఖర్చుతో కోటి మంది ఆడబిడ్డలకు ఆనాడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తయారుచేయించిన కోటి చీరలను బతుకమ్మ కానుకగా అందించి ఆడబిడ్డలను గౌరవించుకున్నామని అన్నారు. ప్రజల జీవనంలో భాగమైన బతుకమ్మ కండంతరాలుగా విస్తరించి తెలంగాణ సంస్కృతిని విశ్వయాప్తం చేసిందన్నారు. వైరా శిరిడి సాయిబాబా మందిరంలో బతుకమ్మ పండుగను జరుపుకునేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ఈరోజు నుండి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆమె పేర్కొన్నారు .ప్రజలను సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో దీవించాలని ప్రకృతి దేవత బతుకమ్మను ప్రార్థించారు.

## ప్రభుత్వం స్పందించాలి, సమ్మెను విరమింప చేయాలి

### -.భూక్యా వీరభద్రం



వైరా.సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, దినసరి కార్మికులు గత పది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మరియు గిరిజన సంక్షేమ శాఖ ఇప్పటికీ స్పందించకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు.గిరిజన సంక్షేమ శాఖ వెంటనే చర్చలు జరిపి కార్మికుల డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం అమలు చేయకపోగా, ఇప్పటికే ఇస్తున్న వేతనాలను తగ్గించి శ్రమదోపిడీకి పాల్పడటం అమానవీయమని విమర్శించారు.కాంట్రాక్ట్ కార్మికులు, దినసరి కార్మికులుగా పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు, సమ్మె చేస్తున్న కార్మికులకు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ప్రభుత్వం సమ్మె పట్ల తక్షణమే స్పందించకపోతే వైరా నియోజకవర్గంలోని కారేపల్లి, ఏన్కూరు, కొణిజర్ల, కామేపల్లి మండలాలతో పాటు మొత్తం జిల్లావ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలో, గిరిజన హాస్టల్ వద్ద జరుగుతున్న సమ్మె శిబిరాలను సందర్శించి కార్మికులను సమీకరించి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని హెచ్చరించారు అధికార పార్టీకి చెందిన గిరిజన ఎమ్మెల్యేలు కూడా వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

## మహేశ్వరం మండలంలో వృద్ధులు వితంతువులు-వికలాంగుల నిరసన





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ముందు ఈరోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు,వితంతువులు,వికలాంగులు నిరసన తెలిపారు.గ్రామ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రావుగల బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ హాజరయ్యారు.అనంతరం మాట్లాడుతూ:-కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వికలాంగులకు రూ.6,000,ఇతర ఆసరా పెన్షన్లు రూ.4,000,తీవ్ర వికలాంగులకు రూ.15,000 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించడంతో పాటు కొత్త దరఖాస్తుదారులందరికీ దరఖాస్తు తేదీ నుండి పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో వృద్ధులు,వితంతువులు,వికలాంగుల శక్తి ఏంటో త్వరలోనే చూపిస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమం కల్వకోల్,గట్టుపల్లి,నాగారం,దుబ్బచర్ల, ఆకన్‌పల్లి,మంచన్పల్లి, నాగిరెడ్డిపల్లి,సుభాన్‌పూర్, పెండ్యాల,రావిరాల,గంగారం,తుమ్మలూరు తదితర గ్రామాలలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ,ఎంఎస్పీ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి అర్జున్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ మాదిగ,గూడెం రాములు మాదిగ,ఆశపల్లి శంకరయ్య మాదిగ,కొండని మహేందర్ మాదిగ తదితరులు.భారీ ఎత్తున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.





## బిజెపి కడారి బాబు కన్నుమూత నివాళులర్పించిన శ్రీరాములు యాదవ్

### తుమ్మలూరు గ్రామ వాసి, బిజెపి నాయకుడు కడారి బాబు కన్నుమూత పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అందెల శ్రీరాములు.



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:): రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల తుమ్మలూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సోదరుడు శ్రీ కడారి బాబు స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన బాబు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షుడు యాదిష్,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి టాలెంట్ స్కూల్ మరియు వాణి విద్యాలయ పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 20.: సత్తుపల్లి ఈ కార్యక్రమం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచనలు మేరకు టౌన్ బిజెపి ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్ ఆధ్వర్యంలో విజయవంతం జరిగింది. జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాసరావు పవన్ కార్యదర్శి కార్తీక్ యాదవ్ కొర్లపాటి సాయి వర్ధన్ యాదవ్ బండి మెరుగు శేషగిరిరావు తదితర నాయకులు పాల్గొన్నారు విద్యార్థులను అభినందించారు విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి దేశభక్తి స్ఫూర్తిని నింపేలా ఈ సేవ పక్వాడ పోటీలు నిలిచాయి.





## నరేంద్ర మోదీ 75వ జన్మదిన సందర్భంగా..

# సేవ పక్వాడ్ కార్యక్రమం

### మహేశ్వరం బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరం

### - మోదీ జన్మదినం పురస్కరించుకుని సేవా పక్వాడలో భాగంగా నిర్వహణ





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమాన్ని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో సంగం బ్లడ్ బ్యాంక్ సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ప్రధాన అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.శ్రీరాములు మాట్లాడుతూ,సేవా భావనతో రక్తదానం చేయడం ఒక గొప్ప పని అని,మోదీ జన్మదినాన్ని సామాజిక సేవలతో జరుపుకోవడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమని తెలిపారు.రక్తదాన ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని,యువత ఈ తరహా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు,కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, బిజెపి నాయకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## వైరా నియోజక వర్గ బి ఎల్ ఓ ల సమావేశం



వైరా.సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: ఖమ్మం జిల్లా కలెక్టర్, జడ్ పి సి ఈ ఓ ల ఆదేశం ప్రకారం శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ హాల్ లో నియోజక వర్గ బి ఎల్ ఓ,ఆర్ పి ఎస్, జి పి ఓ ల సమావేశం నిర్వహించినట్లు వైరా తాసీల్దార్ కె వి శ్రీనివాసరావు తెలిపారు. సమావేశానికి నియోజక వర్గ ప్రత్యేకాధికారి డి ఎల్ పి ఓ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ గురులింగం,ఎంపిడిఓ సక్రియా, ఎంపీఓ రాజేశ్వరి, తదితరులు హాజరై ఓటర్ లిస్టుల పై సమగ్ర పరిశీలన విషయమై ఉన్నతాధికారుల ఆదేశాలను బి ఎల్ ఓ లకు వివరించారు. 2002 నుండి నేటి వరకు నియోజక వర్గం లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు? మరణించిన వారు కాక,ఓటర్లిస్టు లో ఇప్పుడు లేనివారు ఎటు వెళ్లారు? ఎక్కడ ఉంటున్నారు? వివరాలు సేకరించాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ సమావేశానికి నియోజకవర్గస్థాయి అధికారులు పాల్గొన్నారు



## వైరా మండలం కు తక్షణమే 500 మెట్రిక్ టన్నుల యూరియా అందించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



వైరా. సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: ఇరవై వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేసిన వైరా మండలం కు కేవలం 60 టన్నులు యూరియా అధికారులు కేటాయింపులు చేస్తే వరి పంట పై తీవ్ర ప్రభావం చూపుతుంది అని వైరా మండలం కు తక్షణమే 500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరా మండలం లో వరి సాగు నాట్లు కాకుండా అధిక విస్తీర్ణంలో వెదజల్లే పద్ధతి రైతులు అనుసరించడం వల్ల ఏకకాలంలో యూరియా డిమాండ్ పెరిగింది అని అన్నారు, వరి సాగు విస్తీర్ణం దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా పెంచాలి అని అన్నారు. వరి పంట చివరి దశలో యూరియా వాడకం అవసరం ఉందని జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి యూరియా సకాలంలో అందించాలి అని కోరారు, మండల వ్యవసాయ అధికారులు, సోసైటి అధికారులు ముందస్తు గా వైరా లో యూరియా సరఫరా కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేయడం వల్ల భారీ క్యూలైన్లలో రైతులు నిలబడటం లేదని అంతమాత్రాన యూరియా కొరత ఎక్కువ లేదని సరఫరా తక్కువ చేయకుండా సాగు విస్తీర్ణం మేరకు యూరియా సరఫరా పెంచాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు గొల్లపూడి హరినాథ్, కామినేని రవి, ఎస్ కె సైదులు , అమరేంద్ర, బండి గోపాలకృష్ణ, శ్రీనివాసరావు , సామినేని గోవిందరావు, సందీప్,తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స మల్లికార్జున్

### రిపోర్టర్ మల్లికార్జున్ ను పరమార్శించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



షాద్ నగర్,సెప్టెంబర్20(నేటి శుభోదయ): స్థానిక రిపోర్టర్ మల్లికార్జున్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రిపోర్టర్ మల్లికార్జున్ ను పట్టణ స్థానిక నాయకులతో కలిసి ఆసుపత్రిలో పరమార్శించారు.ఈ సందర్భంగా ప్రయాణ సమయల్లో జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను గమనిస్తూ ప్రయాణం చేయాలని మనోధైర్యం కల్పించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్స్ మాధురి నందకిషోర్,ఈశ్వర్ రాజు,జూపల్లి కౌశల్య శంకర్,పిల్లి శారద శేఖర్,బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,బిక్షపతి,పల్లె రఘునాథ్ రెడ్డి,భూపాల్ రెడ్డి,శేరి శ్రీనివాస్ రెడ్డి,జయంత్ రెడ్డి తదితరులు ప్రమార్శించారు.

## తిరుపతి-రాజమండ్రి మధ్య కొత్త విమాన సర్వీసు..!!

### గోదావరి జిల్లా వాసుల చిరకాల స్వప్నం నెరవేరుతున్న వేళ..





రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె.): ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని రాజమండ్రి మరియు భారత ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య ప్రయాణ దూరం మరింత సంక్షిప్తమయ్యిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అల్లయన్స్ ఎయిర్ సంస్థ ఈ అక్టోబర్ 1న తొలి విమానంతో ఈ మార్గంలో సేవలను ప్రారంభించనుందని, షెడ్యూల్ ఇప్పటికే విడుదలయిందని వెల్లడించారు. ఏటీఆర్ 72 విమానం ఉదయం 09:25 గంటలకు తిరుపతి నుండి రాజమండ్రి చేరుకుని, తిరుగు ప్రయాణం ఉదయం 10:15 గంటలకు ప్రారంభమవుతుంది. అక్టోబర్ 2 నుండి ప్రతి వారం మంగళవారం, గురువారం, శనివారం ఈ సేవలు కొనసాగుతాయి. కొత్త సమయాల ప్రకారం ఉదయం 09:25కి తిరుపతి నుండి బయల్దేరి, ఉదయం 09:50కి తిరుగు ప్రయాణం మొదలవుతుంది. ఈ కొత్త ఎయిర్ కనెక్టివిటీ ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించడంతో పాటు, శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వెళ్లే భక్తులకు సహాయపడనుంది. మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నట్లు, ఈ సర్వీసు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు “కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్” ఆలోచనకు అనుగుణంగా ఏర్పాటు చేయబడింది. సేవ ప్రారంభం పట్ల అల్లయన్స్ ఎయిర్ కు రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. తాజా సర్వీసు ప్రారంభం పట్ల రాజమండ్రి, తిరుపతి వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## తిరుమలాయపాలెం... పిండిప్రోలు పాఠశాలలో

### పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ

### ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ... మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్





తిరుమలాయపాలెం సెప్టెంబర్ 20 ( నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థులకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్లు సాక్సులు. పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి. తల్లిదండ్రులైన రాఘవరెడ్డి, స్వరాజ్యం, జ్ఞాపకార్థంగా తన సొంత ఖర్చుతో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ యొక్క కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి కి విద్యార్థులు అంటే మక్కువతో ఉచితంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ పాఠశాలలు. మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు సైకల పంపిణీ బూట్లు సాక్సులు పంపిణీలు. జరుగుతున్నాయని ఈ ట్రస్టు ద్వారా ముందు రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు జరగనున్నాయని అన్నారు. అనంతరం వారి చేతుల మీదగా గ్రామ కాంగ్రెస్ నాయకులతో విద్యార్థులకు బూట్లు సాక్సులు. పంపిణీ చేశారు. అక్కడ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కొప్పుల అశోక్ ఎంపీపీ బోడ మంగీలాల్ మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్ కోఆప్షన్స్ షేక్ సైఫుద్దీన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య మాజీ కాంగ్రెస్ ఉపసర్పంచ్ రాయిండ్ల వెంకన్న జాల కిరణ్ షేక్ సలీం రావూరి యాకోబ్రావ్ కే వెంకటేశ్వర్లు ఉండేటి ప్రకాష్ టీ ఆజరయ్య ఎం నాగరాజు బి వాసు వి శ్రీను ఆర్ సాయి కృష్ణ ఎడ్మిన్ . షేక్ రషీద్ నజీర్ గోకినపల్లి మహేష్ షేక్ యాకోబ్ పాషా అల్లమల్ల గోపి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత విజయలక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.



## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





నేరెడ్ మెట్, సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ): మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మహిళా సాధికారిత, సాంస్కృతిక విభాగాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ, “బతుకమ్మ పూల పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక. ఈ పండుగ మహిళల ఐక్యతకు, ఆనందానికి, ఆత్మీయతకు ప్రతీక. విద్యార్థులు ఇలాంటి సంప్రదాయ వేడుకల ద్వారా సాంస్కృతిక విలువలను ఆచరిస్తారు” అన్నారు. కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో విద్యార్థినులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా అలంకరించి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. పాటలు పాడుతూ బతుకమ్మలు ఆడిన విద్యార్థులు, సిబ్బంది కళాశాల వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కళాశాల తరపున పాల్గొన్న వారికి పులిహోర ప్రసాదం పంచారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అందరూ చురుకుగా పాల్గొని బతుకమ్మ పండుగను సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరిపారు.

## 21వ డివిజన్: టాక్సులు కడుతున్నా అభివృద్ధి పనులు గాలిలో!



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు క్రమం తప్పకుండా టాక్సులు కట్టుతున్నప్పటికీ,గతంలో ఆమోదించిన అనేక అభివృద్ధి పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. పెండింగ్ అభివృద్ధి పనులు:03/07/2023 - భీష్మ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ (డోమ్ ఆడిటోరియం) -రూ15,00,000/- 12/12/2022 - భీష్మ నగర్ కాలనీలో చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి - రూ8,00,000/- గండారెడ్డి నగర్ కాలనీ - ఓపెన్ జిమ్ రూ15,00,000/- 13/05/2023 - భీష్మ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ఎలక్ట్రిఫికేషన్ ?రూ10,00,000/-కొన్ని పనులకి టెండర్లు ఇప్పటికే పూర్తి అయినప్పటికీ, పనులు ప్రారంభం కాలేదు. మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ ఆవేదన:21వ డివిజన్ ప్రజలపై ఎందుకు చిన్న చూపు చూపుతున్నారు? మా ప్రజలు టాక్సులు కట్టడం లేదా? గతంలో ఆమోదం పొందిన పనులు ఇంకా పెండింగ్‌లో ఉండటం ప్రజలతో జరిగిన పెద్ద అన్యాయం.వెంటనే పనులు ప్రారంభించకపోతే, ప్రజలందరితో కలిసి కార్పొరేషన్ కార్యాలయం ముందు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుంది అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాలగూడం రామకృష్ణారెడ్డి,బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్,సతీష్ నందా తదితరులు పాల్గొన్నారు

## యస్.బి.ఐ.టి. లో ముగిసిన 5 రోజుల పవర్ బి.ఐ. వర్క్ షాప్





ఖమ్మం, నేటి శుభోదయ ::: కంప్యూటర్, అనుబంధ రంగాలు పూర్తిగా డేటా పైనే ఆధారపడి ఉన్నాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. పారిశ్రామిక అనుభవం కలిగిన నిపుణులు సి.హెచ్. కిరణ్ కుమార్‌పర్యవేక్షణలో గత ఐదు రోజులుగా నిర్వహించబడిన పవర్ బి.ఐ. వర్క్ షాప్ విద్యార్థులకు తమ నైపుణ్యాలను పెంచుకోవటానికి ఎంతో ఉపయోగపడిందని ముగింపు కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. తమ కళాశాలలోని ద్వితీయ, తృతీయ సంవత్సర సి. ఎస్.ఈ. (డేటా సైన్స్) విద్యార్థులనుద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు డేటా క్లీనింగ్, ఈ.టి.ఎల్, రిపోర్ట్ జనరేషన్ వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు.



మైక్రోసాఫ్ట్ సంస్థ వారి సాఫ్ట్ వేర్ అయిన పవర్ బి.ఐ. నైపుణ్యం ద్వారా డేటా ఎనలిస్ట్, డేటా సైంటిస్ట్, డేటా ఇంజనీర్ వంటి వివిధ హోదాలలో ఉద్యోగాలు పొందగలరని, విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. గార్ట్నర్ నివేదిక సంస్థ ద్వారా గత 15 సంవత్సరాలుగా మొదటి స్థానంలో నిలిచిన పవర్ బి.ఐ. తన ప్రాముఖ్యతను చాటుకుందని కంప్యూటర్, ఇంటర్ నెట్ వినియోగదారులు పెరిగేకొద్దీ డేటా పెరుగుతుందని కావున డేటా సైన్స్ విద్యార్థులకు రానున్న రోజులలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు పవర్ బి.ఐ. తో పాటుగా ఎస్ క్యుఎల్, ఎక్సెల్ పై కుడా నైపుణ్యం సాధించాలని తద్వారా డేటా అనాలసిస్, అనలటిక్స్ సులభతరం అవుతుందని సూచించారు. తదనంతర కార్యక్రమంలో ట్రైనర్ సి. హెచ్. కిరణ్ కుమార్ ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ సి.హెచ్. కిరణ్ కుమార్ కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## "అప్రమత్తమే ఆస్తి రక్షణకు కవచం"

### రాచకొండ సి పి సుధీర్ బాబు





నేరెడ్ మెట్, రాచకొండ కమిషనరేట్, సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ): రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దొంగతనాలు, దోపిడీలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ సూచించారు. నేరడ్మెట్‌లోని సీపీ కార్యాలయంలో గేటెడ్ కమ్యూనిటీ, విల్లా అసోసియేషన్ ప్రతినిధులతో శనివారం ఆయన ప్రత్యేక భద్రతా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, కొత్త వ్యక్తులపై అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, స్విగ్గీ, జొమాటో వంటి డెలివరీ సిబ్బంది విషయంలోనూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరం జరిగినట్లు సమాచారం అందిన ఆరు నిమిషాల్లోనే పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుంటారని హామీ ఇచ్చారు. సీపీ సుధీర్ బాబు భద్రతా చర్యల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఇంటిలోనూ హై డెఫినిషన్ సీసీటీవీ కెమెరాలను లోపల, బయట, గేటు వద్ద, రహదారి వైపు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. వీటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేయడం వల్ల నేరాలను అదుపులో ఉంచవచ్చని చెప్పారు. అలాగే అలారం సిస్టమ్స్ తప్పనిసరి అని, తలుపులు, కిటికీలకు బలమైన గ్రిల్స్, లాక్‌లు అమర్చుకోవాలని సూచించారు. ఇంటి చుట్టూ చీకటి ప్రదేశాలు



లేకుండా సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, మోషన్ సెన్సార్ లైటింగ్ వాడితే మరింత భద్రత లభిస్తుందని పేర్కొన్నారు. పొరుగువారితో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలపై వెంటనే సమాచారం అందించడం సులభమవుతుందని తెలిపారు. ప్రొఫెషనల్ సెక్యూరిటీ గార్డుల నియామకం అవసరమైతే తప్పనిసరి చేయాలని, సెలవులకు వెళ్ళే విషయాన్ని లేదా ఇంట్లో లేని సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయకూడదని ఆయన హెచ్చరించారు. ఈ చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా దొంగతనాలు, దోపిడీలను సమర్థవంతంగా అరికట్టవచ్చని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ, ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, ఎస్బీ డీసీపీ జి. నరసింహ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడమే లక్ష్యం..

### రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు..

### 2,000 వేలు మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ



గోకవరం నేటి శుభోదయ: హిందూ ధర్మ పరిరక్షణ, మహిళామూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురాడమే లక్ష్యమని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. మార్చి నెల గోకవరంలో జరిగిన గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మహిళలకు లక్కీ డ్రా నిర్వహించి, గెలుపొందిన విజేతలకు పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టి, 600 మందికి పట్టు చీరలు ఉచితంగా పంపిణీ చేసారు. ఆ రోజు లక్కీ డ్రాలో గెలుపొందిన వారికే కాకుండా పేర్లు నమోదు చేసుకుని లక్కీ డ్రాలో పట్టుచీర వస్తుందని, ఆశతో అర్ధరాత్రి వరకు పడి గాపులు కాస్తూ వేచి ఉన్న మహిళల కష్టాన్ని గుర్తించిన, కంబాల శ్రీనివాసరావు పేర్లు నమోదు చేసుకున్న మహిళలందరికీ కూడా పట్టు చీరలు త్వరలోనే పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా కంబాల కానుక వనితల వేడుక అనే కార్యక్రమం ద్వారా శనివారం స్థానిక సూర్య ఫంక్షన్ హాల్ లో 2,000 వేలు మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు పట్టు చీరలను ఉచితంగా పంపిణీ





చేశారు. తొలిత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం పట్టు చీరలు, బంగారు రూపులు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. ప్రతి మహిళకు పట్టుచీర అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు 8,000 వేలు పట్టు చీరలు పంపిణీ చేశామన్నారు. కొంతమంది స్వార్థ పరులు రాజకీయల పేరిట మతాలను వేరు చేస్తే, నేను కుల మతాలకు అతీతంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి మతాలను కలుపుతున్నానన్నారు. చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి, మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మన భారతదేశం విశ్వగురువు అని, మనమందరం కలిసికట్టుగా జీవించాలన్నారు. గోకవరం ఖ్యాతిని పెంచడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, నాగ రమేష్, వీరాంజలి, రాయపాటి సత్యనారాయణ, అచ్చారావు, జాజుల నరసింహమూర్తి, పలకం శెట్టి శ్రీను, దోసపాటి సుబ్బారావు, చిన్న సుబ్బారావు, మండే గౌతమ్, అంబటి శ్రీను, మళ్ల ఆదిశేషు, పోతుల బుల్లబ్బాయి, మందపాటి సతీష్, కాకర దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారుల పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు

### జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించిన సీఎస్




ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ రహదారుల నిర్మాణాలు అయ్యేలా పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సిఎస్, జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు



కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 ఆరు



లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్ - డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ - మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎస్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సి.ఎస్. కే.రామకృష్ణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పలు జాతీయ రహదారుల నిర్మాణ పనులు భూ సేకరణ ఆలస్యం కావడం వల్ల పురోగతి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. నాగపూర్ విజయవాడ ప్రాంతాలను కలుపుతూ వేసే ఎన్.హెచ్.163జి 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే మన రాష్ట్రంలో 278 కి.మీ. వేయాల్సి ఉంటుందని, దీనికి అవసరమైన 1382 హెక్టార్ల భూ సేకరణకు ఇప్పటి వరకు 1184 హెక్టార్ల భూ బదలాయింపు పూర్తి చేశామని అన్నారు. కోర్టు కేసులలో సకాలంలో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించి స్టే తొలగిపోయేలా చూడాలని అన్నారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ ఉన్న ఆర్బిట్రేషన్ అవార్డు కేసులు పరిశీలించి త్వరగా డిస్పోజ్ చేయాలని అన్నారు. భూ సేకరణ అంశంలో రైతులను ఒప్పించేందుకు స్థానిక మంత్రివర్యులు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేసేందుకు నిధులు అందుబాటులో ఉన్నాయని, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జాతీయ రహదారుల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని సీఎస్ ఆదేశించారు. భూసేకరణ అంశంలో ఉండే చిన్న, చిన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి పనులు త్వరగా జరిగేలా చూడాలని అన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్.హెచ్ 163జి పరిధిలో ఖమ్మం జిల్లాలో కోర్టు స్టే ముగిసినందున 12 కిలో మీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేసి, అక్టోబర్ చివరి నాటికి ఎన్.హెచ్.ఏ. కు భూ బదలాయింపు చేస్తామని అన్నారు. కొదుమూరులో పెండింగ్ ఉన్న 7.39 హెక్టార్ల భూ బదలాయింపు రాబోయే 10 రోజులలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఈఈ యుగేందర్, భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు జంగారెడ్డి కి గ్లోబల్ శాంతి అవార్డు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రానికి చెందిన ఏనుగు జంగారెడ్డికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ శాంతి అవార్డు 2025 ఎంపిక. గత 25 సంవత్సరాలుగా నిరంతరం సమాజసేవ, బలహీన వర్గాల అభివృద్ధి కి సేవలందిస్తూ, ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏనుగు జంగారెడ్డికి రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే గ్లోబల్ పీస్ అవార్డు అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్ ముదిరాజ్ వేదుక పత్రికా ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామం కి చెందిన ఏనుగు జంగారెడ్డి గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీగా, జడ్పిటిసిగా ఎన్నో గ్రామీణ అభివృద్ధి, యువకుల సంక్షేమం, మహిళాభివృద్ధి కొరకై నిరంతరం పాటుపడుతూ ఎన్నో అవార్డులు అందుకున్నారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు,శాంతి,సామర మతసామరస్యం, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ,ఉచిత ఆరోగ్య శిబిరాలు,లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల నుండి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు.

## రణభేరి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

### -యు. టి. ఎఫ్. కూనవరం



కూనవరం: నేటి శుభోదయం:- సెప్టెంబర్ 20: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆర్థిక, విద్యారంగ సమస్యల సాధన కొరకు గుంటూరు లో సెప్టెంబర్ 25వ తేదీన గుంటూరు లో జరిగే భారీ బహిరంగ సభకు సంబందించిన పోస్టర్ ను యు. టి. ఎఫ్. గౌరవ అధ్యక్షులు పి. రాజారావు .ఏ. హెచ్. ఎస్ రేపాక ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం, ప్రపంచం బ్యాంకు సాల్ట్ పథకం పేరుతో 3వ వంతు ప్రైమరీ స్కూల్స్ ఇప్పటికే సింగల్ టీచర్ స్కూల్స్ గా మారిపోయాయి. సంగం హైస్కూల్ సింగల్ సబ్జెక్టు టీచర్ స్కూల్స్ గా తయారయ్యాయి. నాణ్యమైన విద్యనందిస్తామని చెబుతూనే పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేట్ కు తరలి పోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. మరోవైపు ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వనేతల మాటల్లో కనిపించే ప్రేమ చేతల్లో కనిపించడం లేదు. 12వ పి. ఆర్. సి. కమిషనర్ రాజీనామా చేసి 15 నెలలు గడిచిన మరొక రిని నియమించలేదు.

## గద్దెలోని అమ్మవారి దేవీ నవరాత్రులకు ఎమ్మెల్యే నెహ్రూను ఆహ్వానించిన గోకవరం ఆర్యవైశ్య సంఘం



గోకవరం నేటి శుభోదయ.... గోకవరం గ్రామంలో గద్దె లో వెలిసినటువంటి శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు జగ్గంపేట శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం అందించిన గోకవరం ఆర్యవైశ్య కమిటీ పెద్దలు. జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బత్తుల సత్తిబాబు,నూతనంగా ఎన్నికైనటువంటి గోకవరం ఆర్యవైశ్య అధ్యక్షులు, తూర్పు గోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియన్ సెక్రటరీ కంచర్ల ప్రకాష్, ముమ్మిడి వరపు గొల్లబాబు, వాకచర్ల రవి తదితరుల ఆహ్వానం అందించారు.

## మొక్కలు నాటండి కాలుష్యాన్ని పారద్రోలండి

### పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్



అవనిగడ్డ, సెప్టెంబర్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించి ఆక్సిజన్ ను పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ కోరారు. శనివారం పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛతాహి సేవ మరియు స్వర్ణాంధ్ర కార్యక్రమ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద జంగిల్ క్లియరెన్స్ చేసి మొక్కలు నాటడం జరిగిందన్నారు. సర్పంచ్ విజయ్కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క నాటాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. పెరిగిపోతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. గ్రామాన్ని మొక్కలతో తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనిత, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు రెండో వార్డ్ మెంబర్ చెన్ను రమేష్, సచివాలయ ఉద్యోగులు శ్రీజ, సుబ్రమణ్యం, నవ్య, రాంప్రసాద్,అంగన్వాడి టీచర్స్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొణిజర్ల పి.ఎ.సి.ఎస్. చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన

### -నంబూరు. హరికృష్ణప్రసాద్.



తిరువూరు నేటి శుభోదయప్రతినిధి: తిరువూరు నియోజకవర్గం, గుంపలగూడెంమండలం, కొణిజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షుడిగా నంబూరు. హరికృష్ణ ప్రసాద్.ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం కొత్తగా ఎన్నికైన సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరంసొసైటీ చైర్మన్ నంబూరు. హరికృష్ణ ప్రసాద్.కిమంగళగిరి.కృష్ణ.శాలువతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, రైతులు పాల్గొని కొత్తగా బాధ్యతలుచేపట్టిన అధ్యక్షుడు, సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు. హరికృష్ణ ప్రసాద్. మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తన ధ్యేయం, వ్యవసాయానికి అవసరమైన సహకార రుణాలు,ప్రభుత్వ పథకాలు అందించడంలో సంఘం ముందుండి కృషి చేస్తుంది. అని మంగళగిరి డాక్టర్ కృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు

## అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఇసుక వనరులు, ఇతర గనుల వివరాల సర్వే రిపోర్టులు తయారు చేసి అందించాలి

### డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలం వారీగా గ్రామీణ ప్రాంతాల పరిసరాలలో అందుబాటులో ఉన్న ఇసుక వనరులు, ఇతర గనుల వివరాలకు సంబంధించిన సర్వే రిపోర్టులు తయారు చేసి పకడ్బందీగా అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ రవాణా అంశంలో నియంత్రణ సాధించాలని, పత్రికలలో రెగ్యులర్ గా అక్రమ ఇసుక, మట్టి రవాణాపై వార్తలు వస్తున్నాయని, పెద్దగా స్పందన ఉండటం లేదని, దీనిని వెంటనే సవరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక, మట్టి రవాణా కోసం జారీ చేసిన అనుమతులను సమీక్షించుకొని నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూడా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుతుందని, మనం జారీ చేసిన అనుమతులు మేరకే ఇసుక రవాణా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు పెంచాలని అన్నారు. అక్రమాల నియంత్రణకు పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులు రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. ఏ. శ్రీనివాస్, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, టి.జి.ఎం.డి.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దని అధికారులకు ట్రాఫిక్ పోలీసులకు ఆదేశం:ఎమ్మెల్యే



రాజేంద్రనగర్,సెప్టెంబర్20 (నేటి శుభోదయ): అరాంఘర్ చౌరస్తాలో వ్యాపారుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం పర్యటించారు.వ్యాపారులు చాలాకాలంగా అక్కడ వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు.ఇటీవల కాలంలో అధికారులు ట్రాఫిక్ పోలీసులు వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు.చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు ట్రాఫిక్ పోలీసులకు సూచించారు.అయితే వ్యాపారులు కూడా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఫుట్ పాతుల



ఆక్రమించకుండా వెనుక వైపు వ్యాపారాలు నిర్వహించుకోవాలని వారికి సూచించారు.పోలీసులు అధికారులు చేసే సూచనలు పాటించాలని వారికి ఇబ్బందులు కలిగేలా పనులు చేయొద్దని ఎమ్మెల్యే వారికి చెప్పారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వారోత్సవాల్లో లక్ష్మీ నగర్ పార్క్ లో పరిసరాలు శుభ్రం

**– బిజెపి అధ్యక్షులు బాల్ రెడ్డి రవికాంత్ రెడ్డి.**



రాజేంద్ర నగర్,సెప్టెంబర్20 (నేటి శుభోదయ):మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకుంటే అంటువ్యాధులు దరిశిరవని మణికొండ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు బాల్ రెడ్డి రవికాంత్ రెడ్డి తెలిపారు.శనివారం మణికొండ మున్సిపాలిటీలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ బటర్ఫ్లై పార్కులో బిజెపి పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పక్షోత్సవాల సందర్భంగా స్వచ్ఛహీ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటిస్తూ పరిశురాలను పరిశుభ్రంగా ఉంచుకొని,తమ వంతు బాధ్యతగా అందరూ నడుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి రవి కాంత్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ జొన్నాడ లక్ష్మి,సిహెచ్ ఇందిరా,రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సి బీరప్ప,ప్రధాన కార్యదర్శి జి వినోద్,శివరాం రెడ్డి,శంకర్ సింగ్,శ్రీనివాస్,బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మద్దికుంట్ల రామ్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్





తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఏలువారిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మద్దికుంట్ల రాంరెడ్డి ఇటీవల కన్నుమూశారు. వారి దశదిన కార్యక్రమం సందర్భంగా రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి వర్యులు సంభాని చంద్రశేఖర్ అనంతరం రాంరెడ్డి కుమారుడు సురేందర్ రెడ్డి ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్, షేక్ కరీం, ఉపేందర్ ,సుదర్శన్, షేక్ నజీర్ తదితరులు ఉన్నారు. దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోస్ట్ ఉపేందర్ నివాసానికి వెళ్లి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుసు అప్పారావు, ఉన్నం నరేష్, తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం





తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వెదుళ్ల చెరువు గ్రామంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడమైనది ఈ ప్రోగ్రాం యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా మండల ప్రజా పరిషత్ పాఠశాల వెదుళ్ల చెరువు గ్రామంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్ శ్రీనివాసరావు తిరుమలాయపాలెం ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం శీతాకాలంలో గ్రామాలలో తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి తెలియపరిచినారు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ చేత పరిసరాల శుభ్రం చేయడం మరియు బతుకమ్మ ఆటపాటలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్ ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్ టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రాజ్ ప్రస్తుత జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు ఆత్మ కమిటీ డైరెక్టర్ మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ ఎంపీపీ ఎస్, ఎస్ హెచ్ ఎం రవి , ఎన్ఎస్ఎస్ పిఓ నారాయణరావు సీనియర్ లెక్చరర్ చావా వెంకటేశ్వర్లు ఉపేందర్ వోకేషనల్ లెక్చరర్ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు అవగాహన కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జన్ శిక్షన్ సంస్థాన్, ఖమ్మం, జె యస్ యస్ మధురనగర్ సబ్ సెంటర్లో స్వచ్ఛతా హి సేవా (ఎస్ హెచ్ ఎస్ ) క్యాంపెయిన్ 2025 కింద "సేఫ్ సెలూన్ వేస్ట్ డిస్పోజల్" అనే అంశంపై ప్రత్యేక,అవగాహన సదస్సును ఏర్పాటు చేసింది. సెలూన్ సేవలలో నిపుణులు ఎ. ప్రశాంతి, నరసమ్మ జుట్టు వ్యర్థాలు, రసాయన వ్యర్థాలు, షార్ప్ లు అండ్ మెటల్ వ్యర్థాలు, డిస్పోజబుల్ వస్తువులు, ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితపు వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ పరికర వ్యర్థాలు (ఇ-వ్యర్థాలు), సాధారణ వ్యర్థాలు మొదలైన వివిధ రకాల సెలూన్ వ్యర్థాల గురించి వివరంగా వివరించారు. సురక్షితమైన నిర్వహణ పద్ధతులు, వ్యర్థాలను వేరు చేయవలసిన అవసరం (బయోడిగ్రేడబుల్, నాన్-బయోడిగ్రేడబుల్) రసాయన ప్రమాదాలను తగ్గించడానికి పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను సూచించారు. సరైన పారవేయడం పరిశుభ్రత, కస్టమర్ భద్రత, పర్యావరణ పరిరక్షణను ఎలా నిర్ధారిస్తుందో కూడా ఆయన హైలైట్ చేశారు. సెలూన్ వర్క్‌స్పేస్‌లో పరిశుభ్రతను నిర్వహించడానికి లబ్ధిదారులు ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలోని సంస్థాన్ స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు కార్యాలయ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ దోహదపడేలా ప్రోత్సహించడం, మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా జె యస్ యస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ, ట్రీ ప్లాంట్ మొక్కలు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమం లో జె యస్ యస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ, రిసోర్స్ పర్సన్ జాస్మిన్, చాందిని, ఆశా, నిస్సార్ నరసమ్మ, ప్రశాంతి, లబ్ధిదారులు, స్టాఫ్ పాల్గొన్నారు.





## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ధర్నా

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 20: యాచారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యాచారం గ్రామపంచాయతీ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శికి వికలాంగులకు 6000 పెన్షన్ పెంచాలని చేత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుల మూలి మహేష్, వి హెచ్ పి ఎస్ సీనియర్ నాయకుడు సాయిలు,పాశ చెంద్రయ్య, మస్కు లక్ష్మమ్మ, ముదిరెడ్డి నరసింహా, మస్కు యాదయ్య,జోగు పండరి,చందూరి యాదయ్య,మంత్రి ఎల్లయ్య,జోగు యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 4 ఎకరాలలో 6 వేల మొక్కలతో మెగా బ్లాక్ ప్లాంటేషన్



నేలకొండపల్లి, నేటి శుభోదయ. : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న మెగా బ్లాక్ ప్లాంటేషన్ ను శనివారం ఎంపీడీఓ యం.యర్రయ్య ప్రారంభించారు. మండలం లోని అప్పలనరసింహాపురం లో ప్రభుత్వం కు చెందిన 4 ఎకరాలను ప్లాంటేషన్ కు కేటాయించారు. ఈ మేరకు ఆ స్థలంలో 6 వేల మొక్కలను నాటే కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వనాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.16 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. నాటిన ప్రతీ మొక్క ను సంరక్షించాలని' సూచించారు. ప్రభుత్వం లక్ష్యం ను నెరవేర్చేందుకు ప్రతీ ఒక్కరూ భాధ్యత గా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి శివ, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెనికె జానకిరామయ్య, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహిం, టి.ఏ. గోపి, క్షేత్ర సహాయకుడు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యకలాపాలు మరియు శాఖల పనితీరుపై సమీక్ష



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:) ,రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జల్ పల్లి మున్సిపల్ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ జి. వెంకటనారాయణ అధ్యక్షతన జలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కార్యకలాపాలు, శాఖల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది ఇట్టి సమీక్ష లో భాగంగా ఇచ్చిన ముఖ్య సూచనలు:

రెవెన్యూ విభాగం

రోజువారీ పన్ను వసూళ్లకు బిల్ కలెక్టర్లకు లక్ష్యాలు కేటాయించడం, తప్పనిసరిగా అంచనా వేసిన ఆస్తులను సమీక్షించి రికార్డు చేయాలి,

ఇంజనీరింగ్ విభాగం

డ్రైనేజ్ పనులు, వీధి దీపాలు, నీటి సరఫరా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి, వర్షాకాల దృష్ట్యా అత్యవసర పనులు త్వరగా పూర్తి చేయాలి, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.

టౌన్ ప్లానింగ్ విభాగం

పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి, అనధికార నిర్మాణాలకు నోటీసులు ఇవ్వాలి.

శానిటేషన్ విభాగం

రోజువారీ చెత్త సేకరణలో తడి -పొడి చెత్త వేరు చేయాలి, రోడ్లు శుభ్రపరిచే పనులు, డ్రైయిన్ శుభ్రత పనులు పర్యవేక్షించాలి, మార్కెట్, కంపోస్ట్ యార్డ్ శుభ్రతను కాపాడాలి, ఆర్గానిక్ కంపోస్ట్ తయారీ చేసి రైతులకు విక్రయించాలి.

అకౌంట్స్

జీతాల చెల్లింపులు సమయానికి జరగాలి, అన్ని రిజిస్టర్లను క్రమబద్ధంగా నిర్వహించాలి, బడ్జెట్ ను అనుసరించాలి

ఎస్టాబ్లిష్మెంట్ విభాగం

ఉద్యోగుల బెనిఫిట్స్ %ఆ% ఇంక్రిమెంట్ పెండింగ్ జీత భత్యాలు చెల్లించండి

ఎంఈపిఎంఎ విభాగం

వీధి వ్యాపారుల పథకాలపై ఆన్‌లైన్ లావాదేవీలు జరపాలి ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి పొందేలా చూడాలి.

వనమహోత్సవం

నాటిన మొక్కల జీవన శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలి అని తెలిపినారు. ఈ సమావేశానికి కమిషనర్ శ్రీ బి. వెంకట్రామ్, డిప్యూటీ ఈఈ ఇఫ్తత్ ఆయేషా తాస్నీర్, మేనేజర్ ఎస్.ఎం. అర్షద్ అహ్మద్, రెవెన్యూ ఆఫీసర్ శ్రీమతి జ్యోతి, సానిటరీ ఇన్స్పెక్టర్ మోయిన్ బాబా, జూనియర్ అకౌంటెంట్ అబ్దుల్ హకీమ్%ఆ% మహేష్, టీఎంసీ ఇన్‌ఛార్జ్ శివకుమార్, వార్డు అధికారులు మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది అని తెలిపినారు.బి.వెంకట్రామ్ కమిషనర్ జల్ పల్లి మున్సిపాలిటీ

## నరేంద్రపురం శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి, స్వామి వారి అన్నసమారాధనలో పాల్గొన్న 'శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని జనసేన పార్టీ నా సేనకోసం.. నా వంతు రాష్ట్ర కో-ఆర్డినేటర్, స్థానిక ఎమ్మెల్యే బలరామకృష్ణ సతీమణి శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదములు స్వీకరించారు. గ్రామంలో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నవితరణ చేయడం జరిగింది. అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## దేవిమాత మండపాలకు పట్టుచీరాలు పంపిణీ చేసిన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ): ధన్ పాల్ లక్ష్మీబాయ్ - విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్వాడి గల్లీ డి.ఎస్.ఎన్. కార్యాలయంలో నిర్వహించిన పట్టుచీరాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు,ట్రస్ట్ చైర్మన్ ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలోని దాదాపు 250 మండపాలకు పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.గత 11 ఏళ్ల నుండి తన ట్రస్ట్ ద్వారా ఈ సేవ కార్యక్రమాలతో పాటు హిందూ పండుగలకు తమ వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు.హిందూ ధర్మంలో శరన్నవరాత్రి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు,చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలసి ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు.దుర్గా దేవి,మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించిన సందర్భంగా ఈ పండుగను దుర్గాదేవికి అంకితం చేయబడిందని అన్నారు.హిందూ బంధువులు ఆడపడుచులు అంత ఐక్యతతో,భక్తి శ్రద్ధలతో నిర్వహించే దేవి నవరాత్రులకు తమ వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.హిందూ ధర్మరక్షకులు,హిందూ సంస్కృతి,సంప్రదాయాలను పెంపొందించడానికి ప్రతి కార్యానికి తన ట్రస్ట్ ద్వారా సేవాలందించడానికి ముందుంటున్నామన్నారు,అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే అని రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని రైతన్నలు సకాలంలో వర్షాలు కురిసి అధిక పంటలు పండించి సుభిక్షంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్ రెడ్డి,ధన్ పాల్ లక్ష్మీబాయి - విఠల్ గుప్త ట్రస్ట్ సభ్యులు ఉదయ్ కుమార్,ప్రణయ్ కుమార్,బిజెపి నాయకులు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో విద్యుత్ కనెక్షన్ లేని ఇళ్లు లేకుండా చూడటమే లక్ష్యం

**జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ.శ్రీనివాసచారి.**



నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ) : జిల్లాలో విద్యుత్ కనెక్షన్ లేని ఇళ్లు లేకుండా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసచారి పేర్కొన్నారు. మండలం లోని తిరుమలాపురం లో అంగన్వాడీ కేంద్రం కు జూగా పథకం కింద విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేశారు. శనివారం ఆయన దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లు విద్యుత్ కనెక్షన్ లేని వారికి ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. సర్వీస్ లేని వారి ని గుర్తించి అందించే ' విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ లేని ఇళ్లు లేకుండా చేసి జిల్లా ను ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు " తీసుకుంటున్నట్లు తెలిపారు. జన జీవనం కు దూరంగా ఉన్న వారినివిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ లేని ఇళ్లు లేకుండా చేసి జిల్లా ను ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జన జీవనం కు దూరంగా ఉన్న వారిని గుర్తించి వారికి విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అవసరమైన చోట ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ను అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 149 కనెక్షన్లు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఖమ్మం డివిజన్లో 16, ఖమ్మం రూరల్ డివిజన్ లో 12, సత్తుపల్లి డివిజన్ లో 7 గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. సర్వీస్ లేని ప్రతీ ఒక్కరికి సర్వీస్ ను అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖధికారు లు చింతమళ్ల నాగేశ్వరరావు, బద్రుపవార్, ఏడీ లు చక్రవర్తి, కోక్యానాయక్, ఏఈ.కె.రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యలపై దృష్టి పెట్టిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**నియోజకవర్గ రెవెన్యూ యంత్రాంగంతో సమావేశమైన ఎమ్మెల్యే.....**

**అనాధీనం, సొసైటీ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు....ఎమ్మెల్యే రాము**

**గత పాలకుల అస్తవ్యస్త విధానాలతో.... ప్రజల భూ సమస్యలు రెట్టింపయ్యాయి**



గుడివాడ సెప్టెంబర్ 20 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) : గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా సమస్యాత్మకంగా అనాధీనం, సొసైటీలు, కండిషన్ పట్టాల భూ సమస్యలను పరిష్కరించడంపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టి పెట్టారు.సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల తాసిల్దార్లతో ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రాము శనివారం సమావేశం అయ్యారు. నియోజకవర్గంలో ప్రధానంగా నందివాడ మండలంలో నెలకొన్న సమస్యలను తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి ఎమ్మెల్యే రాముకు వివరించారు.మండలంలో ప్రధానంగా నెలకొన్న భూ సమస్యలను ఫోన్ ద్వారా కలెక్టర్ బాలాజీ దృష్టికి ఎమ్మెల్యే రాము తీసుకువెళ్లారు. పెద్ద ఎత్తున అపరిష్కృతంగా ఉన్న సమస్యలతో ప్రజలు పడుతున్న కష్టాలను ఎమ్మెల్యే రాము కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నేడు నిర్వహించిన సమావేశంలో నందివాడ మండలంలోని ఇలపర్రు, తమిరిశ, పోలుకొండ, రుద్రపాక గ్రామాల్లో భూ సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. ఆ గ్రామాల్లో అనాధీనం, సొసైటీ భూములు 19 వందల ఎకరాల వరకు సమస్యాత్మకంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ప్రజల భూ సమస్యలను ఫోన్ చేసి తెలపగా తక్షణమే స్పందించిన కలెక్టర్ బాలాజీ సమస్య పరిష్కారానికి శాశ్వతమైన నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారని ఎమ్మెల్యే రాము తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో భూ సర్వేలు పూర్తిచేసి సమగ్ర నివేదికలను కలెక్టర్ అందించడం ద్వారా... దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం లభించినట్లు అవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గత ప్రభుత్వ అనాలోచిత విధానాలతో ప్రజల భూ సమస్యలు రెట్టింపయ్యాయి ఇబ్బందులు పడ్డారన్ని పరిస్థితి వచ్చిందని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండల తాసిల్దారులు గురుమూర్తి రెడ్డి, కిరణ్, లోకేశ్వరావు, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు





తిరుమలాయపాలెం సెప్టెంబర్ 20 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పూల పండగ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. నేషనల్ గ్రీన్ కోర్ ఎన్ జి సి -సైన్స్ టీచర్స్ ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ పోటీలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శోభన,కృష్ణ కళ, గోపమ్మ, ఉమాదేవి, శ్రీదేవి, విజయలక్ష్మి, హనుమంతు, శేష పని, రఘు బాబు, ప్రసాద్ ,శ్యాం కుమార్, హమీద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు






మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 20:( నేటి శుభోదయ): రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని ఆయన వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్ధాలను




మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

## కూటమి వచ్చాకే మాచర్లకు స్వాతంత్ర్యం

రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. చెత్తనే కాదు ..చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై సీఎం మాట్లాడుతూ " మాచర్ల ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాను. ఈ ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాను. నాలాంటి వారే గత ప్రభుత్వంలో మాచర్లకు రాలేక పోయామంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్ధం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలపై దాడి చేశారు. సీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశాను. పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోను. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడాలి ..విద్రోహ శక్తులుగా మారకూడదు". అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## చెత్తనే కాదు...చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా

"స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'కోసం పల్నాడుకు వచ్చాను. స్వచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. రోడ్లపై చెత్తతో పాటు చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూశాం. 33 వేలకు పైగా మెజారిటీతో మాచర్ల చరిత్రలో లేని విధంగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రజలు గెలిపించారు. మాచర్ల పేరు వినగానే నాకు తోట చంద్రయ్య, జాలయ్య, నంబూరి శేషగిరిరావు లాంటి ప్రజాస్వామ్య వీరులు గుర్తొస్తారు. కత్తి మెడపై పెట్టినా కూడా జై చంద్రబాబు అంటూ చంద్రయ్య ప్రాణాలు వదిలాడు. జాలయ్యను అతి కిరాతంగా హతమార్చారు. ప్రజాస్వామ్యం కోసం నంబూరి శేషగిరిరావు పోరాడారు. వారందరికీ నిండు మనసుతో నివాళులు అర్పిస్తున్నాను". అని సీఎం చంద్రబాబు అన్నారు.

## వరికపుడిశెలను పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది

పల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారు. మేం



మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే పోలవరం పూర్తి అయ్యేది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక పనులు వేగవవంతం అయ్యాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళను సంతరించుకున్నాయి. శ్రీకాకుళంలో ఉన్న వంశధారను, గోదావరి, కృష్ణా, రాయలసీమలో పెన్నా నదిని అనుసంధానిస్తాం. ఇప్పటికే గోదావరి కృష్ణా నదిని అనుసంధానించాం. త్వరలోనే గోదావరి వంశధారను అనుసంధానం చేసి పెన్నాను కూడా కలుపుతాం. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటాను." అని సీఎం అన్నారు.

## ప్రభుత్వం తరపున కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు

మాచర్లను మోడల్ మున్సిపాలిటీగా తయారుచేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లను అదనంగా మంజూరు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా తలసరి ఆదాయంలో తక్కువగా ఉందని అన్నారు. జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి నీరు అందిస్తామని అన్నారు. కారంపొడి పలనాటి వీరారాధన ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే మిర్చి రైతుల విజ్ఞప్తి మేరకు మిర్చి బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని అన్నారు.

## స్వచ్ఛాంధ్ర- పచ్చదనం పెంపులో అంతా భాగస్వాములు కావాలి

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. అక్టోబర్ 2 కంటే ముందుగానే గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను 100 శాతం క్లియర్ చేశాం. ఈ లక్ష్య సాధనలో సమర్ధవంతంగా పనిచేసిన శానిటేషన్ కార్మికులకు, మునిసిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు. సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టిస్తూనే.. ప్రజలు ఇచ్చే చెత్తకు నిత్యావసరాలు ఇస్తూ డబ్బులు ఆదా చేస్తున్నాం. చెత్త నుంచి కరెంటు, కాంపోస్టు తయారు చేస్తున్నాం. కొంత చెత్తను రీ సైక్లింగ్ కు పంపిస్తున్నాం. అలాగే డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కోసం సఫై మిత్ర సురక్షిత శిబిరాలు, అలాగే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులకు బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్ర స్థాయి, 1,421 జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబర్ 2న సఫాయి మిత్రలు, శానిటేషన్ వర్కర్లు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు స్వచ్ఛ వాలంటీర్లను జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## పేదలకు లబ్ది కలిగేలా నిర్ణయాలు

సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు సూపర్ హిట్ చేశారని సీఎం అన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాలో వేశామన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. దీపం పథకం ద్వారా మహిళలకు ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందిస్తున్నామని తొలివిడతగా రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున రూ.3173 కోట్లు జమ చేశామన్నారు. అత్యంత పారదర్శకంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. ఏడాదిన్నరలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని..9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందించబోతున్నామని తెలిపారు. ప్రజలందరికీ లబ్ది కలిగించేలా జీఎస్టీ సంస్కరణలు వచ్చాయని సీఎం అన్నారు. 99 రకాల వస్తువులు 5 శాతం స్లాబ్ లోకి వచ్చాయని తద్వారా ధరలు తగ్గుతాయని ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల ధరలు దిగివస్తాయని వెల్లడించారు. అనంతరం పీ 4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు.

## లింబాద్రి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రదర్శన అనంతరం

### లింబాద్రిగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ): శనివారం రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్ భీంగల్ లోని శ్రీ లింబాద్రి గుట్టను దర్శించుకున్నారు.అనంతరం రాబోయే లింబాద్రి గుట్ట జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ప్రధానంగా భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలి. పార్కింగ్ ప్రాంతాలను సక్రమంగా గుర్తించి భక్తులను సులభంగా గమ్యస్థానానికి చేర్చేలా చూడాలి. భక్తులకు





తాగునీరు,వైద్య సహాయం,లైటింగ్ వంటి ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా భక్తులకు మార్గదర్శనం చేయాలని, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ జాతర విజయ వంతంగా,శాంతియుతంగా నిర్వహించ బడేందుకు పోలీసులు,రెవెన్యూ,దేవాదాయ,స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా భీంగల్ సీఐ సత్యనారాయణ,భీంగల్ ఎస్సై సందీప్,ఆలయ ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు సేవలు చేయడం అభినందనీయం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ) : గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పాఠశాల యూనిఫార్మ్ ను అభినందనీయమని ఎంఈఓ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చింత కుంటపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి యూనిఫాంసును అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులకు చేయూత నిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ ప్రధాన ఉపాధ్యాయులు సుచరిత, ఉపాధ్యాయులు రాధా, షాహిల్ యాదవ సంఘం అధ్యక్షులు మల్లేష్ యాదవ్ గ్రామస్తులు జంగయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



మంథని, సెప్టెంబర్-20 (నేటి శుభోదయ) : మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ముందస్తుగా చేపట్టారు. విద్యార్థినిలు అంతా కలిసి రంగు రంగులు పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో అలరించారు. అనంతరం బతుకమ్మలను కళాశాల సమీపంలో ఉన్న తమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో అధ్యాపకులు కొండమీద ఝాన్సీ, మ్యకల శ్రీదేవి, సబిత, మౌనిక, దీపారాణి పాల్గొన్నారు.

## "కానరానిదేశంలో కన్నబిడ్డ-తల్లడిల్లుతున్న పేగు బంధం"

### విదేశీ విధానాలతో ఎన్ ఆర్ ఐ ల మానసిక ఒత్తిడి

### సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్



ఉన్నతవిద్యకొరకు ,ఉత్తమమైన ప్రమాణాలతో జీవన విధానంలో జీవిత మార్పు కొరకు , భారతీయ విద్యార్థులు తమ భౌషత్ కొరకు విదేశీ బాటపట్టారు. అదే వారి పాలిట 'ట్రంపు'రూపంలో శాపంగా మారనుంది. ఆర్థిక వెసులుబాటు తో కొంతమంది, ఆర్థిక వెసులుబాటు లేక పోయినా బ్యాంకు ఋణాలతో మరి కొంతమంది తమ పిల్లల భౌషత్ కొరకు బంగారు బాటను ఊహించి విదేశీ చదువు ను ప్రోత్సహించారు తల్లిదండ్రులు. ఆస్తులు తాకట్టు పెట్టి ఋణగస్తులై పిల్లలు అడిగిందే తడువుగా ఏదేశం పడితే ఆ దేశం పంపించారు. ఒకరివెనుక ఇంకొకరు 'క్యూ'కట్టి వెళ్ళారు. యువత అంతా భారత దేశం ఖాళీ చేసి వెళ్ళుతున్నారు అన్నంతగా భ్రాంతి కలిగించారు.అక్కడ ఉద్యోగం పొంది విలాసవంతమైన బంగ్లా, కారు కోట్లలో కొనుగోలు చేసి తమ జీవితాలు ఈఎంఐ లకు తాకట్టు పెట్టి ఇప్పుడు ఉద్యోగ భద్రత లేక బీతిల్లిపోతున్నారు కొందరు. చదువు పూర్తి అయినా ఇంకా కొలువు తీరక అక్కడ పని దొరకక వెతలు పడుతున్న వారెందరో, ఉత్తచేతులతో ఇంటికి రాలేక విదేశాలలో ఉద్యోగం లేక తెచ్చిన బ్యాంకు ప్రైవేట్ అప్పులు భారంగా భావించి మానసిక ఒత్తిడితో బాధపడుతూ బతుకు జీవుడా అని విదేశాలలో కాలం వెల్లదీస్తున్న యువత మరికొందరు. ఒకరి తో ఇంకొకరికి సంభందం లేకుండా బాధలు అనుభవిస్తూ పనిచేసుకొంటూ చాలిచాలని జీతంతో జీవితం గడుపుతున్నారు. తల్లిదండ్రులను పైసలు పంపించండి అని అడగలేక అక్కడ పని దొరకక వెతలు పడుతున్న పిల్లల బాధలు తెలుసుకొని తెలిసినా తెలియనట్టు తల్లిదండ్రులు లోలోన మనసులో మదనపడుతూ కుమిలిపోతున్న కన్నతల్లిదండ్రులు మరికొందరు, విదేశీయ్యుల రాకతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లేకుండా దేశీయులు నష్టపోతున్నాము అని జాతిభేదాలతో రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారు అక్కడ నాయకులు. దానిలో ప్రథముడు డోనాల్డ్ ట్రంప్ ఒకరు .దీనిని అదునుగా చూసుకొని కొందరు సంఘవిద్రోహ శక్తులు జాతి విభేదాలు సృష్టించి కాల్చిచంపడం,హత్యచేయటం సంఘటనలు జరుగుతున్నాయి. విదేశీయ్యులు వెళ్ళిపోవాలి అని ఇటీవల లండన్ లో బారీ ర్యాలీ జరిగింది. అక్కడి నాయకులు కూడ దేశీయచట్టాలు మార్పు చేస్తున్నారు. స్వదేశీయులకు అనుకూలంగా నినాదాలు చేస్తున్నారు.మన వారు బయట తిరగడానికే భయపడుతున్నారు.



దేశీయ స్వప్రయోజనాలు మాకు ముఖ్యం అని నీతిసూత్రాలు పలుకుతూ దేశీయ రాబడిపెంపుకు విదేశీయులను నుంచి ఫీజుల రూపంలో దండిగా రాబట్టు కొంటున్నారు. .కాలేజి ఫీజులు పదిరెట్లు పెంచి విదేశీయుల రాబడితోనే నడుపుతున్న కాలేజీ లెన్నో ఉద్యోగ మోజులో బ్రోకర్ వ్యవస్థను ఆశ్రయించి వారిద్వార జీవితకాలం ఆదాయం దారబోస్తూ తప్పుడు పత్రాలతో పట్టు పడుతున్నావారు కొందరు. ఇదంతా తెలిసినా లక్షలు వెచ్చించి ఉన్నత విద్యకొరకు వెళ్ళి ఉద్యోగం సంపాదించలేక వీసా గడువు ముగుస్తున్నా అక్కడే ఉండి చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ పెట్రోల్ బంకులలో, మాల్స్ లలో హొటల్లో , వీది షాపులలో పనిచేస్తూ జీవితం గడుపుతున్నారు. ఇదంతా తెలిసినా ఇంకా అక్కడే ఉండటం వెనుక ఒకే ఒక్క కారణం ఉద్యోగం రాకపోతుందా అన్నా చిరుఆశ. ఒకేఒక్క చిన్న ఆశతో విదేశాలలో బతుకుతున్నారు.ఇట్టి విశయాలు తల్లిదండ్రులకు పూర్తి గా తెలియకుండా కొన్ని నిజాలు దాచిపెట్టి పిల్లలు అక్కడ ఉంటున్నారు. అయితే సోషల్ మీడియా ,టీవీ, పత్రికలు విదేశాలలో విద్యార్థులు, విదేశీయులు పడుతున్న వెతలు కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నారు. టీవీలు అదేపనిగా ఇట్టి వీషయాలపై ఊదరగొట్టి తల్లిదండ్రులను గందరగోళంగా ప్రశాంతంగా ఇక్కడ పిల్లల తల్లిదండ్రులు ఉండలేక పోతున్నారు. దీనివలన తమ పిల్లలు ఎలా ఉన్నారో ,ఏలాంటి అగాయిత్యాలకు పాల్పాడతారో,ఏ సంఘవిద్రోహ శక్తుల బారినపడి తమ పిల్లలకు ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందో, పిల్లలు మానసిక వత్తిడికి లోనై చెడుఅలవాట్లకు బానిసలుఅవుతాడో అని తమ కొడుకు పై ఉహాజనితంగా నాకొడుకు ఎక్కడ చెడిపోతాడోఅని మానసికంగా తల్లిదండ్రులు ఒత్తిడితో ఉంటున్నారు. బిక్కు బిక్కు మంటు బతుకు జీవుడా అని జీవితం గడుపుతున్న తల్లిదండ్రులు ఎందరో. పిల్లలు సెటిల్ అవ్వక ,సెటిల్ అయిన పిల్లలు ఉద్యోగ భద్రత లేక పెండ్లిళ్లకు దూరంగా ఉంటున్నారు. ఇండియా కీ రాకుండా, పెండ్లి చేసుకొక తాతలు, తాతయ్యాలు అమ్మలు అమ్మమ్మలుగా చూడాలనుకొనే కొందరికి ఆశలు నెరవేరడం లేదు.మావాడు అమేరికా లో ఉన్నాడు అని ఏ ఒక్కరు దైర్యం గా చెప్పుకొనే పరిస్థితి ఈనాడు లేదు.దీనికి కారణాలు ఏమీటి అని తల్లిదండ్రులు, ప్రభుత్వాలు అన్వేషించాలి. ప్రభుత్వాలు కూడ దూరదృష్టితో ప్రణాళికలు రచించాలి.విదేశీ చదువులు నేరంకాదు.కాని అక్కడ చదువు లతో ఇక్కడికి వచ్చి ఉద్యోగం చేసుకొనేలా , స్వతంత్రంగా జీవించే మార్గాలు ప్రభుత్వం అవకాశాలు కల్పించాలి.విదేశీ ప్రమాణాల తో వారి ప్రతిభను మన దేశంలోనే ఉపయోగ పడేలా దేశ ప్రగతి కి బాటలు వేసేలా విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహించిన నాడు యువత విదేశీ బాటపట్టకుంటా ఉంటారు.ఒక వేళ్ళ వెళ్ళినా భరోసాగా స్వదేశానికి తిరిగి రావాలి .ఆనమ్మకం ప్రభుత్వం యువతకు కల్పించాలి.మన దేశంలో లోనే యువత భరోసాగా జీవించ గలిగే రోజులు రావాలని ప్రభుత్వాలు ఆదిశగా ఆలోచించాలి అని ఆశీద్దాం.

## బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

### ప్రధానోపాధ్యాయురాలు లావణ్య.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 20:: ఇబ్రహీం పట్నం పట్టణ కేంద్రంలో ఆడపిల్లను పుట్టనిద్దాం. చదవానిద్దాం .ఎదగనిద్దాం. జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు లావణ్య రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లావణ్య మాట్లాడుతూ రంగుల రంగుల పూలను పూజించడే బతుకమ్మ పండగ అని అన్నారు. ఆడ పిల్లల పండగ బతుకమ్మ పండగ అని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



నేలకొండపల్లి, సెప్టెంబర్, (నేటి శుభోదయ) : మండలం లోని వివిధ గ్రామాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక ఉపాధ్యాయులు, మహిళలు, పాఠశాల బాలికలు బతుకమ్మ ను ఎత్తుకుని ఆటా, పాటలతో సందడి చేశారు. బోదులబండ లో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనగాని అనిత, మీసా శ్రీదేవి, వసంత అనంతు భాగ్యమ్మ, పద్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మహా శక్తి బొడ్రాయి దుర్గామాత వాల్ పోస్టర్లు విడుదల... కుండే కుమార్

### రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ చేతుల మీదుగా.. శ్రీశ్రీశ్రీ మహాశక్తి బొడ్రాయి దుర్గ మాత అమ్మవారి వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో... గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది

## కోరుకొండ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మునగాల గ్రామంలో 'స్వస్తి నారి స్వసక్తి పరివార్ అభయాన్' కార్యక్రమం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: మండలం కేంద్రం కోరుకొండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా. ప్రజ్ఞ, డా. జ్ఞాన చంద్ర ఆధ్వర్యంలో కోరుకొండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. మునగాల గ్రామ సచివాలయంలో స్వస్తి నారి- స్వసక్తి పరివార్ అభయాన్ జరిగింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - కేంద్ర ప్రభుత్వం లు ఉమ్మడి గా నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రము లో ఉన్న మహిళలు





ఆరోగ్యం గా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశం తో గర్భిణీ స్త్రీ లకు, బాలింతలకు,కిషోర్ బాలికలకు, పిల్లలు కు, తల్లులు కు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు ఆరోగ్య శిభిరం లో ఉచితంగా నిర్వహిస్తున్నారు.. ఆరోగ్య శిభిరం లో మహిళ లకు మెటర్నల్ హెల్త్ సర్వీసెస్, పిల్లలు కు టీకాలు కార్యక్రమం,పోషణ కార్యక్రమం,ఎన్ సిడి- సిడి అంటువ్యాధులు నివారణ కార్యక్రమం,కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, శిఖేల్ సెల్ అనీమియా మరియు అనేమియా రక్త పరీక్షలు,కంటి పరీక్షలు, ఇ ఎన్ టిపరీక్షలు, డెంటల్ పరీక్షలు, టిబి వ్యాధి నివారణ పరీక్షలు స్క్రీనింగ్ చెయ్యడం జరుగుతుంది. పై కార్యక్రమం మండల స్థాయి మరియు గ్రామ స్థాయి లో ఉన్న అధికారులు మరియు ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఉన్న మహిళా





మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో డా. ప్రజ్ఞ, డా. జ్ఞాన చంద్ర, ఎచ్చ్ వి. లక్ష్మి కాంతం హెచ్.ఎస్. యెజ్జు ఉమా పార్వతీశం, గ్రామ సర్పంచ్ నాగులాపల్లి మాణికుమారి, ఎం.పి.టి.సి. సభ్యులు చింతాకుల లోవ రాజు,మండపాక శ్రీను, బాబీ, వెంకటరాజు, అప్పారావు కొండపల్లి హరి,కడియం ఏసురత్నం, హెల్త్ అసిస్టెంట్ ఆర్.డి.ఎల్. రాజు, ఆశ వర్కర్స్ అరుణ, కుమారి, ఆనందరావు 0/0, టి.బి. సూపెర్వైజర్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరి, సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికి పింఛన్లు పెంచాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను

### పంచాయతీ కార్యదర్శి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం




కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు పెన్షన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శీను డిమాండ్ చేశారు.శనివారం మండల పరిధిలోని వేముల నర్వ పంచాయతీ కార్యదర్శి డిమాండ్లతో కూడినకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు 6వేల పెన్షన్, వృద్ధులకు,వితంతులు, ఒంటరి మహిళలకు,చేనేత, గీత కార్మికులకు 4వేల పెన్షన్, కండరాల వ్యాధితో బాధపడుతున్న వారికి 15 వేలకు పెంచుతామని చెప్పి నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకపోవడం దురదృష్టకరమన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వినతి పత్రాలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, చిర్ర రమేష్, యాదయ్య, నవీన్, కుమార్, స్వామి,యాదయ్య, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.12 కోట్ల గంజాయి స్వాధీనం

### దుబాయ్ నుంచి వచ్చిన భారతీయ మహిళ అదుపులో

### డీఆర్ఐ ఇంటలిజెన్స్ ఆధారంగా సీజ్ చేసిన అధికారులు



(నేటిశుభోదయ ప్రతినిధి శంషాబాద్ సెప్టెంబర్ 20:): రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రంలోని..... శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు భారీగా విదేశీ గంజాయిని పట్టుకున్నారు. దాని విలువ సుమారు రూ.12 కోట్లుగా ఉంటుందని అంచనా. దుబాయ్ నుంచి వచ్చిన భారతీయ మహిళ దీనిని రవాణా చేస్తూ పట్టుబడింది. ఇంటలిజెన్స్ ఆధారంగా డీఆర్ఐ హైదరాబాద్ జోన్ అధికారులు ఆ మహిళను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆమె లగేజ్ బ్యాగ్ తనిఖీ చేయగా సుమారు 6 కేజీల హైడ్రోపోనిక్ గంజాయి బయటపడింది. అనంతరం ఆమె మరో లగేజ్ తప్పిపోయిందని ఫిర్యాదు చేయగా అది ఈ రోజు హైదరాబాద్‌కు చేరింది. అందులోనూ మరో 6 కేజీల గంజాయి స్వాధీనం అయింది. మొత్తం 12 కేజీల హైడ్రోపోనిక్ గంజాయి విలువ రూ.12 కోట్ల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై ఆ ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకుని డీఆర్ఐ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణకై త్వరితగతిన భూసేకరణ

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 20(నేటి శుభోదయ): జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు.శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు.జాతీయ






రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు.భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం,ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు,మార్కెట్ రేటు,భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాలు తదితర విషాయల గురించి సీ.ఎస్ కలెక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.జాతీయ రహదారుల నిర్మాణాలు,విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో,భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సీ.ఎస్ సూచించారు.ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని,అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు.భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి,జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు.భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని,పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు.ఆయా సెక్షన్ల పరిధిలో ఎంత పని పూర్తయ్యింది,ఇంకా ఎంత మిగిలి ఉంది,ఎక్కడ పెండింగ్ ఉంది అన్నది పరిశీలన జరుపుతూ,నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేందుకు వీలుగా అవసరమైన భూమిని సేకరించి నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని అన్నారు.అటవీ భూముల సేకరణకు సత్వర అనుమతుల విషయంలో ప్రత్యేక చొరవ కనబర్చాలని సూచించారు.భూ సేకరణ ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ,జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ పనుల కోసం నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 74 హెక్టార్ల భూమికి సంబంధించి అవార్డు ప్రక్రియ పూర్తయ్యిందని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు.కోర్టు స్టే కారణంగా మరో 19.3 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియ నిలిచిందని,ఇటీవలే కోర్టు స్టే తొలగినందున సత్వరమే భూసేకరణను పూర్తి చేస్తామని అన్నారు.వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,డీఎఫ్ఓ వికాస్ మీనా,బోధన్,ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్,జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నేడు విజయవాడ లో జరిగే ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల ఆత్మీయ సమావేశానికి తరలిరండి

### గ్రామీణ వైద్యుల జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) నాయకుల పిలుపు.



గుడివాడ, సెప్టెంబర్ 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఆర్. ఎం. పి., పి. ఎం. పి. వైద్యుల ఆత్మీయ ఈనెల 21వ తేదీ ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు విజయవాడ ఎన్ఎసి కళ్యాణ వేదికలో జరుగుతుందని గ్రామీణ వైద్యుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రామీణ వైద్యుల ఆత్మీయ సమావేశానికి గ్రామీణ వైద్యులందరూ తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని జాక్ నాయకులు పిలుపునిచ్చారు. ఆరు దశాబ్దాలపైగా చట్టబద్ధత కోసం గ్రామీణ వైద్యులు ఎదురుచూస్తున్నారని అందుకు నాంది వాచకం ఈ సమావేశం అవ్వాలని కోరుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఉన్న మూడు ఫెడరేషన్లలోని ప్రతి ఒక్క ఆర్ఎంపీ, పి.ఎం.పి వైద్యులు ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లంకదాసరి ప్రసాదరావు, నందూరి ఉమాశంకర్, కోలా వెంకటేశ్వరరావు, సాగిరాజు ఉదయ భాస్కర్ రాజు, గుదే నాగచంద్రశేఖర్, అగ్నిహోత్రం ఫణి గోపాల్, పంగా యల్లన్నాయుడు, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్షరాల తోట మా విజ్ఞానపు కోట

### విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపల్ రుద్రాణి.

### తెలంగాణలో పడుచులు బతుకమ్మ ఆడితే ప్రకృతి పరవశిస్తుంది.

### తెలంగాణ ఆడపడుచు బోనం ఎక్కితే దుర్గమ్మ పరవశిస్తుంది.

### విజ్ఞాన్ హై స్కూల్ ఇబ్రహీంపట్నం లో తెలంగాణ సాంప్రదాయంలో భాగమైన బతుకమ్మ పండగ సంబరాలు.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి సెప్టెంబర్ 20: ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ రుద్రాణి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు తమ ఆటపాటలతో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరిపారు.. ప్రిన్సిపల్ రుద్రాణి మేడం మాట్లాడుతూ పూలతో దేవుని పూజిస్తారు కానీ తెలంగాణలో పూలను పూజించే పండగే బతుకమ్మ పండగ.... ఈ పండగ అంగరంగ వైభవంగా ఆడపడుచులు ఆటపాటలతో జరుపుకుంటారు తెలంగాణ ఆడపడుచులులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో భ్రమరాంబ, రాజశేఖర్, శేఖర్, ఫరీదా లింగస్వామి, ఆనంద్ , ఊహ, అక్సరాణి, తేజస్విని, జ్యోతి, మమత, శ్వేత, అనూష, ఫాతిమా,సుమలత, ,రజిత , శాలిని, టీచర్లు మరియు విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## చిన్నప్పటి నుండి పిల్లలకు విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు అలవాటు చేయాలి

### ప్రిన్సిపాల్ బి వెంకట్ రెడ్డి

### భక్తి శ్రద్దలతో బతుకమ్మ ను జరుపుకున్న ఆదర్శ విద్యాలయ ఉన్నత పాఠశాల విద్యార్థులు




కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి అధ్యర్యంలో స్కూల్ లో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. రంగురంగుల పువ్వులతో బతుకమ్మ లను తయారు చేశారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..చిన్నప్పటి నుండే పిల్లలకు, విద్యార్థులకు భారతీయ సంస్కృతి,సాంప్రదాయం అలవర్చుకోవాలనే ఉద్దేశం తో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలలో స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు చిన్నారి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లైన్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బతుకమ్మ సంబరాలు

### సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినీలు,మహిళా ఉపాధ్యాయులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ): రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి అందంగా అలంకరించారు.బతుకమ్మ పాటలు పాడుతూ విద్యార్థినీలు నృత్యాలు చేశారు.ఫ్యూచర్ లైన్ స్కూల్ డైరెక్టర్ ప్రియాంక,స్వప్న మాట్లాడుతూ బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని




ఆదరించే ఆచారానికి ప్రతిక అని అన్నారు.తెలంగాణ సాంస్కృతి,సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగని అన్నారు.విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతోనే బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించామన్నారు.విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం కూడా ముఖ్యమే అన్నారు.విద్యాసంస్థల్లో కులమతాలకు అతీతంగా పండుగలు జరుపుకుంటామని తెలిపారు.తమకు అన్ని విధాలుగా సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమీక్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్,ఉపాధ్యాయినిలు భారతి,నిశిత,సులక్షన, జయశ్రీ, సంద్య,లలిత,దివ్య జ్యోతి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవు

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

### అభివృద్ధి కార్యక్రమాల్లో కూటమి నాయకులు భాగస్వాములు కావాలి



విజయవాడ, సెప్టెంబర్ 20( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వ అధికారుల అలసత్వాన్ని సహించేది లేదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హెచ్చరించారు. శనివారం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు ఇతర సిబ్బందిని సన్మానించి వారికి ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను, దాతల సమకూర్చిన దుస్తులు, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వంతో చర్చించి పలు కార్పొరేట్ సంస్థల ఏర్పాటుకు అనుమతులు తీసుకు వస్తే పలు కారణాలవల్ల అవి ఆగిపోవడం బాధాకరమన్నారు. వీటిలో భూమి కొరత కారణంగా ట్రిబుల్ ఐటీ ఏర్పాటుకు ఆటంకం కలిగిందని, రామవరప్పాడులో రూ.70 లక్షల ఖర్చుతో భవనం నిర్మించేందుకు రామోజీ ఫౌండేషన్ ముందుకు రాగా ఇక్కడ రాజకీయ కారణాలతో వెనకడుగు పడిందన్నారు. ఇదే గ్రామంలో 32 కెవి సబ్ స్టేషన్ల రెండు మంజూరు చేయించగా ప్రభుత్వ భూములు కొరత కారణంగా అవి నిర్మాణానికి నోచుకోలేదని, రూ. 6 కోట్ల ఖర్చుతో ఎనికెపాడులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి తాను అనుమతులు తీసుకొస్తే అదీ కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సూపరిపాలన కార్యక్రమం సందర్భంగా 37 గ్రామాలు తిరిగిన తాను పలు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా కొన్నిచోట్ల అధికారులు ఆశించిన స్థాయిలో పనులు చేయటం లేదని అధికారుల తిరుపై యార్లగడ్డ మండిపడ్డారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నాయకులు, కార్యకర్తలు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కూటమి నాయకుల పై ఉందని హితబోధ చేశారు. నిడమానూరు, రామవరప్పాడు, నున్న, అంబాపురం గ్రామాల్లో గ్రామానికి ఒకటి చొప్పున క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయాలని 20 రోజుల్లో వాటిని సిద్ధం చేసి క్రీడాకారులకు అందుబాటులో ఉంచాలని అధికారులు ఆదేశించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తాను ప్రభుత్వం నుంచి గాని లేదా పరిశ్రమల సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి గాని నిధులు తీసుకొస్తానని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. నిడమానూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు ముందుకు రావాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఎన్నారైలు ఇచ్చే నిధులకు తాను కూడా వ్యక్తిగతంగా సొంత నిధులు ఇచ్చి అభివృద్ధిలో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 52 మంది సిబ్బందికి రూ. 60 వేలు విలువ చేసే దుస్తులు వితరణగా ఇచ్చిన ఎన్. వెంకటరత్నాన్ని ఎమ్మెల్యే వెంకట్రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, టిడిపి నాయకులు గూడపాటి తులసిమోహన్, కొలుసు రవీంద్ర, బొప్పన హరికృష్ణ, గుజ్జర్లపూడి బాబురావు, మేడేపల్లి రమ, గండికోట సీతయ్య,కోనేరు సందీప్, సాంబు, కానూరి యుగంధర్, నరేష్, బాబీ, చంటి, జనసేన నాయకులు కొల్లా ఆనంద్ కుమార్ వార్డు సభ్యులు జ్యోతిరాణి, నర్రా సీతమహాలక్ష్మి, తోటకూర విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కరోజులో ఎంత మార్పో..!

## చంద్రబాబు రాకతో యాదవ బజారు క్లీన్ అండ్ గ్రీన్ ..!





మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 20నేటి శుభోదయ స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మాచర్లలో ఉదయం స్థానిక చెరువు వద్ద పారిశుధ్య కార్మికులతో సీఎం చంద్రబాబు చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రానికి కార్మికులు చెత్తను మొత్తం తొలగించి శుభ్ర పరిచారు. ఆ ప్రాంతంలో కూర్చునేందుకు సిమెంట్ బల్లలు వేసి, మొక్కలు నాటారు. ఈ బృహత్తర కార్యమాన్ని నిర్వహించిన పారిశుధ్య కార్మికులను సీఎం చంద్రబాబు అభినందించారు. స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు పచ్చదనం పెంచేలా చెట్లు నాటడం ప్రశంసనీయం అన్నారు.

## ఒమ్మంగి సొసైటీలో యూరియా పంపిణీలో

# అవకతవకలపై విచారణ చేపట్టాం..

### అగ్రికల్చరల్ జెడి విజయ్ కుమార్

### ఒక్కో రైతు పేరు మీద ఎక్కువ బస్తాలు యూరియా పంపిణీ చేయడం గుర్తించాం..

### జగ్గంపేట ఏడిఏ శ్రీనివాస్

### ఒమ్మంగి సొసైటీ లో యూరియా పంపిణిలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్కు నివేదిక..




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,( నేటి శుభోదయ): రైతులకు యూరియా కొరత అధికంగా ఉన్న నేపథ్యంలో వ్యవసాయ అధికారులు రైతులకు యూరియా సరఫరా చేసేందుకు నానా తంటాలు పడుతున్న తరుణంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ( పిఏసిఎస్ ) గత నెలలో 93 టన్నుల యూరియా పంపిణీలో అవకతవకలు జరిగాయని స్పష్టం కావడంతో జగ్గంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస, ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారి అమృత లు ఈనెల మూడో తేదీన ఒమ్మంగి సొసైటీ కి వెళ్లి విచారణ చేపట్టడం జరిగిందని చరవాణి ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా సదరు వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో యూరియా పంపిణీలో ఒక్క రైతుకు ఎన్ని బస్తాలు పంపిణీ చేశారన్న విషయం వ్యవసాయ శాఖ సెంట్రల్ గవర్నమెంట్ సర్వర్లో నేరుగా రైతుల వేలిముద్రలు ద్వారా రిజిస్టర్ అవుతుందని దీని ద్వారా ఎంత మంది రైతులకు ఎన్ని బస్తాలు పంపిణీ చేశారన్న విషయం వ్యవసాయ శాఖ ఆన్లైన్లో నేరుగా తెలుస్తుంది అన్నారు. దీనిలో భాగంగా ఒమ్మంగి సొసైటీలో ఒక్కొక్క రైతు పేరు మీద యూరియా బస్తాలు ఎక్కువగా పంపిణీ చేసినట్టు గుర్తించడం జరిగిందని జగ్గంపేట ఏడిఏ జి శ్రీనివాస ఫోన్లో తెలిపారు. దీనిపై స్థానిక రైతుల దగ్గర విచారణ జరిపి నివేదికను, కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వారికి పంపించడం జరిగిందని జాయింట్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్కు నివేదిక పంపడం జరిగింది అన్నారు. సొసైటీలో జరిగిన యూరియా పంపిణీలో అవకతవకలపై కలెక్టర్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సొసైటీలో యూరియా పంపిణీ సక్రమంగా జరగలేదని తెలిసిన తర్వాత నుండి రైతు సేవ కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు



# సీజనల్ వ్యాధుల్ని అరికట్టండి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని కీటక జనత వ్యాధుల నియంత్రణ విభాగం సిబ్బందిని నెలవారి సమీక్ష లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ హాజరై పలు సూచనలు చేశారు.జిల్లాలో సీజనల్ వ్యాధులు అరికట్టడానికి గ్రామస్థాయి నుండి ప్రణాళికలు రచించి ఆశ కార్యకర్త ఏఎన్ఎం గృహ సందర్శన ద్వారా ఇంటింటికి అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయిలో అమలు పరచాలని తెలియజేశారు.నీటి నిల్వలను తొలగిస్తూ,తొలగించలేని నీటిని నిలువల్లో ఆయిల్ బాల్స్ వేయాలని,డెంగీ పాజిటివ్ వచ్చిన గృహంలో,గృహం చుట్టూ ఆంటీ లార్వల్ మెజర్స్ చేపట్టాలని.ఏ పి హెచ్ సి ల పరిధిలో అయితే ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదైనయో ఆ పి హెచ్ సి పరిధిలో ఇంక ఎక్కువ డెంగ్యూ కేసులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రివెంటివ్ మెజర్స్ రాకుండా జాగ్రత్తలు ఇంకా ఎక్కువగా తీసుకోవాలని,పర్యవేక్షక సిబ్బంది వారి టూర్ కి అనుగుణంగా విధులకు హాజరు కావాలని సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకోబడతాయని సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ తుకారం రాథోడ్,అధికారులు పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.



## శంషాబాద్ లో డిగ్రీ చదువుకునే విద్యార్థులకు పక్కా భవనం త్వరలో నిర్మాణం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్,సెప్టెంబర్20 (నేటిశుభోదయ): శంషాబాద్ మున్సిపాలిటీలో డిగ్రీ కళాశాల ఉన్న సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుకు రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విన్నవించడం జరిగిందని తెలిపారు.శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలుసుకొని శంషాబాద్ మున్సిపాలిటీలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనం కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న స్థలాన్ని ఇవ్వాలని కోరారు.అందుకు మంత్రి వెంటనే స్పందించి ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్యతో మాట్లాడి స్థలం ఇవ్వాలని ఆదేశించారు.కృష్ణ ఆదిత్య కూడా త్వరలోనే స్థలాన్ని అప్పగిస్తామని హామీ ఇచ్చారు.శంషాబాద్ మున్సిపల్ ప్రజల తరఫున ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకల హిమబిందు,శంషాబాద్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ పిల్లనగ్రోవీల సంజయ్ యాదవ్ పాల్గొన్నారు.



# కీర్తి చక్ర అవార్డు అందుకున్న జేఎస్కే తులసీదాస్

## హైదరాబాద్ రవీంద్ర భారతి లో అవార్డు ప్రధానం

నేటి శుభోదయ దినపత్రిక: ఖమ్మం సెప్టెంబర్ 20 : ఖమ్మం పట్నానికి చెందిన డాక్టర్ జెట్టి శ్రీకృష్ణ తులసీదాస్ ప్రతిష్టాత్మకమైన కీర్తి చక్ర పురస్కార్ జాతీయస్థాయి అవార్డు శనివారం నాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రీ గౌతమేశ్వర శ్రీ ఆర్యాణి సంస్థలు ఆధ్వర్యంలో డా. జి. వెన్నెల గద్దర్ తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ చేతుల




మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారత్ మాతాకు అభినందనలు సంకలన పుస్తక ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. సభ అధ్యక్షులు డా. దూడపాక శ్రీధర్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కలలు సాహిత్యం ప్రాచీన కలలను వెలికి తీసే అందుకు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా అవార్డులు




ప్రధానం చేయడమేనని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో డా. వైరాగ్యం ప్రభాకర్ , ప్రముఖ కవి, విమర్శకులు, శతాధిక పుస్తక ప్రచురణ కర్త గుమ్మడి ఉజ్వల ఒమర్ ఏజాస్ ఖాన్ రచయిత, ఢిల్లీజీ తెలంగాణ ఉద్యమ జానపద కళాకారులుడా. దీటి గోపాలకృష్ణయ్య, ప్రముఖ సామాజిక కార్యకర్త, వినాయక ఫౌండేషన్ కుంచాల లావణ్య , ప్రముఖ స్త్రీ అలంకరణ నిపుణురాలు యాదగిరి శ్రీనివాస్ , సేంద్రీయ వ్యవసాయ పరిశోధన నిపుణులుడా. వికె. వికె. కళాధర రావు , ప్రముఖ యోగా గురువులుడా. పారువెల్లి దుర్గ భవాని , ఉజ్వల మణి రాయల్ , కవయిత్రి, ముఖ్య కార్యవర్గ సభ్యులు, ఆర్యాణి ఫౌండేషన్డా. టి. శ్రీధరాచార్యులు . అవిఘ్న ఆర్యాణిత,. అనుజ్ఞద్వైత తెలంగాణ ఏపీ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

### జె ఎస్ కే తులసీదాస్ కు అభినందనలు

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నిర్మల నిస్వార్థ వాగ్వినయ భూషిత రత్న, నవ మార్గదర్శి, ఉప పీఠాధిపతి మరియు శ్రీ.శ్రీ.శ్రీ కవితమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జె ఎస్ కే తులసీదాస్ అవార్డు రావడం పట్ల ఖమ్మం శ్రీరామ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ అభినందనలు తెలిపారు. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సేవలందిస్తూ ప్రవచనాలు హిందూ సాంప్రదాయ కార్యక్రమాల్లో దుర్గా పాల్గొని కార్యక్రమాలు విజయవంతంలో కళా రంగంలో మరియు సాహిత్య రంగంలో చరిత్ర రంగంలో పురాణ రంగంలో కార్యక్రమాలు చేస్తూ అనేక మన్ననాలు పొందారు. పిల్లలు సాహిత్యం సాంప్రదాయం విలువలు గౌరవం పట్ల ఉండేందుకు చిన్ననాటి నుండే పుస్తకాలు అలవాటు పట్టణం పట్ల అభిరుచులు ఉండే విధంగా పిల్లలకు ఆధ్యాత్మికమైన పుస్తకాలు అందజేస్తూ విద్యారంగంలో విద్యార్థులు ముందడుగు వేయాలని సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

# అభద్రతావలయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జర్నలిస్టులు

## అక్రిడిటేషన్స్ లేక రిస్క్ ఇన్సూరెన్స్ సమస్య

హైదరాబాద్, అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులు ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తీవ్ర అభద్రతా వలయంలో చిక్కుకున్నారు. ఇరు రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న విలేకరుల పరిస్థితి దయనీయంగా మారింది. కుటుంబ పోషణ భారంగా మారి, ఈ వృత్తిని కొనసాగించడం కష్టసాధ్యంగా మారింది.

### నిలిచిపోయిన వాగ్దానాలు

ప్రభుత్వం జర్నలిస్టులకు ఇస్తామని హామీ ఇచ్చిన అక్రిడిటేషన్ కార్డులు, రిస్క్ ఇన్సూరెన్స్, ఇళ్ల స్థలాలు, ఇంకా అమలు కాలేదు. నేటికీ అనేక మంది జర్నలిస్టులు అధికారిక గుర్తింపు లేకుండా విధులు నిర్వహించాల్సి వస్తోంది. కొత్త అక్రిడిటేషన్ కార్డులు చాలా కాలంగా జారీ చేయలేదు. జర్నలిస్టుల రిస్క్ ఇన్సూరెన్స్ నిలిచిపోయింది. ఇళ్ల స్థలాలపై ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం లేదు. పిల్లల చదువుల విషయంలో స్కూల్, కాలేజీ ఫీజు రాయితీలు కూడా అమలు కాలేదు.

### సంఘాల బలహీనత జర్నలిస్టుల నిరాశ

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సిన పాత్రికేయ సంఘాలు స్వప్రయోజనాల కోసం పోటీ పడుతూ, ప్రభుత్వ ఒత్తిడికి లోనవుతూ మౌనం పాటిస్తున్నాయి. ఈ కారణంగా జర్నలిస్టుల సమస్యలు క్రమంగా పెరిగినా పరిష్కారం మాత్రం కనబడటం లేదు. జర్నలిస్టు సంఘాలు అందరూ ఐకమత్యంతో పోరాడితేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయి. ఇరు రాష్ట్రాలో ఉన్న జర్నలిస్ట్ లకు చెందిన అన్ని సంఘాలు ఐకమత్యంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కులు, రక్షణ కోసం పోరాడాలని ఎప్పటినుంచో పిలుపు ఇస్తూనే ఉంది.

### మీడియా వివక్ష

రాష్ట్రంలో పనిచేసే చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు లేకుండా కార్పొరేట్ మీడియాకే కోట్ల రూపాయల ప్రకటనలు కేటాయించడం పట్ల విపరీతమైన విమర్శలు




వినిపిస్తున్నాయి. చిన్న పత్రికలకు ఇప్పటివరకు కనీస ఎంప్యానెల్మెంట్, రేట్ కార్డులు కూడా ఇవ్వకపోవడం విచారకరం. ప్రాంతీయ జర్నలిస్టుల కంటే రాజధాని లేదా పెద్ద మీడియా సంస్థలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం వివక్షతను బయటపెడుతోంది.

### ఉద్యమాల్లో పాత్ర మరచిపోయిన గుర్తింపు

తెలుగునాట అన్ని ప్రధాన ఉద్యమాల్లో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. ప్రత్యేక హోదా ఉద్యమం, తెలంగాణ లో హైదరాబాద్ తో సహా అమరావతి రైతు ఉద్యమం వంటి సందర్భాల్లో అనేక మంది జర్నలిస్టులు లాఠీ దెబ్బలు తిన్నా, మానవ హక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా నిలిచారు. అయితే, వారిని గౌరవించడం బదులు, నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరం.

### కుటుంబాలపై భారమైన సమస్యలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో దాదాపు 85 శాతం జర్నలిస్టులు పేదరికంలోనే జీవిస్తున్నారు. తక్కువ జీతాలతో కుటుంబ పోషణ కష్టమవుతోంది. పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు కల్పించడం భారంగా మారింది. రిస్క్ ఇన్సూరెన్స్ లేకపోవడంతో ప్రమాదాలు, అనారోగ్యం వచ్చినా పెద్ద కష్టాలు ఎదురవుతున్నాయి.

### జర్నలిస్టులపై దాడులు - చట్టం అవసరం

జర్నలిస్టులు ప్రతిరోజూ ప్రజల సమస్యలతో పాటు తమపై వచ్చే ముప్పులను కూడా ఎదుర్కొంటున్నారు. జర్నలిస్టులపై దాడులు, తప్పుడు కేసులు నమోదు చేసే పరిస్థితులు పెరుగుతున్నా, ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్న దాఖలాలు లేవు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక కఠిన చట్టం అమలు చేయాలని జర్నలిస్టుల డిమాండ్ చేస్తున్నారు.

### జర్నలిస్టుల ఆవేదన

ప్రజా సమస్యలపై ప్రతిరోజూ వార్తలు రాసే జర్నలిస్టులు, తమ సమస్యలపై మాత్రం ఎప్పుడూ వార్తలు రాయలేకపోతున్నారు. "ప్రజల సమస్యలకి మా కలమే శబ్దమైతే, మా సమస్యలకి మాత్రం శబ్దం లేనట్టే ఉంది" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తక్షణ చర్యలు అవసరం

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఈ క్రింది చర్యలు వెంటనే చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డుల జారీ చేయాలి. రిస్క్ ఇన్సూరెన్స్ పునరుద్ధరణ చేసి, జర్నలిస్టుల భద్రత కల్పించడం. జర్నలిస్టుల పిల్లల విద్యా ఫీజుల్లో రాయితీలు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు. చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రకటనలు, ఎంప్యానెల్మెంట్ అండ్ రేట్ కార్డులు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు. మొత్తం చూస్తే, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జర్నలిస్టులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తేనే జర్నలిస్టుల కష్టాలు తగ్గుతాయి. లేకపోతే, ఈ వృత్తి మరింత సంక్షోభంలో పడిపోతుందని విశ్లేషకుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భట్టి విక్రమార్క కాంగ్రెస్ కు ఉపముఖ్యమంత్రివా? రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రివా?

- పద్ధతి మార్చుకోకపోతే మీ ఇంటిని ముట్టడిస్తాం
- పక్షపాతం, కుంచితబుద్ధి మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు
- కాంగ్రెస్ లో ఉన్నవారే నిరుపేదలా?
- కాంగ్రెస్ లో లేకపోతే వారు నిరుపేదలు కారా?
- ప్రజలకు ఇచ్చేది నీ సొత్తు కాదు ప్రజల సొమ్ము
- సిపిఎం శ్రేణులలో ఉత్సాహం నింపిన పాదయాత్ర
- లక్ష్మీపురం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర
- తహసిల్దార్ కార్యాలయం వద్ద పాదయాత్ర ముగింపు సభలో
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

రాథోడ్,బోనకల్, నేటి శుభోదయ సెప్టెంబర్ 20 :: మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ కు ఉపముఖ్యమంత్రివా, తెలంగాణ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రివా సమాధానం చెప్పాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ఉన్నవారే పేదవారా, కాంగ్రెస్ లో లేకపోతే వారు పేదవారు కాదా, ఇందిరమ్మ ఇల్లు మంజూరులో పక్షపాతం మానుకోకపోతే మీ ఇంటిని ముట్టడిస్తామని పోతినేని



సుదర్శన్ రావు మల్లు భట్టి విక్రమార్కను హెచ్చరించారు. అర్హులైన వారికిందరమ్మ ఇల్లు ఇవ్వాలని, ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేయాలని, గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల పరిధిలోని లక్ష్మీపురం నుంచి బోనకల్ తహసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ పాదయాత్రను లక్ష్మీపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ సిపిఎం జెండా ఊపి ప్రారంభించారు. అమరజీవి కిలారు తిరుపతయ్య స్థూపం నుంచి ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిలారు తిరుపతయ్య స్థూపానికి పోతినేని సుదర్శన్ రావు పూలమాలవేసి నివాళు లర్పించారు. సిపిఎం పతాకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఎగరవేశారు. అనంతరం పోతినేని సుదర్శన్ రావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్ర లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్, గార్లపాడు, రావినూతల, బోనకల్, మండల తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. తహసిల్దార్ కార్యాలయం ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ మద్దెల రమాదేవికి పోతినేని సుదర్శన్ రావు, మడిపల్లి గోపాలరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాదినేని వీరభద్రరావు తదితరులు అందజేశారు. అనంతరం ముగింపు సభ జరిగింది. ఈ సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ఆనాడు మధిర ఎమ్మెల్యేగా ఉన్న బోడెపుడే వెంకటేశ్వరరావు సిపిఎం కార్యకర్తల అభివృద్ధి కోసం పనిచేయలేదని, మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేశారన్నారు. ఆనాటి సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గాల లాగా మధిర నియోజకవర్గం అభివృద్ధి చేయాలని బోడెపుడి వెంకటేశ్వరరావు కృషి చేశారన్నారు. కానీ ప్రస్తుత మధిర ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కేవలం కాంగ్రెస్ కు చెందిన వారికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇస్తున్నారని, ఇది ఎక్కడ న్యాయమని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పోరాటాలు ఎలా ఉంటాయో గతంలో



అధికారంలో ఉన్న పాలకులకు తెలుసునని, మరల అదే పరిస్థితి తమకు కల్పించి ఇబ్బందులు ఎదుర్కోవద్దని బట్టి విక్రమార్కకు హితవు పలికారు. ప్రభుత్వం అంటే ప్రజలందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందించాలే గాని కేవలం కాంగ్రెస్ లో ఉన్న వారికి మాత్రమే సంక్షేమ పథకాలు ఇస్తామంటే సిపిఎం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజలకు ఇస్తుంది ప్రజల సొమ్మేనని, మీ సొమ్ము కాదని అది తెలుసుకొని పక్షపాతంగా కాకుండా ప్రజాస్వామ్యతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము రాజకీయాలకి అతీతంగా పనిచేస్తామని, పక్షపాతం వహించమని



భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి నేడు పక్షపాతంగా మల్లు భట్టే విక్రమార్క వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ పద్ధతి మానుకోవాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ సీఎం గా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు ఇంత కుంచితబుద్ధి ఎందుకని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకుంటేనే ఇల్లు ఇస్తామని బెదిరింపులకు దిగటం బాధాకరమన్నారు. మల్లు భట్టి విక్రమార్క తన పద్ధతి మార్చుకొని ప్రజాస్వామ్యతంగా ప్రవర్తించకపోతే వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. ఈరోజు పాదయాత్రకు వచ్చిన వందలాదిమంది నిరుపేదలు తాము డబ్బులు ఇస్తే రాలేదని కడుపు మంటతో పాదయాత్రకు వచ్చారన్నారు. మీలాగా సభలకు, సమావేశాలకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు డబ్బులు ఇచ్చి ప్రజల్ని తెచ్చుకొనే అలవాటు సిపిఎం కి లేదన్నారు. గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఎర్రబోయిన నాగేశ్వరరావుని కాంగ్రెస్ గూండాలు అతి కిరాతకంగా హత్య చేశారని, ఆమెకు కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదంటే భట్టి విక్రమార్క ఎంత పక్షపాతంగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతుందన్నారు. అదేవిధంగా గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన వికలాంగుడు కన్నెపోగు బాబు ఇల్లు కూలిపోతే ఇల్లు ఇవ్వలేదంటే మల్లు భట్టి విక్రమార్క బుద్ధి ఎంత నీచంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఇది పోరాటానికి ప్రారంభం మాత్రమేనని మల్లు భట్టి విక్రమార్క తన పక్షపాతాన్ని విడనాడకపోతే అర్హులైన ఇందిరమ్మ పేదలందరితో భట్టి విక్రమార్క ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యతంగా వ్యవహరిస్తారో పక్షపాతంగా వ్యవహరిస్తారో మల్లు భట్టి విక్రమార్క తేల్చుకోవాలని సూచించారు.

# అభినవ్ హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

## తల్లిదండ్రులతో కలిసి విద్యార్థుల సందడి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డు అభినవ్ హై స్కూల్లో ఉత్సాహంగా సంప్రదాయబద్ధంగా కరస్పాండెంట్ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



పాఠశాల ఆవరణమంతా పూలతో అలకరించబడగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయునిలు,విద్యార్థులు రంగు రంగుల దుస్తుల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయునిలు కలిసి సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను తయారుచేసి వాటి చుట్టూ తిరుగుతూ



బతుకమ్మ పాటలు పాడారు. పాఠశాల ఆవరణమంతా పండుగ శోభను సంతరించు కుంది. ఈ వేడుకలో తల్లిదండ్రులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇది విద్యార్థులకు తమ సంస్కృతి,సంప్రదాయాలను పెద్దల నుంచి నేర్చుకోవడానికి మంచి అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అరుణ మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు, ప్రకృతిని,జీవితాన్ని పూజించే పండుగ. మన సంస్కృతిని, వారసత్వాన్ని భావితరాలకు అందించడం చాలా అవసరం,విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇలా కలిసి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ వేడుకలు విద్యార్థులలో వారి కుటుంబాలలో సాంస్కృతిక స్ఫూర్తిని , ఐకమత్యాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం ముగింపులో సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# భవాని లు ప్రత్తిపాడు నుండి చిన్న తిరుపతి పాదయాత్ర





కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, (నేటి శుభోదయ) ప్రత్తిపాడు శాసన సభ్యురాలుగా గత ఎన్నికల్లో వరుపుల సత్యప్రభ రాజా ఘన విజయం సాధించడం పట్ల ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల కొండలరావు (నాని), టిడిపి మండల యువ నాయకులు అంబటి బుజ్జి తదితరులు భవాని మాలాధారణ లో నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు నుండి చిన్న తిరుపతి పాదయాత్ర చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ తమ నాయకురాలు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఆయురారోగ్యాలు ప్రసాదించి ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు 25 ఏళ్ల పాటు సేవలందించాలని వెంకటేశ్వర స్వామి కోరుకున్నట్లు నాని తెలిపారు. ఈ పాదయాత్రలో ముప్పన బోయిన ఏసుబాబు, తదితరులు భవాని భక్తులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు

# పీడీఈ విధానంలో లోపాలను సరిచెయ్యాలి

## దస్తావేజు లేఖర్లు రెండో రోజు పెన్ డౌన్



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): పీడీఈ విధానంలో లోపాలను సరిచేసి అక్రమాలకు ఆస్కారం లేని పాత విధానంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షుడు పంచదార్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ చేసి ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట 2వ రోజు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఓటీపీ విధానాన్ని రద్దు చెయ్యాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్ విధానం వల్ల ప్రజలకు, లేఖర్లకు అసౌకర్యం, పలు సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ విధానంలో ఓటీపీలను బహిర్గతం చేసేందుకు ప్రజలు సంకోచిస్తున్నారన్నారు. ఆటో ముటేషన్ సిస్టంను స్వాగతిస్తున్నామని అయితే డిపాంట్‌మెంట్‌లో సమన్వయలోపం వల్ల పలు సమస్యలు వస్తున్నాయన్నారు. వీలునామాలు రాసుకున్న వారి ఇళ్లకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకునేలా అనుమతి ఇవ్వాలి. లోపాలను సరిదిద్దాలని లేఖర్లు డిమాండ్ చేస్తూ రెండు రోజుల పాటు పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు అత్తి ఉమామహేశ్వరరావు, ఇర్లంకి రాంబాబు, చిలకమర్తి వెంకటరమణ, మదినే వెంకన్నదొర, సింగిలిదేవి బాబ్జి, రాయవరపు హనుమంతరావు, దొంగర రాంబాబు, టి.మణికంఠ, కొట్టేటి లక్ష్మణ్, శిడగం వెంకటరమణ, ఎ.దొర, గళ్లా మధు, ఆచంట రాంబాబు, వీరన్న, ప్రకాష్, గిరి, రమేష్, నాగేశ్వరావు, వీరబాబు. శ్రీను, శివ, సుందరి, లక్ష్మీ, రమేష్, శివాజీ, మూర్తి, పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందవద్దు

## అపోహల పై స్పందించిన గోకవరం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెరువలి పండు మాదిగ



గోకవరంనేటి శుభోదయ: గోకవరంలో మండలం గోకవరంలో ఇటీవల జరిగిన ఎమ్మార్పీఎస్ ఫైవ్ మాన్ కమిటీ తాత్కాలికమేనని,అది కేవలం సలహాలు సూచనలు తెలియజేయడం కొరకు వేసిన కమిటీ అని, అలాగే ఫైవ్ మాన్ కమిటీ ఇచ్చిన నివేదిక ఏమాత్రం తుది జాబితా కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాని రిజర్వేషన్ వర్గీకరణ పోరాటంలో విజయం దశగా ఎమ్మార్పీఎస్ సభ్యులను, నాయకులను, ఉద్యమకారులను ముందుండి నడిపించిన విద్యావేత్త యువనేత గోకవరం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెరువలి పండు మాదిగ వెల్లడించారు. వారు మాట్లాడుతూ గ్రామ కమిటీలను త్వరలో జరగబోయే జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి కమిటీల సమక్షంలో మరియు కృష్ణ మాదిగ అన్న దూతగా వచ్చిన జిల్లా ఇన్చార్జ్ బయ్యారపు రాజేశ్వరరావు అన్న సమక్షంలో,జిల్లా యంత్రాంగం సమక్షంలో,కమిటీల నిర్మాణం భలోపేతం జరుగుతాయని అన్నారు. కమిటీల నిర్మాణంలో గ్రామా మండలంలోని మరియు మీడియా లో వచ్చిన అంశాన్ని గోకవరం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెరవలి పండు మాదిగ, గోకవరం మండలం ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడు మోర్త డానియల్ మాదిగ, తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం కొంతమంది స్వార్ధపూరిత వ్యక్తులు ప్రకటనలు నమ్మవద్దని కమిటీల నిర్మాణం పై జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యచరణ రూపొందిస్తుందని పేర్కొన్నారు . ఎమ్మార్పీఎస్ వర్గీకరణ భాగంలో కష్టపడి పనిచేసిన కమిటీలు ముందు వరుసలో ఉంటాయని అలాగే కష్టపడి పనిచేసిన కమిటీలు త్వరలో జరగబోయే జిల్లా సమావేశంలో ప్రధాన పాత్ర పోషిస్తారని తెలియజేశారు. ఉద్యమంలో లేని ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ నాయకుల కమిటీలు ఎన్ని వేసిన చెల్లవని, వారు వేసే కమిటీలకు గుర్తింపు ఉండదని, స్పష్టంగా తెలియజేశారు. అందువలన యువత నూతన ఎమ్మార్పీఎస్ బాధ్యతలు చేపట్టి దేశం గర్వించదగ్గ మహా విశ్వరూప మహాసభ అతిరథ మహారథులు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ వారు, ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు వర్గీకరణ ప్రతిపాదన సాధించే దశ కృష్ణ అన్నకు ప్రత్యేకంగా హామీ ఇచ్చి రిజర్వేషన్ ప్రతిపాదించి అటువంటి మహాసభలో విద్యావంతులు యువనాయకులు రిజర్వేషన్లు వర్గీకరణ పోరాటంలో పాల్గొన్న కమిటీలు ఆందోళన చెందవద్దని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పండు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సిహెచ్ సత్యనందం, పెరవలి సురేష్,మోర్త చిన్ని,పి కుమార్ బాబు,స్టూడెంట్ విభాగ నాయకులు,కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజా ప్రయోగానికి నిధులను వెచ్చించడానికి బదులు ప్రజాధన దుర్వినియోగానికి అధికారులు ప్రోత్సహించడం సిగ్గుచేటు

## బిఆర్ఎస్ పార్టీ డిమాండ్

రాజేంద్రనగర్,సెప్టెంబర్20(నేటి శుభోదయ):మణికొండలో ప్రజా పరిపాలన సమయం ముగిసి ప్రత్యేక అధికారి పాలన కొనసాగుతున్న తరుణంలో సెప్టెంబర్ 19 శుక్రవారం రోజున సాధారణ నిధులు 6 కోట్ల 48 లక్షలతో చేపట్టిన పది అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ రావడం జరిగినది.పది అభివృద్ధి పనులు అన్నియు






ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో,స్థానిక మున్సిపల్ కమిషనర్ ఆద్వర్యంలో ముందుకు సాగగా,అందులో భాగంగా చిత్రపురి కాలనీ పార్కు ప్రజలకు ఉపయోగకరంగా చెట్లు మొక్కలు కాకుండా,పిల్లలు ఆటలు ఆడుకోవడానికి ఆట పరికరాలు లేకుండా,వయోజనులు



నడవడానికి వాకింగ్ ట్రాక్ అటువంటి సదుపాయాలు కల్పించకుండా కేవలం కంకర వేసి,దానిపై ప్రజాధనం ఖర్చు పెట్టి మరీ టెంట్ హౌజ్ కార్పెట్ పరచి ముస్తాబు చేయడం మినహా మరేమీ చేయ లేదని,ఈకార్యక్రమానికి స్థానిక శాశన సభ్యుడు విచ్చేస్తున్న తరుణంలో ఈ విషయమై పత్రికా మిత్రులు ప్రత్యేక అధికారి వద్ద వివరణ సేకరించగా బాధ్యత గల అధికారియై ఉండి కూడా అతని పర్యవేక్షణలో జరుగుతున్న పార్కులో ఇంకా పనులు కాలేని విషయం తనకు తెలియదని,పరిశీలించి పనులు తొందరగా జరిగేటట్లు చర్యలు చేపట్టుతానని నమ్మబలికుతూ చెప్పడంలో విధి నిర్వహణలో అతనికి ఉన్న కార్యాచరణ శ్రద్ధ తేట తెల్లమవుతున్నదని అందుకు సంబంధించి స్థానిక మున్సిపల్ కమిషనర్ నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రం కాగా అట్టి నిర్లక్ష ధోరణికి అలవాటు పడ్డ అధికారులపై చట్టపర





చర్యలు పై అధికారులు ఎందుకు గైకొనడం లేదో ? ఆ పెరుమాళ్ళకే తెలుసనే విషయంగా స్థానిక ప్రజలు వాపోతున్నారు. మణికొండ లోని ప్రతి రహదారి గుంతల మయంగా మారడం చర్చనీయాంశం కాగా ప్రజాసౌకార్యార్థం,రహదారుల మరమ్మత్తులు చేయకుండా గమ్మున ఉండడం మునిసిపల్ అధికారులకు సర్వసాధారణ విషయమని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు భట్టి విక్రమార్క వారు తెలిపిన ఫుల్ ట్యాంక్ లెవల్ చిత్ర పటంలో పేర్కొన్న అలకాపురి రోడ్డు నంబర్ 30 లో ఎవరి ప్రమేయంతో ఎవరి ప్రయోజనార్థం బందోబస్తు సిమెంట్ కాంక్రీట్ దారి వేయడం వల్ల ప్రజాధనం నిరుపయోగ పరుస్తూ ఎంతవరకు సమంజసం అని స్థానిక ప్రజలు విస్తు పోతున్నారు. అదేమాదిరి 1కోటి 40 లక్షలు వెచ్చించి చిత్రపురి ఎల్.ఐ.జి నివాస ప్రజల అవసరార్థం వారికి అనుకూలముగా కట్టిన కమ్యూనిటీ హాలు ఫౌండేషన్ బేస్మెంట్,ప్లాస్టరింగ్ లు చూడ చక్కని నిర్మాణానికి పరాకాష్టగా ప్రసిద్ధి చెందడానికి ఆస్కారముగా ఉంటుందని ప్రజలు చమత్కరించు కుంటున్నారు. ఈ విషయమై చర్యలు చేపట్టడంలో మునిసిపల్ అధికారులు ప్రత్యేకముగా

తర్ఫీదు పొంది ఆరి తేరి ఉన్నారని స్థానికులు ఎద్దేవ చేస్తున్నారు. ప్రజలకు మేలుకాని పనులు కొనసాగిస్తూ



అభివృద్ధి పరుస్తున్నామని ప్రగల్భాలు పలకడం ఎంతవరకు సబబో సంబంధిత నాయకులు సమాధానం ఇవ్వాలని అదేమాదిరి మణికొండ మునిసిపల్ పరిధిలో అభివృద్ధి పనుల విషయంలో ,ఏడ్చినట్లు నేచేస్తా తూడ్చినట్లు నువ్ సాగు..అన్న చందాన అభివృద్ధి కార్యక్రమాలు సాగ తీస్తున్నారని అభియోగం మోపుతున్నను,జరిగిన విషయాలు,జరుగుతున్న విషయ వివరాల సేకరణలో భాగంగా భారతదేశ పౌర హక్కుల ప్రకారం,చట్ట పరిధిలో ఆర్.టి.ఐ ద్వారా అడిగిన విషయంలు త్రోసి రాజని తెలియ పరచకుండా నిమ్మకు నీరెత్తిన్నట్టు సమయాన్ని వృధా చేస్తూ కొంత మందికి కొమ్ము కాస్తున్న అధికారులారా తస్మాత్ జాగ్రత్త!. ప్రజా సంక్షేమ పనులు కొనసాగిస్తూ,వారికి మౌలిక వసతులు కల్పిస్తూ సంక్షేమ పథకాలను అమలు పరచాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులందరు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తూ,లేని పక్షంలో ప్రజల ద్వారా ఇందుకు ఇబ్బడి ముబ్బడిగా వ్యక్తిగతంగా,పరిహారము చెల్లించ వలసిన సమయం ఆసన్నమైనదని హెచ్చరించారు.

# సర్వజ్ఞలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణం, వీడివోస్ కాలనీలో గల సర్వజ్ఞ స్కూల్లో శనివారం దసరా పండుగను పురస్కరించుకొని బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసే ప్రక్రియలో ఉపాధ్యాయులు చురుగ్గా పాలుపంచుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, బతుకమ్మ పాటలకు అనుగుణంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యత, విశిష్టత గురించి ప్రసంగించారు. తొమ్మిది రోజుల పాటు సాగే బతుకమ్మ జాతర యొక్క ప్రాముఖ్యత, ఎందుకు జరుపుకోవాలి, ఎన్ని





రోజులు జరుపుతారు, అలాగే దసరా పండుగ యొక్క ప్రాముఖ్యతను వారు విద్యార్థులకు వివరించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే గొప్ప పండుగ. ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే ఈ



పండుగలో, ఆడపడుచులు తొమ్మిది రోజుల పాటు రకరకాల పూలను సేకరించి అందంగా బతుకమ్మను పేరుస్తారు. గునుగు, తంగేడు పూలతో బతుకమ్మను పేర్చడం ఆనవాయితీ. అనంతరం కరస్పాండెంట్ నీలిమ మాట్లాడుతూ బతుకమ్మ అంటే “బతుకు అమ్మ” అని అర్థం. ఈ పండుగను ప్రకృతిని, సృష్టిని పూజించే పండుగగా జరుపుకుంటారు. పూలతో పేర్చిన బతుకమ్మను గౌరమ్మగా భావించి పూజిస్తారు. ఇది కేవలం పండుగే కాకుండా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లను భావితరాలకు అందించే ఒక గొప్ప వారసత్వం అని వివరించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేశారు. ఆ పాటల్లో తెలంగాణ చరిత్ర, పండుగల ప్రాముఖ్యత, కుటుంబ సంబంధాలు, ప్రకృతిని గౌరవించడం వంటి అంశాలు వున్నాయి. ఈ విధంగా బతుకమ్మ వేడుకలు కేవలం ఆనందాన్ని పంచడమే కాకుండా, మన సంస్కృతిని, విలువలను కాపాడుకోవడానికి తోడ్పడతాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొని అందరికీ అభినందనలు తెలియజేసి, ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిర్మిస్తున్న ఎస్ టిపి ఎల్ ఫేస్ టూ ను గృహ మధ్యలో కాకుండా జనసంచారం లేని చోట నిర్మించండి:తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్,సెప్టెంబర్20(నేటి శుభోదయ): నిర్మిస్తున్న ఎస్ టిపి ఎల్ ఫేస్ టూ ను గృహ సముదాయాలు ఉండే చోటు కాకుండా జనసంచారం లేని చోట నిర్మిస్తే నివాసితులకు రాబోవు రోజులలో ఎలాంటి అంటువ్యాధులు శోకకుండా ఉంటారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీరు గంధం గూడకు సంబంధించిన సర్వే నంబర్ 86/2 గంధం గూడ విల్లేజ్ సంబంధిత ప్రతిపాదిత మురుగునీటి శుద్ధి ఎస్ టిపి తరలింపు కోసం రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్,ఎస్పీ మల్లారెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేకేనగర్ ఫేస్-2,విగ్నేశ్వర కాలనీ,రంగారెడ్డి కాలనీ,దత్తాత్రేయ కాలనీ,బృందావన్ కాలనీ,గణేష్ కాలనీలో జాయింట్ కమిటీలతో కలిసి కలెక్టర్ కు సూచించారు. అనంతరం వాటర్ వర్క్స్ కేటాయించిన సర్వే నంబర్ 86/2 ప్రతిపాదిత మురుగునీటి శుద్ధి ఎస్ టి పి ఏర్పాటుకు ఆపాలని కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు,

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా స్వప్న సునంద కు చిరు సన్మానం



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు (నేటి శుభోదయ): ప్రత్తిపాడు మండలం చింతలూరు క్లస్టర్ నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ రాలు గా అవార్డు పొందిన వాకపల్లి ఎంపీపీ మోడల్ ప్రైమరి స్కూల్ హెచ్‌ఎం జి స్వప్న సునంద ను చింతలూరు క్లస్టర్ హై స్కూల్ హెచ్‌ఎం లలితంబ , గజ్జనపూడి హై స్కూల్ హెచ్‌ఎం విశాలక్షి , క్లస్టర్ సిఆర్ఎంటి రాంజీ ప్రసాద్, ఆధ్వర్యంలో స్వప్న సునందను చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సుంకర శ్రీనివాస్, శివాజీ, కాశీ విశ్వనాథ్, ఎస్వీఎస్ రమణ, ఎస్ శివ, అల్లు వరహాలు, పైడ్రాజు, శరభవరం, పోతులూరు, యూజే పురం, వెంకటనగరం, తోటపల్లి, బౌరువాక గ్రామాల హైస్కూల్ ఎలిమెంటరీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయురాలు అయినా స్వప్న సునందన ఘనంగా సన్మానించారు.



# అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకున్న ముద్రగడ గిరిబాబు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): రాచపల్లిలో ప్రసిద్ధిగాంచిన అరుణాచలేశ్వర స్వామిని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రమణ ఆశ్రమ ఆలయ వ్యవస్థాపకులు శ్రీ రామానంద స్వామి ముద్రగడ గిరిబాబుకు ఆలయ విశిష్టతను వివరించారు. గిరిబాబు మాట్లాడుతూ తమిళనాడులో ఉన్న అరుణాచలేశ్వర స్వామి గా రాచపల్లిలో కూడా అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. మన ప్రాంతంలో ఆంధ్ర అరుణాచలేశ్వర స్వామిగా పేరుగాంచిన దేవాలయంగా అభివృద్ధి చెందడం, ఆలయ నిర్మాణానికి రామానంద స్వామి చేసిన కృషి కి కృతజ్ఞతలు తెలిపారు. గిరిబాబును ఆలయ వ్యవస్థాపకులు శ్రీ రామానంద స్వామి పూల మాల, శాలువా వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బంకు శ్రీను, రామిశెట్టి నాని, సారిపల్లి గంగరాజు, పెద్దిరెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ జగన్ ను సీఎం చేయడమే లక్ష్యం

## వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,( నేటి శుభోదయ): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసినప్పటికీ హామీలన్నీ అమలు చేశామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శనివారం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా రాచపల్లిలో గిరిబాబు పర్యటించారు. రాచపల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ బంకు శ్రీను నివాసంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నూతనంగా నియమితులైన గ్రామ కమిటీ అనుబంధ విభాగాల సభ్యులను గిరిబాబు అభినందించారు. గిరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమల చేయలేదన్నారు. ఎన్నికలకు ముందు అప్పటి సీఎం జగన్ కంటే ఎక్కువ మేలు చేస్తానని సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తర్వాత వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సారిపల్లి లోవలక్ష్మి, జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బెహరా దొరబాబు, మండల కన్వీనర్ రామిశెట్టి నాని, పెదిరెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు.



# వేడుకగా ఆర్జేసి ఫ్రెషర్స్ డే

## ముఖ్య అతిధి గా హాజరై న కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ

ఖమ్మం , నేటి శుభోదయ ::: స్థానిక ట్రంక్ రోడ్ ప్రాంతంలో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక విద్యార్థుల కేరింతల మధ్య స్థానిక ఎం.బి. గార్డెన్స్ లో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చన్నారు. ఖమ్మం నగరం లో గత 26 సంవత్సరాల క్రితం ప్రారంభించిన తమ కళాశాల అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ ప్రస్థానంలో బీకాం లో యూనివర్శిటీ గోల్డ్ మెడల్ సాధించిన ఘనత తమకే దక్కుతుం దన్నారు. అదేవిధంగా గత సంవత్సరం కూడా తమ కళాశాల రెండు గోల్డ్ మెడల్స్ ను సాధించినట్లు తెలిపారు. ఇది తమకు ఎంతో గర్వ కారణం అన్నారు. తమ కళాశాల ప్రారంభించిన నాటి నుండి 25వేల మంది విద్యార్థులు ఉత్తీర్ణులై య్యారని,వారంతా వివిధ రంగాలలో స్థిర పడినట్లు తెలిపారు. కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు యూనివర్శిటీ గోల్డ్ మెడల్స్ సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు. విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు. పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలవారు ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా,ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు. దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సర%శీ%విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్జేసి డిగ్రీ,జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఏ.లింగయ్య,ఎస్. లక్ష్మీపతి,డిగ్రీ ఇంచార్జీ ఆంజనేయులు లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620